25-02Pg1exHMNWJQEBPRCKLT.qxdo/p:25-02Pg1exHMNWJQEBPRCKLT.qxd 1/1/02 8:10 AM Page 1




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem

25-2-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 25 పేజీలు: 16 వెల: 6.50





## మార్కాపురానికి జిల్లా కళ - వెలిగొండతో జలకళ

## హార్టికల్చర్‌తో రైతు జీవితాలు కళకళ




ఎన్నికల్లో మాటిచ్చినట్లు మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసి... ప్రజల 5 దశాబ్దాల కలను నెరవేర్చాం.
ఈ ఏడాదే వెలిగొండ మొదటి ఫేజ్ పూర్తి చేసి కరువు ప్రాంతంలో జలకళ తెస్తాం.
హార్టికల్చర్ సాగుతో రైతుల జీవితాల్లో వెలుగులు నింపి జీవన ప్రమాణాలు పెంచుతాం.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

### గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే

### నేడు రూ.456 కోట్లతో చేపడుతున్న వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం

స్థలం : గంటావానిపల్లె, పెద్దదోర్నాల మండలం | సమయం : ఉదయం 11 గంటలకు

### భారీ బహిరంగ సభ

స్థలం : మార్కాపురంలోని శ్రీ సాయి బాలాజీ మోడల్ స్కూల్ ఎదురుగా
తేదీ : 25-02-2026 | సమయం : మధ్యాహ్నం 2 గంటలకు

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



## సాగునీరు సేద్యానికి జీవం... ఉద్యానవన పంట రైతుకు వరం



జార్ఖండ్ చత్రా జిల్లాలోని సిమారియా సమీపంలో కూలిపోయిన ఎయిర్ అంబులెన్స్ శిథిలాలను తొలగిస్తున్న సిబ్బంది

## గ్రూప్-1 వ్యవహారంలో సిఎస్‌పై హైకోర్టు ఆగ్రహం

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీపీఎస్సీ గ్రూప్-1 వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులు ఎందుకు అమలు చేయలేదంటూ ప్రశ్నించింది. బుధవారం 10గంటల 30నిమిషాలకు న్యాయస్ధానానికి హాజరు కావాలని ఆదేశించింది. గ్రూప్-1 మూల్యాంకనకు సంబంధించిన కేసుపై ఏపీ హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది.ఈ వ్యవహారంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అలసత్వంపై అసహనం వ్యక్తం చేసింది.గ్రూప్-1 పరీక్షలకు సంబంధించి ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి విచారించాలని వ్యాఖ్యానించింది.ఎవరైతే ఆ నోటిషికేషన్‌లో అర్హత సాధించి ఉద్యోగాల్లో చేరి విధులు నిర్వహిస్తున్నారో వారిని ప్రాధాన్యత లేని పోస్టులకు పంపాలని సీఎస్‌ను ఆదేశించింది.ఇప్పటి వరకు సీఎస్ ఆ ఆదేశాలను అమలు చేయకపోవడంపై హైకోర్టు ప్రశ్నించింది.ఇందుకు బదులు సీఎస్ స్వయంగా ఇవ్వాలని కోరింది

## ఇండియా - పోలండ్ పార్లమెంటరీ గ్రూప్‌లో ఏలూరు ఎంపి పి మహేష్

>> భారతదేశంతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తారు. భారత ప్రయోజనాలకు అనుగుణంగా వాణిజ్యం,సంస్కృతి, సామాజిక, ఆర్థిక, రాజకీయ విషయాలపై చర్చలు చేపట్టి పరస్పర విశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తారు. గత ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి, ఆ తర్వాత పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రపంచవ్యాప్త వ్యాప్తంగా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని, భారతదేశ జాతీయ ప్రయోజనాలను, విధానాన్ని వ్యక్తీకరించడానికి అప్పట్లో 33 దేశాల రాజధానులకు ఏడు పార్లమెంటరీ ప్రతినిధుల బృందాలను పంపారు. రాజకీయ పార్టీల సైద్ధాంతిక విభేదాలకు అతీతంగా, పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదంపై భారతదేశం యొక్క వైఖరిని ఈ ప్రతినిధులు విజయవంతంగా తెలియజేశారు. ఈ చర్య మంచి ఫలితాలను ఇవ్వడంతో ప్రధాని నరేంద్ర మోదీ సూచనలతో 18వ లోక్‌సభ కాలానికి పూర్తి స్థాయిలో పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ బృందాలను ఏర్పాటు చేస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సోమవారం కమిటీలను ప్రకటించారు. ఇందులో భాగంగా ఇండియా పోలాండ్ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యునిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను నామినేట్ చేశారు. అదే విధంగా క్యూబా బృందానికి మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాల్దీవుల బృందానికి లావు కృష్ణ దేవరాయలు నాయకత్వం వహిస్తారు. లింగ సమానత్వం, మహిళా సాధికారతపై గత నవంబర్ లో నార్వే లో పర్యటించిన భారత ఎంపీల బృందంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నార్వే పార్లమెంట్ తో పాటు, వివిధ ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలను సందర్శించి పరిశీలన చేసి వచ్చిన విషయం తెలిసిందే.

## దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులు 'ఫ్రీ'

>> మంత్రి మండలి సమావేశంలో పలు ప్రతిపాదనలపై సమగ్ర చర్చ అనంతరం విశాఖ, తిరుపతి, కాకినాడ, సత్యసాయి జిల్లా, చీరాల, రాజమహేంద్రవరంలో పర్యాటక ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 55 అజెండా అంశాలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించి సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో 160 మెగావాట్లు, 125 మెగావాట్లు ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.

నెల్లూరు జిల్లా శ్రీనగరాజుపురంలో మహిళల కోసం కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల పునర్వ్యవస్తీకరణకు నిర్ణయం తీసుకున్నారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో నియోనాటాలజీ విభాగానికి 3 బోధనా పోస్టులు సృష్టించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. విశాఖలో 2,387 కోట్ల రూపాయల పెట్టుబడితో సెమీకండక్టర్ అసెంబ్లీ టెస్ట్ ఫెసిలిటీ పరిశ్రమ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. వివిధ సంస్థలకు భూకేటాయింపులకు నిర్ణయం తీసుకున్నారు. సైన్స్, టెక్నాలజీ ఇన్నోవేషన్" పేరుతో కొత్త శాఖ ఏర్పాటుకు నిర్ణయించారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ఆమోదం తెలిపారు. కొల్లేరు అభయారణ్యం సరిహద్దుల ఖరారుపై కేంద్రానికి పంపే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. చర్చల్లో మంత్రులు బాగా ప్రిపేర్ అయి మాట్లాడాలి: రాజమహేంద్రవరం, శ్రీకాకుళం ఘటనలు ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందన్న సీఎం చంద్రబాబు ఇలాంటివి ఎట్టిపరిస్థితుల్లోనూ పునరావృతం కాకుండని స్పష్టం చేసారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వికలాంగుల ధ్రువపత్రాలు కలిగిన వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. అలాగే ఈ నెల 28న సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. అదే రోజు అసెంబ్లీకి సెలవు ఇవ్వాలని కూడా నిర్ణయించారు. ప్రత్యర్థి పక్షం నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా రాజకీయాలకే పరిమితమవుతోందని సీఎం విమర్శించారు. అసెంబ్లీ చర్చలు అర్థవంతంగా ఉండాలని, ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు.కేబినెట్ అజెండా అంశాలు ముగిశాక తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అసెంబ్లీ జరిగినన్ని రోజులు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 వరకూ ఒక్కో అంశంపై లఘు చర్చ చేపడదామని సీఎం సూచించారు. ఇందుకు తగ్గట్టుగా అంశాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం చేస్తున్న కృషి అసెంబ్లీ వేదికగా ప్రజల్లోకి బాగా వెళ్లాలని చంద్రబాబు తేల్చి చెప్పారు. సందర్భాన్ని బట్టి తానూ, పవన్ కల్యాణ్ చర్చల్లో పాల్గొంటామని స్పష్టం చేశారు. శాఖల వారీ పద్దులపై జరిగే చర్చల్లో మంత్రులు బాగా ప్రిపేర్ అయి మాట్లాడాలని సీఎం తెలిపారు. మంత్రి సబ్జెక్ట్ మాట్లాడినప్పుడు అనుబంధంగా మాట్లాడేవారూ కంటెంట్ ప్రిపేర్ అయ్యేలా చూడాలని సూచించారు. మంత్రులు తమ శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఏడాది పొడవునా ప్రజల్లో తిరిగి చేసే సేవలను అసెంబ్లీలో ఒకరోజు సమర్థంగా వివరించగలిగితే, అది ప్రతిఇంటికీ చేరినట్లే అవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి రోజూ ఒక పరీక్షలాంటిదని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

## పాక్సో కేసులో నిందితుడికి 20 యేళ్ల జైలుశిక్ష

**గుంటూరు ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** మైనర్ బాలికను మోసగించి అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ గుంటూరు పోక్సో న్యాయస్థానం తీర్పు చెప్పింది. వివరాల్లోకి వెళితే 2021వ సంవత్సరంలో గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం, పోలకంపాడు గ్రామానికి చెందిన బాధితురాలు బిటెక్ మొదటి సంవత్సరం చదువుతుంది. ఈ క్రమంలో ఆమెకు దగ్గర నివాసి, అదే పోలకం పాడు గ్రామానికి చెందిన ఆరోగ్యస్వామి అజయ్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో వేధించడంతో పాటు బలవంతంగా ఆమె మెడలో తాళి కట్టాడు.అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. జరిగిన విషయాన్ని ఆమె తన కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు గుంటూరు మహిళా పోలీస్‌స్టేషన్ లో బాలికపై లైంగిక దాడి, బాల్య వివాహానికి సంబంధించి కేసు నమొదయ్యింది. అప్పటి మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రవికుమార్ కేసు దర్యాప్తు చేసి ఆధారాలను న్యాయస్థానానికి నివేదించారు. ప్రభుత్వ న్యాయవాది టి.దుర్గా ప్రసాద్ ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు.కేసు పూర్వపరాలను పరిశీలించిన న్యాయమూర్తి మహమ్మద్ పర్వీన్ సుల్తానా బేగం నిందితుడిని దోషిగా తేల్చి శిక్షలు ఖరారు చేశారు. మహిళలు, చిన్నారుల రక్షణ,భద్రతకు గుంటూరు జిల్లా పోలీస్‌శాఖ విశేష కృషి చేస్తుందని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి తమపై జరిగిన, జరుగుతున్న నేరాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## 'సుప్రీం'లో షాక్

>> విధించింది. చట్టం ముందు లొంగిపోయిన తర్వాతే నిబంధనల ప్రకారం సాధారణ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ కేసు మూలాలు అంతర్జాతీయంగా విస్తరించాయని సుప్రీంకోర్టు గతంలోనే అనుమానం వ్యక్తం చేసింది. లిక్కర్ స్కామ్ ద్వారా అక్రమంగా ఆర్జించిన కోట్లాది రూపాయలను అవినాశ్ రెడ్డి ద్వారా రాజ్ కెసిరెడ్డి విదేశాల్లో దాచారనే ఆరోపణలపై ధర్మాసనం దృష్టిసారించింది. స్కామ్ వెలుగులోకి వచ్చినప్పటి నుంచి అవినాశ్ రెడ్డి శ్రీలంకలో తలదాచుకున్నట్లు దర్యాప్తులో తేలింది. సుప్రీంకోర్టులో బెయిల్ దక్కకపోవడంతో, ఇప్పుడు అవినాశ్ రెడ్డి లొంగిపోవడం మినహా మరో మార్గం లేదు. ఆయన లొంగిపోయిన తర్వాత జరిపే విచారణలో మరికొంత మంది రాజకీయ ప్రముఖుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.

### వారం - వర్జ్యం

25-02-2026, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
నవమి రా.2.41
రోహిణి మ.1.38
వర్జ్యం : సా.6.54-8.24
దు. ఉ.11.58-మ.12.45
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం:** గృహములోని ఖర్చులను తగ్గించు టకు చేసే యత్నములు అనుకూలించవు. మిత్రులను కలుస్తారు. శుభవార్తలు అందుకుంటారు.

**వృషభం:** మీతో విభేదించిన సోదర, సోదరీ వర్గీయుల నుండి, సన్నిహితుల నుండి వినూత్న రీతిలో రాజీ యత్నములు వస్తాయి.

**మిథునం:** సంతానము మీ అభిప్రాయములతో ఏకీభవించడం మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. వాహనయోగం.

**కర్కాటకం :** ఇతరులు మీకు ఇచ్చిన మాటను నిలుపుకోరు. అవకాశవాదులుగా ప్రవర్తిస్తారు. ఆత్మీయుల నుండి శుభవార్తలు.

**సింహం:** మీ కార్యక్రమములకు, సంతానము యొక్క అభివృద్ధికి ఆటంకము లను కల్పించే యత్నములు జరుగుతాయి.

**కన్య :** ముఖ్యముగా మీ ప్రతిష్ఠను దెబ్బతీసే యత్నములు అధికము కావచ్చును. ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుంది.

**తుల :** ప్రయోజనములు తాత్కాలికముగా మీ చేతికి అందకపోయినా ఉనికికి మాత్రం ముప్పు లేదు. నూతన విద్యావకాశాలు కలవు.

**వృశ్చికం:** శుభకార్యాలు పురోభివృద్ధి దిశలో ఉంటాయి. కోర్టు వివాదాలు వాయిదా పడుతాయి. శ్రేయోభిలాషులను కలుస్తారు.

**ధనుస్సు:** విద్యా వాణిజ్య రంగములో, ఆర్థిక విషయములలో ప్రోత్సాహకర వాతావరణము సమకూరుతుంది.

**మకరం:** విరాళములు, చందాలు, ఋణములు వీటి విషయములలో ఒత్తిడి రావచ్చు. కొనుగోళ్ళ విషయంలో జాగ్రత్త.

**కుంభం:** సమాచారము తెలుసుకుంటారు. వత్తిడి వలన కొన్ని విషయాలు మరుపునకు లోనవుతాయి. శుభవార్తలు అందుకుంటారు.

**మీనం :** ఇ-మెయిల్స్‌లను సకాలంలో చూసుకోవడం మరువకండి. ఉన్నత ఉద్యోగ అవకాశం లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మావోయిస్టులకు గట్టి దెబ్బ

>> సమస్యలపై పోరాటం చేస్తానని తెలపగా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని, అయితే మా వోయిజం ఎప్పటికీ అంతరించదని రాజిరెడ్డి వెల్లడించారు. తెలంగాణాలో మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతూనేవున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 31 మంది లొంగిపోగా తాజాగా నలుగురు అగ్రనేతలు లొంగిపోయారు. వీరిలో పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా ప్రచారం జరిగిన సెంట్రల్ మిలటరీ కమిషన్ అధినేత తిపిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, ఊరఫ్ రమేష్, ఊరఫ్ సంజీవ్, ఊరప్ చేతన్ వున్నారు. మావోయిస్టు ఉద్యమంలో నాలుగున్నర దశాబ్దాలుగా వున్న దేవ్ జీ స్వగ్రామం జగిత్యాల జిల్లా కోరుట్ల. విద్యార్థి దశలో రాడికల్ విద్యార్థి విభాగంలో చేరిన దేవ్ జీ 1982లో పీపుల్స్ వార్‌లో చేరారు. 1984లో గణ పతి సూచనల మేరకు రాజిరెడ్డితో కలిసి సాయుధ దళంలో పనిచేసేందుకు దండకారణ్యంలో వెళ్లారు. 1984 నుంచి 1987 వరకు ఛత్తీస్‌ఘడ్‌లోని సిరోంచా సాయుధ బలగం కమాండర్‌గా, 1987 నుంచి 1989 వరకు పెరిమిలి దళ కమాండర్‌గా పనిచేశాక గడ్చిరోలి డివిజనల్ కమిటీలో చేరారు . 1993 నుంచి 1995 వరకు అదే కమిటీ కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం స్పెషల్ జోనలఖ కమిటీ సభ్యుడుగా పదోన్నతి ఇచ్చి బండారా డివిజన్‌కు ఇంఛార్జిగా నియమించారు. 2001లో పార్టీ సెంట్రల్ మిలటరీ కమిషన్ సభ్యుడుగా నియమితులువగా 2017 వరకు అందులో కొనసా గి అనంతరం పొలిట్ బ్యూరో సభ్యుడుగా పదోన్నతి పొందారు. మల్లోజుల వేణుగోపాల్ రావు లొంగిపోయాక కొంతకాలం అధికార ప్రతినిధిగా పని చేసి, అనంతరం మిలటరీ కమిషన్ అధిపతిగా ఎంపికయ్యారు. పార్టీ చీఫ్ నంబాల కేశవ రావు అలియాస్ బసవరాజ్ పోలీసు కాల్పుల్లో చనిపోయాక ఆ స్థానంలో దేవ్‌జీ ఎంపిక కావాల్సి వుండగా కేంద్ర కమిటీ సమావేశం జరగలేదు. దేవ్‌జీతో పాటు లొంగిపోయిన రాజిరెడ్డి అలియాస్ సంగ్రాం మంథని స్వగ్రామం. ఐదు దశాబ్దాలకు పైగా మావోయిస్టు పార్టీ ఉద్యమంలో వున్న రాజిరెడ్డి 1971లో ఆర్‌ఎస్‌యులో చేరారు. ఈ క్రమంలో 1976లో అరెస్టు చేయగా ఏడాది తరువాత విడుదలై బొగ్గుగనుల ప్రాంతంలో మావోయిస్టు పార్టీ ఆర్గనైజర్‌గా పనిచేశారు. 1981లో గడ్చిరోలి డివిజన్ కార్యద ర్శిగా, 1985లో అక్కడే పదోన్నతి పొందారు. 1987లో రాష్ట్ర కమిటీ సభ్యుడుగా పదోన్నతి ఇచ్చి అటవీ శాఖ కార్యదర్శిగా, దండకారణ్య కమిటీ కార్యదర్శిగా నియమించారు. 1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడుగా దండకారణ్య కమిటీకి మార్గనిర్దేశకుడిగా నియమించారు. 2001లో సౌత్, వెస్ట్ రీజనల్ బ్యూరో అధిపతిగా, 2007లో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడుగా 2010 నుంచి 2016 వరకు ఛత్తీస్‌ఘడ్, ఒడిషా స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా 2022లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అధిపతిగా నియమించారు. బడె చొక్కారావు అలియాస్ దామోదర్ ములుగు జిల్లా తాడ్వాయి స్వగ్రామం. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా వున్నారు. మూడున్నర దశాబ్దాలుగా పార్టీలో వున్న దామోదర్ 1991 నుంచి పార్టీలో చురుకైన కార్యకర్తగా వున్నారు. అనేక హోదాలో పనిచేశాక 2000లో ఏటూరు నాగారం డిప్యూటీ కమాండర్‌గా 2001లో కొత్తగూడెం, పాల్వంచ దళం కమాండర్‌గా, 2005లో ఏటూరు నాగారం, మహాదేవ్‌పూర్ ఏరియా కమిటీ కార్యదర్శిగా నియమించారు. ఆ తరువాత మరికొన్ని చోట్ల పని చేశాక 2019లో రాష్ట్ర కమిటీ ఇంఛార్జిగా నియమించారు. 2025లో పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించారు. నూనె నరసింహా రెడ్డి అలియాస్ గం గన్న పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ఒకటవ బెటాలియన్ కమిటీ సభ్యుడుగా వున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన గంగన్న 1994 నుంచి పార్టీ లో అనేక హోదాలో పనిచేశారు. 2025 నుంచి తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా వున్నారు. కాగా లొంగిపోయిన నలుగురు అగ్ర నేతలకు పున రావాసం కింద వున్న రివార్డులను డిజిపి శివధర్ రెడ్డి అందించారు. సందర్భంగా దేవ్‌జీ మాట్లాడుతూ అనారోగ్య కారణాల వల్ల తాను లొంగిపోయానని, అజ్ఞాత జీవితం వదిలి జనజీవన స్రవ తిలోకి వచ్చానని తెలిపారు. తన తదుపరి లక్ష్యం రాజకీయాల్లో రావమమేనని ఆయన తెలిపారు. ఆయనతో పాటు లొంగిపోయిన రాజిరెడ్డి మాట్లాడుతూ మావోయిజం ఎప్పటికీ అంతరించదని పేర్కొన్నారు.

**మిగిలిన వారు కూడా లొంగిపోవాలి: డిజిపి శివధర్ రెడ్డి**

మావోయిస్టులకి సాయుధ పోరాటానికి కాలం చెల్లిందని డిజిపి శివధర్‌రెడ్డి తెలిపారు.ఆపార్టీకి ప్రస్తుతం నాయకుడు అంటూ ఎవరూ లేరని అన్నారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు డిజిపి మ హేష్ భగవత్, ఇంటెలిజెన్స్ అదనపు డిజి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నేపాల్‌లో మకాం?

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీ అగ్రనేత ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి (76) ఆచూకీ పోలీసులకు లభ్య మయ్యింది. ఆయన కొంత కాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ నేపాల్‌లో తలదాచుకున్నట్లు పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. గణపతి కోసం పోలీసులు చాలా కాలంగా గాలిస్తుండడం తెలిసిందే. అయితే ఆయన ఆచూకీఇప్పటివరకు లభించలేదు.మావోయిస్టు ఉద్యమం దేశ వ్యాప్తంగా వున్న సమయంలో ఆయన ఛత్తీస్‌ఘడ్‌లోని నక్సల్స్‌కోట అబూజ్ మడ్‌లో తలదాచుని వున్నట్లు పోలీసులకు సమాచారం వున్నా దీనిని ఎవరూ నిర్ధారించలేదు. అయితే మావోయిస్టుల ఏరివేలకు ఈ ఏడాది మార్చి నెలాఖరుకు డెడ్‌లైన్ విధించిన కేంద్రం ఆపరేషన్ కగార్ పేరిట వేల స ంఖ్యలో పారా మిలటరీ బలగాలను రంగంలో దించి ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్రలలో గాలిస్తుండడం తెలిసిందే. ఈ గాలింపు ఏడాదిగా సాగుతుండగా ఈ క్రమంలో వెయ్యి మందికి పైగా నక్సలైట్లు మరణించగా ఐదు వేల మందికి పైగా లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో అగ్రనేతలు అనేక మ ంది వున్నారు. గణపతి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తుండగా నేపాల్‌లో అక్కడి మావోయిస్టుల కోట వున్న ఒక రహస్య ప్రాంతంలో సురక్షితంగా వున్నట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై నేపాల్ సర్కారుకు కేంద్రం లేఖ రాయడంతో పాటు ఆ యన ఎక్కడ తలదాచుకున్నారనే దానిపై వివరాలు అందించినట్లు తెలిసింది.



గువహతిలో రాజ్ భవన్ ముందు 'ఛత్ర హుంకార్' పేరుతో జరిగిన నిరసన కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యుఐ విద్యార్థి నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## కల్తీ కేటుగాడు అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,పిబ్రవరి24,ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో కల్తీ పాలు సరఫరా చేసి ఐదుగురు మృతికి కారణమైన కల్తీ కేటుగాడిని మంగళవారం రాత్రి పోలీసుల అరెస్ట్ చేశారు రాజమహేంద్రంలోని చౌడేశ్వరి నగర్ స్వరూప నగర్ లో పలు కుటుంబాలకు కోరుకొండ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన అడపా గణేష్ కల్తీ పాలు సరఫరా చే సాడు ఈ నేపథ్యంలో కల్తీ పాలు సేవించి ఇప్పటివరకు ఐదుగురు మృతి చెందగా మరో 15 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు ఈ ఘటనపై పూర్తి దర్యాప్తు చేసిన త్రీటౌన్ పోలీసులు కల్తీ ఘటనకు కా రకడుగా అడపా గణేష్ అని గుర్తించారు రాజమండ్రి త్రీటౌన్ సీఐ అప్పారావు నిందితుడిని అరెస్ట్ చేసి రాజమండ్రి కల్తీ కోర్టులో హాజరు పరిచారు.

## శ్రీకాకుళంలో డయేరియా..

>> రాత్రి కలెక్టర్, కమిషనర్ ఆ ప్రాంతంలో పర్యటించి పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సిబ్బంది వెంటనే చెత్తను తొలగించారు. అలాగే ఆ ప్రాంతంలో ఓ వ్యక్తి తన ఇంటిలోనే వాటర్ ప్లాంట్‌ను నిర్వహిస్తున్నాడు. చెత్తా చెదారం కలిసిన నీటిని ఆ ఏరియాలో అందరికీ విక్రయిస్తున్నాడు. అతడి వద్ద కొనుగోలు చేసిన నీటిని తాగడం వల్లే అతిసారం ప్రబలిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**నివారణకు పూర్తి స్థాయి చర్యలు : ఎమ్మెల్యే గొండు శంకర్**

శ్రీకాకుళం నగరంలోని గోల్కొండ రేవు, దమ్మల వీధి తదితర ప్రాంతాల్లో ఒక్కసారిగా అతిసార (డయేరియా) వ్యాధి ప్రబలడం పట్ల స్థానిక ఎమ్మెల్యేగా నేను పరిస్థితులను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాను. ఈ ఊహించని పరిణామంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అధికార యంత్రాంగానికి తక్షణ దిశానిర్దేశం చేశారు. మంత్రులిద్దరి మార్గదర్శకత్వంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగరపాలక సంస్థ కమిషనర్ కూర్మనాథ్‌తో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అధికారులను అప్రమత్తం చేసి నివారణా చర్యలను వేగవంతం చేసినట్లు తెలిపారు.

**అతిసారంపై అప్రమత్తం... అందుబాటులో కంట్రోల్ రూమ్:**

నగరంలోని పలు వీధుల్లో అతిసారం ప్రబలిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం నిరంతర పర్యవేక్షణ కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది.

## దోషులకు కఠిన శిక్షలు పడాల్సిందే

>> తన బాధ్యత నిర్వహణలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. ఈ వ్యవహారంలో తప్పు జరిగిందని ఒప్పుకుని బాధ్యులపై చర్య తీసుకుంటే సరిపోయేదని స్పష్టం చేశారు. అలాంటిది పాత టీటీడీ బోర్డును ఎందుకు వెనకేసుకొస్తున్నారంటూ పవన్ ప్రశ్నించారు.గత ప్రభుత్వాధినేత నియమించిన బోర్డు హయాంలోనే తప్పు జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ తేల్చి చెప్పారు. తప్పు జరిగిందని ఒప్పుకుని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని చెబితే సరిపోయేదని వివరించారు. అసలు నెయ్యిలో కల్తీయే జరగలేదని వైఎస్సార్సీపీ నేతలు చెప్పడమేంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు పథకం ప్రకారం కుట్ర జరిగిందని సిట్ ఇప్పటికే తేల్చిందని అన్నారు. నచ్చిన వారికి కాంట్రాక్టులు ఇచ్చుకునేందుకే గతంలో నిబంధనలను సడలించారని పేర్కొన్నారు. సుమారు 20 కోట్ల లడ్డూలు కల్తీ నెయ్యితో తయారయ్యాయని తేలిందని తెలియజేశారు. కల్తీ నెయ్యితో తయారైన లక్ష లడ్డూలు అయోధ్యకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే అసెంబ్లీ వేదికగా నిజానిజాలు అందరికీ తెలియాలనే ఉద్దేశంతో ఈ లఘు చర్చను ఏర్పాటు చేశామని తెలిపారు.టీటీడీ పాత బోర్డును వెనకేసుకొస్తున్నారంటే మీకూ భాగం ఉన్నట్టేకదా? అని డిప్యూటీ సీఎం వైఎస్సార్సీపీకి చురకలంటించారు. అంతేకాకుండా కల్తీ నెయ్యి కేసులో దోషులు ఎవరైనా సరే నిష్పక్షపాతంగా శిక్ష పడాల్సిందేనని పవన్ వివరించారు. కల్తీనెయ్యిలో ఏ రసాయనాలు ఉన్నాయో ఆ పెరుమాళ్లకే తెలియాలని తెలియజేశారు.

**ఇది ధర్మానికి సంబంధించిన అంశం. క్షమించరాని మహాపాపం**

జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ ఇప్పటికే రిపోర్టు చెప్పిందని డిప్యూటీ సీఎం పవన్ పేర్కొన్నారు. ఆ నెయ్యి నెయ్యే కాదని సీబీఐ స్పష్టంగా రిపోర్టులో చెప్పిందని గుర్తు చేశారు. ఇది ధర్మానికి సంబంధించిన అంశమని పవన్ అన్నారు. అయితే వెంకటేశ్వరుడికి కాకుండా వేరే ఏ మతానికో ఇది జరిగి ఉంటే దేశం గగ్గోలు అయ్యేదని పవన్ తెలిపారు. సకల మతాలను గౌరవించడం ఈ దేశ సంస్కృతి అని కొనియాడారు. ఒకవేళ వేరే మతాలకు గానీ ఇలా జరిగితే వైఎస్సార్సీపీ వాళ్లు మొన్నటిలా పటాలు తీసుకుని వచ్చేవారు కాదని పవన్ కల్యాణ్ చెప్పారు. ప్రతి హిందువు ధర్మ రక్షణకు బాధ్యత తీసుకోవాలని పవన్ పిలుపునిచ్చారు. మిగతా మతాలను చూసి హిందువులు నేర్చుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు.

# కల్తీ లడ్డూలు 20 కోట్లు

>> మా దృష్టికి వచ్చాక సిట్ వేయాలని ఆలోచించాంఅన్నారు.దానిపైనా ఛాలెంజ్ చేసి సుప్రీం కోర్టుకు వెళ్లారుఅన్నారుఇందులో రాజకీయ ప్రమేయం ఉండదకూదని సిట్ వేసి సీబీఐ ఆధ్వర్యంలో విచారణ చేయాలని కోర్టు చెప్పిందిఅన్నారు సుప్రీం కోర్టుకు కూడా వెళ్లింది వైసీపీ వాళ్లే. తప్పు చేసిన అధికారులపై యాక్షన్ తీసుకోవాలని సీబీఐ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. టీటీడీలో కొన్ని కరెక్షన్ చేయాలని చెప్పారు...ఆ నివేదికను కూడా టీటీడీకి పంపాంఅన్నారు.ఏకసభ్య కమిషన్‌పై మళ్లీ సుబ్రహ్మణ్యస్వామితో పిటిషన్ వేయించారు...దాన్ని కోర్టు కొట్టేసింది. అన్నారు.

2022లోనే కల్తీ అని తేలినప్పుడే చర్యలు తీసుకుని ఉంటే బాగుండేదిఅన్నారు కానీ వాళ్లు చర్యలు తీసుకోలేదుఅన్నారు. మేం అధికారంలోకి వచ్చాక టీటీడీలో ప్రక్షాళన చర్యలు తీసుకున్నాంఅన్నారు.ఈవో నెయ్యి శాంపిల్స్ తీసుకుని పరీక్షలకు పంపారు. జులై 23, 2024లో ఎన్డీడీబీ రిపోర్టులో యానిమల్ ఫ్యాట్ ఉందని చెప్పారు.ఈ రిపోర్ట్ ఆధారంగానే నేను కల్తీ నెయ్యి విషయంపై మాట్లాడాను. కల్తీ జరిగిందని నివేదికలే చాలా క్లియరుగా చెప్పాయి. టెండర్ నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేశారు. నాటి టీటీడీ బోర్డ్ ఛైర్మన్ పీఏ చిన్న అప్పన్న లంచం తీసుకుని దొరికిపోయారు. కల్తీ నెయ్యి తయారీకి ముఠాగా ఏర్పడ్డారు. అప్పటి టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న 4.5 కోట్ల రూపాయల లంచం తీసుకున్నారని సీఎం చంద్రబాబు తన ప్రసంగంలో స్పష్టం చేసారు.నకిలీ సర్టిఫికెట్లను సమర్పించి టెండర్లు దక్కించుకుని కల్తీ నెయ్యిని సరఫరా చేశారు. కల్తీ నెయ్యికి తయారికి వివిధ రకాల రసాయనాలు వినియోగించినట్లు తేలింది.భగవంతుడి కోసం తయారు చేసే ప్రసాదాన్ని పూర్తి నాణ్యమైన పదార్థాలతోనే చేస్తాంఅలాంటిది శ్రీవారి ప్రసాదాన్ని కలుషితం చేసి ఘోర అపచారం చేశారుటీటీడీలోని సాంకేతిక నిపుణులకు కూడా ఖరీదైన ఫోన్లు ఎరవేసి కల్తీ నెయ్యికి గేట్లు తెరిచారు.. మోనో గ్లిసరైట్, ఎసిటిక్ యాసిడ్ లాంటి ద్రమ్ములను, లంచాల వివరాలతో కూడిన డైరీని కూడా సిట్ స్వాధీనం చేసుకుంది.ఈ కుట్రకు పాల్పడిన నిందితులపై సిట్ అభియోగాలు కూడా మోపింది. వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.తప్పు చేసిన వ్యక్తులు ఇప్పుడు బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు. నెయ్యి కల్తీని, అవినీతి వ్యవహారం సిట్ దర్యాప్తులో నిగ్గుతేలింది. ఏఆర్ డైరీ నుంచి ఈ కల్తీ నెయ్యి సరఫరా చేసినట్టు వెల్లడైంది రాజకీయ పునరావాసంగా టీటీడీని మార్చేశారు అన్నారు. 85 మంది సభ్యులతో టీటీడీ పాలక మండలి వేశారు.అన్నారు. హైకోర్టు తప్పు పట్టటంతో అప్పటి పాలకులు ఆ జీవోను వెనక్కు తీసుకుందిఅన్నారు.అలాగే పరకామణిలో చోరీ జరిగితే దానిని సెటిల్ చేసేందుకు ప్రయత్నం చేశారుఅన్నారు. రాజీ ప్రయత్నాలుతో పాటు ఆ చోరీని సమర్థించేలా చులకనగా మాట్లాడారు. తిరుమలలోని ఆచారాలను హిందువులంతా పాటిస్తారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2005 నుంచే అప్పటి సీఎం రాజశేఖర రెడ్డి హయాం నుంచే హిందువులపై దాడి మొదలైందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఏడు కొండలను రెండు కొండలకు పరిమితం చేస్తూ అప్పటి పంచాయితీరాజ్ కార్యదర్శి శామ్యూల్ ఉత్తర్వులు ఇచ్చారు బ్రిటీష్ వాళ్లు కూడా తలపెట్టనటువంటి దురాలోచనలను వీరు చేశారు అన్నారు. ఏడుకొండలవాడా గోవిందా గోవిందా అని ప్రార్థిస్తూ సామాన్య భక్తులు తిరుమలకు వెళ్తారు అన్నారు. అలాంటి ఏడు కొండలను రెండు కొండలు చేస్తారా..? ఈ నిర్ణయంపై రెండేళ్ల పాటు దేశంలోని హిందువులంతా భగ్గుమన్నారు.ఈ అంశంపై నేను పోరాటం చేస్తే తిరిగి నాపైనే ఆరోపణలు చేశారు. ఫేక్ ప్రచారం చేశారు అన్నారు.. నేను చేసిన పోరాటంతో పాటు సమాజం అంతా తిరగబడితే వెనక్కు తగ్గారు అన్నారు.ఉడిపి పేజోవర్ మఠం విశ్వేశ్వర తీర్థ స్వామీజి డిమాండ్ మేరకు ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేశారు అన్నారు.విశ్రాంత జస్టిస్ సిద్ధప్ప నేతృత్వంలో ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఓ నివేదిక ఇచ్చింది అన్నారు. తిరుమలతో పాటు తిరుమల విద్యా సంస్థల్లో అన్యమత ప్రచారం జరుగుతోందని, దుకాణాలు, ఉద్యోగాల్లో అన్యమతస్తులు ఉన్నారని ఆ కమిటీ వెల్లడించింది. తిరుమలలో మద్యం, మాంసం విక్రయాలు జరుగుతున్నాయని కూడా కమిటీ తేల్చింది అన్నారు.స్పెసిఫైడ్ అథారిటీ అధ్యక్షుడిగా ఉన్న క్రైస్తవ మతస్తుడు రోశయ్యను తప్పించాలని కూడా ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ నివేదిక ఇచ్చింది అన్నారు టీటీడీ ఆధ్వర్యంలో నడిచే పద్మావతీ యూనివర్సిటికి వైస్ ఛాన్సలర్ గా ఓ క్రిస్టియన్ ను వైఎస్ రాజశేఖర్ రెడ్డి నియమించారు అన్నారు.బలవంతపు మతమార్పిడులు జరుగుతుంటే దానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాటాలు చేశాం అన్నారు. ఇప్పటి వరకూ హెరిటేజ్ నుంచి ఒక్క కేజీ నెయ్యిని కూడా ప్రభుత్వ శాఖలు కొనుగోలు చేయలేదు కానీ వాళ్ల పత్రికలో ఈ సంస్థపై వ్యతిరేక కథనాలు రాశారు ప్రభుత్వ సహకారం లేకుండా నీతి నిజాయతీతో హెరిటేజ్ నిలబడింది. భారతీ సిమెంట్స్ నుంచి ప్రభుత్వ హౌసింగ్ పథకాలు, ప్రాజెక్టుల్లో వినియోగించారు. హెరిటేజ్ ఎప్పుడూ తప్పుడు పనులు చేయదు. గత పాలకులు చేసిన తప్పుల్ని ఒప్పుకోవాలి. దేవాలయాల పవిత్రతను దెబ్బతీయవద్దని చెబుతున్నాను... తప్పుచేసిన వ్యక్తులే మిమ్మల్ని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు హైందవ ధర్మం పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో నేను ఏకీభవిస్తున్నాను.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha Digital

గ్రూప్-1 వ్యవహారంలో సిఎస్‌పై హైకోర్టు ఆగ్రహం 2
లస్కర్ల వ్యవస్థను చక్కదిద్దుతాం: మంత్రి నిమ్మల 6

Published from Srikakulam ,Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem
25-2-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 25 పేజీలు: 16 వెల: 6.50

# కల్తీ లడ్డూలు 20 కోట్లు

## వెంకటేశ్వర స్వామికి తీరని అపచారం

### సుబ్బారెడ్డి పిఎ చిన్నప్పన్న చేతి వాటం రూ. 4.5 కోట్లు

### టిటిడిని రాజకీయ పునరావాసంగా మార్చారు..



గత ప్రభుత్వంలో జరిగిన లడ్డూ కల్తీపై 'మహాపాపం' పేరిట అసెంబ్లీలో సిఎం చంద్రబాబు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

ఆలయాలపై దాడులను ప్రశ్నిస్తే వేధించిన గత ప్రభుత్వం

కల్తీ నెయ్యి తయారీకి ముఠాగా ఏర్పడ్డారు: సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ హయాంలో 20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని సీఎం చంద్రబాబు తెలిపారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని అన్నారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసన సభలో నిర్వహించిన స్వల్పకాలిక చర్చలో సీఎం మాట్లాడుతూ "మహాపాపం" పేరిట గత ప్రభుత్వం లడ్డూ కల్తీ జరిగిన తీరును పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎవరికి ఏ బాధవచ్చినా వేంకటేశ్వర స్వామిని మొక్కుకుని ఆయనతో చెప్పుకుంటాం. 201924 మధ్య చాలా సార్లు వేంకటేశ్వర స్వామికి జరిగిన అపచారం పట్ల ఆవేదన చెందాం అన్నారు. ఈ ఘటనపై బాధపడ్డాం..ఎన్నో ఆందోళనలు కూడా చేశామని అన్నారు. వేంకటేశ్వరస్వామికి అన్యాయం జరగుతోంది, దేవాలయాలపై దాడులు జురుగునత్నాయని పోరాడితే కేసులు పెట్టి వేధించారని అన్నారు. అందులో నేనూ బాధితున్నేఅన్నారు. రామతీర్థంలో రాముడి తల నరికారని అక్కడికి వెళ్తే నాపైనా కేసుల పెట్టారని అన్నారు. నేను సీఎం అయ్యాక మొదటి సంతకం ప్రిన్సిపల్ సెక్రటరీ నియామకం కోసం..రెండోది టీటీడీ ఈవో నియామక దస్త్రంపై చేశానని అన్నారు. నాకు నెయ్యి అంశంపై ఎన్డీడీబీ రిపోర్టు నుంచి వచ్చినదాన్ని బట్టే ఎన్డీయే సమావేశంలో నేను చెప్పానని తెలిపారు. 45 ఏళ్లుగా నేను రాజకీయాల్లో ఉన్నాను. నేను ఎప్పుడూ వేంకటేశ్వరస్వామి మా ఇంటి దైవంగాచూస్తా. ఏ కష్టం, బాధ వచ్చినా ఆయన్ను తలుచుకుని ముందుకెళ్లడం తప్ప మరో మార్గం లేదన్నారు. ప్రతి రోజూ రెండు నిమిషాలు వేంకటేశ్వరస్వామిని తలచుకుని మంచి పని చేయడానికి ఆశీర్వాదం ఇవ్వండని కోరుకుంటాను, అదే నా శక్తి అని అన్నారు. నాపై 23 క్లైమోర్ మైన్స్ బ్లాస్ట్ చేస్తే వేంకటేశ్వరస్వామి కాపాడారు. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా క్యూలో వెళ్లే దర్శించుకున్నాఅన్నారు. ఆయన సేవలో ఉంటే రాష్ట్రానికి, మనకు మంచి జరుగుతందని అన్నారు. బ్రిటిష్ వాళ్లు పాలించే రోజుల్లో కూడా వేంకటేశ్వరస్వామి జోలికి వెళ్లలేదుఅన్నారు కానీ గత పాలనలో వారు ఏం చేశారో చూస్తేబాధ, ఆవేదన కలుగుతాయని అన్నారు. ఒక కుట్ర ప్రకారమే సిండికేట్ గా ఏర్పడి కల్తీ నెయ్యి కుట్ర చేశారుఅన్నారు 59.71 లక్షల కల్తీ నెయ్యి సరఫరా చేశారు. ఇందుకు రూ.234కోట్ల ఖర్చు చేశారు. ల్యాబ్‌ల కన్నుగప్పి టెండర్లు దక్కించుకున్నారఇ అన్నారు. 20.01కోట్ల లడ్డులు కల్తీ నెయ్యితో చేసి విక్రయించారని అన్నారు. ఈ అంశం >>2

# దోషులకు కఠిన శిక్షలు పడాల్సిందే

### గత ప్రభుత్వాధినేత నియమించిన బోర్డు హయాంలోనే అంతా జరిగింది..



### ఆలయాల పరిరక్షణకు సనాతన బోర్డు ఉండాలి: డి.సిఎం పవన్

**విజయవాడ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులు ఎవరైనా సరే శిక్షపడాల్సిందేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై ఈ రోజు అసెంబ్లీలో లఘు చర్చ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన పవన్ కల్యాణ్ దేవాలయాల పరిరక్షణకు సనాతన బోర్డు ఉండాలని తాను కొంతకాలంగా చెబుతున్నానని గుర్తు చేశారు. గత పాలకులు నెయ్యే లేకుండా రసాయనాల మిశ్రమాన్ని తిరుమలకు సరఫరా చేశారని అన్నారు. రసాయనాలతో లడ్డూ చేసి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని వెల్లడించారు. కల్తీ నెయ్యి తయారీలోనూ సృజనాత్మకత చూపించారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాధినేతే ఈ కల్తీ చేశా డని నేను ఎక్కడా చెప్పలేదని పవన్ స్పష్టంచేశారు. కానీ అసలు లడ్డూలో కల్తీయే జరగలేదని వైఎస్సార్సీపీ నేతలు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. అప్పటి టీటీడీ పాలక మండలి >>2



## ఇండియా - పోలండ్ పార్లమెంటరీ గ్రూప్‌లో ఏలూరు ఎంపి పి మహేష్

### 64 దేశాలకు పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ బృందాలు ప్రకటించిన లోక్‌సభ స్పీకర్

**విజయవాడ, ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఇతర దేశాల పార్లమెంటు సభ్యులతో మెరుగైన సంబంధాలను ఏర్పరచుకునే లక్ష్యంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సోమవారం 64 దేశాలకు పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ బృందాల (Parliamentary Friendship Groups)ను ప్రకటించారు. ఇందులో భాగంగా ఇండియా పోలాండ్ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యునిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌ను ఎంపిక చేశారు. భారత పార్లమెంటు సభ్యులు ఇతర దేశాల పార్లమెంటు సభ్యుల మధ్య వ్యక్తిగత సత్సంబంధాలను ప్రోత్సహిస్తూ, ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల మధ్య శాంతి, సామరస్యం, మధ్యవర్తిత్వం, సహకారాన్ని నెలకొల్పడానికి కృషి చేసేందుకుగాను ఈ బృందాలను ఏర్పాటు చేశారు. ఎంపీలు తాము నామినేట్ చేయబడిన దేశ చట్టసభల సభ్యులతో నేరుగా మాట్లాడుతూ, >>2

# మావోయిస్టులకు గట్టి దెబ్బ

### అగ్రనేతలు దేవ్‌జీ, రాజిరెడ్డి, చొక్కారావు, నర్సింహా రెడ్డి లొంగుబాటు



మంగళవారం హైదరాబాద్‌లో డిజిపి ఎదుట లొంగిపోయిన దేవ్‌జీ, రాజిరెడ్డి, చొక్కారావు, నర్సింహా రెడ్డి తదితరులు

### గణపతి సహా లొంగు'బాట'లో మరికొందరు?

### ఆపరేషన్ కగార్‌లో కీలక పరిణామాలు

### దాదాపు ఉనికిని కోల్పోయిన మావోయిస్టు పార్టీ

### రాజకీయాల్లోకి వస్తా: దేవ్‌జీ.. మావోయిజం అంతరించదు: రాజిరెడ్డి

### మిగిలిన అతికొద్ది మంది కూడా లొంగిపోవాలి: తెలంగాణ డిజిపి శివధర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ అగ్రనేతలు తిపిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, (62), మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రాం (76), బడె చొక్కారావు అలియాస్ దామోదర్ (47), నూనె నర్సింహారెడ్డి (62) అలియాస్ గంగన్నలు మంగళవారం డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. వారంరోజులుగా వీరు లొంగిపోతున్నట్లు వస్తున్న వార్తలను నిజం చేస్తూ బంజా రాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో నలుగురి లొంగుబాటు కార్యక్రమాన్ని పోలీసుశాఖ ఘనంగా నిర్వహించింది. కాగా వారం రోజుల్లో మావోయిస్టు పార్టీకి చెందిన మరికొందరు అగ్రనేతలు లొంగిపోనున్నట్లు తెలిసింది. వీరిలో పార్టీ అగ్రనేత ముప్పాల లక్ష్మణ్ రావు అలియాస్ గ ణపతి కూడా వున్నారని ప్రచారం జరుగుతోంది. కాగా మావోయిస్టు పార్టీకి చెందిన నలుగురు అగ్రనేతల లొంగుబాటుపై డిజిపి శివధర్ రెడ్డి మాట్లా డుతూ నక్సలిజానికి కాలం చెల్లిందని, అజ్ఞాతంలో వున్న వారు వెంటనే లొంగిపోవడం మంచిదని, పార్టీ అగ్రనేత గణపతి కూడా లొంగిపోతే మంచిదని అన్నారు.లొంగిపోయిన సందర్భంగా దేవ్‌జీ మాట్లాడుతూ తాను రాజకీయాల్లో వస్తానని, ప్రజా >>2

**గణపతి నేపాల్‌లో మకాం?** 2



## అవినాశ్ రెడ్డికి 'సుప్రీం'లో షాక్

### లిక్కర్ కుంభకోణం కేసు

**విజయవాడ.ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ 7 నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాశ్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ షాక్ తగిలింది.. అరెస్టు నుంచి తప్పించుకునేందుకు ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది. చట్టం నుంచి తప్పించుకుని విదేశాల్లో తలదాచుకున్నా ప్రయోజనం లేదని, తక్షణమే విచారణకు సహకరించాలని కోర్టు స్పష్టం చేసింది. ఈరోజు జరిగిన విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ముప్పిడి అవినాశ్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పడమే కాకుండా, ఈ నెల 26వ తేదీ లోపు సంబంధిత విచారణాధికారి ముందు స్వయంగా హాజరై లొంగిపోవాలని డెడ్ లైన్ >>2

## పాక్సో కేసులో నిందితుడికి 20 యేళ్ల జైలుశిక్ష 2

## శ్రీకాకుళంలో డయేరియా..

### ఒకరు మృతి

### కలుషిత నీరే కారణం?

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీకాకుళంలోని దమ్మలవీధి, గోల్కొండరేవు రోడ్డు, మంగువారితోట, కాకివీధి, తదితర ప్రాంతాల్లో సోమవారం ఒక్కరోజే 30కి పైగా డయేరియా కేసులు నమోదయ్యాయి. స్థానికంగా ఉన్న వైద్యులు వండాన శిమ్మన్న చాలా మందికి హుటాహుటిన ప్రథమ చికిత్స అందించారు. ఈ విషయం బయటకు పొక్కడంతో సోమవారం సాయంత్రం కలెక్టర్, కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు అతిసారం ప్రబలిన ప్రాంతంలో పర్యటించారు. అక్కడ అస్తవ్యస్థంగా ఉన్న పారిశుద్ధ్యాన్ని ఆగమేఘాల మీద చక్కదిద్దారు. ట్యాంకర్లతో మంచినీటిని రప్పించి వాటినే తాగాలని సూచించారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో అతిసారం ప్రబలిన నేపథ్యంలో మంగువారితోటకు చెందిన వ్యక్తి (42) అతిసారంతో రిమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం కన్నుమూశాడు. అతిసారం ప్రబలిన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ అత్యంత అధ్వాన్నంగా ఉంది. ముఖ్యంగా గోల్కొండరేవు ప్రాంతంలో ప్రధాన రహదారిపైనే చెత్త నిత్యం కనిపిస్తూ ఉంటుంది. స్థానికులు చాలాసార్లు దీనిపై అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయింది. సోమవారం >>2



మంగళవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలిసమావేశం

# దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులు 'ఫ్రీ'

### మంత్రులు స్పష్టమైన సమాచారంతో రండి

### కేబినెట్ భేటీలో 54 అంశాలపై చర్చ, ఆమోదం

### విశాఖ, తిరుపతి, కాకినాడ, చీరాల, రాజమండ్రి, సత్యసాయి జిల్లాల్లో పర్యాటక ప్రాజెక్టులు

### మార్చి సామాజిక పెన్షన్లు ఈ నెలఖరులోగా పంపిణి

**విజయవాడ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అసెంబ్లీలో జరిగే చర్చల్లో మంత్రులు స్పష్టమైన సమాచారంతో పాల్గొనాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు.ప్రత్యర్థి పక్షం అసత్యాలు ప్రచారం చేస్తోందని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు..ఆయన అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో 54దాకా అజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు.ఈ సందర్భంగా ప్రత్యర్థి రాజకీయ పార్టీ వ్యవహార సరళి,అసత్య ప్రచారాలను బలీయంగా తిప్పికొట్టాలన్నారు. సభకురాకున్నా మండలిలో ప్రత్యర్థిపక్షానికి తగినరీతిలో బదులు ఇవ్వాలన్నారు. >>2

# కష్టాలు వింటూ.. ఊరడిస్తూ!



మంగళవారం పులివెందులలో అభిమానులకు అభివాదం చేస్తున్న జగన్

### పులివెందుల క్యాంప్ కార్యాలయంలో అభిమానులు, కార్యకర్తలతో జగన్ మమేకం

**పులివెందుల ఫిబ్రవరి 24 ప్రభాత వార్త :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పులివెందులకు చేరుకున్నారు. పులివెందుల చేరుకున్న ఆయన భాకరాపురం క్యాంపు కార్యాలయంలో తనను కలిసేందుకు వచ్చిన అభిమానులు, పార్టీ శ్రేణులు, అన్ని వర్గాల ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ మమేకం అయ్యారు. ప్రధానంగా కార్యకర్తల కష్టసుఖాలు అడుగుతూ కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు, మంచి రోజులు ముందున్నాయని, ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని ధైర్యమిచ్చారు. టీడీపీ నేతల అరాచకాలతో ఇబ్బందులు పడిన బాధితుల వెతలు వింటూ నేనున్నానని మీకేం కాదని భరోసా ఇచ్చారు. ప్రధానంగా కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ కష్టాలు అడిగి తెలుసుకు న్నారు. కొన్నింటికి సంబంధించి ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డితో మాట్లాడి పరిష్కారం చూపాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని, అకారణంగా దాడులు చేస్తున్నారని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు వైయస్ జగన్ వద్ద వాపోయారు. దీనికి ఆయన స్పందిస్తూ ఎవరూ అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు కులం, మతం, పార్టీ అని చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేశామని వైయస్ జగన్ గుర్తు చేశారు. టీడీపీ కూటమి సర్కార్ ప్రజలకు మేలు చేయడం పక్కనపెట్టి వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, సమస్యల పరిష్కారం కోసం వచ్చిన బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. తెలిసిన ప్రతి ఒక్క కార్యకర్తను పేరు పేరునా పలకరించడమే కాకుండా కష్ట, సుఖాలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ అక్కున చేర్చుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేనున్నానని ఏదైనా సమస్యలున్నా పార్టీ అండగా ఉంటుందని వివరించారు. కొంతమంది యువత ఆయనను అభిమానంగా వచ్చి కలుసుకున్నారు.

25-2P g7exHMNWJQE.qxdo/p:25-2P g7exHMNWJQE.qxd 1/1/02 7:10 AM Page 1



## విజయవాడలో పాల శాంపిల్స్ సేకరణ

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: రాజుమండ్రిలో కల్తీపాల దుర్ఘటన చోటు చేసుకోవటంతో ఎన్‌టీఆర్ జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ ఆదేశాల మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు విజయవాడ పట్టణంలో లూజు పాలు విక్రేతలపై దాడులు చేసి వారి నుండి పాల శాంపిల్స్ సేకరించి నాణ్యత పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని విమ్టా ప్రయోగశాలకు పంపించారు. ఈ సందర్భంగా కృష్ణలంక, కరెన్సీనగర్, పంటకాలువ రోడ్డు, ప్రసాదంపాడు, గురునానక్ కాలనీ, తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి మొత్తం 7శాంపిల్స్ సేకరించారు. పాలు కల్తీపై అనుమానం ఉంటే పశుసంవర్ధకశాఖ అధికారులకు, ఫుడ్‌సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

**జలజీవన్ మిషన్ పనుల్లో వేగం పెంచండి: కలెక్టర్**

ఎన్‌టీఆర్ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న జలజీవన్ మిషన్ పనులను వేగవంతంగా చేపట్టి సకాలంలో పూర్తిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జలజీవన్ మిషన్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు నిరంతరాయంగా సురక్షిత తాగునీరు అందించాలని సూచించారు.

## బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య

చంద్రగిరి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఏం కష్టం వచ్చిందో తల్లీ కన్నవాళ్ళకు కడుపుకోత మిగిల్చి కడతేరిపోయావంటూ కంటతడి పెట్టించిన విషాదకర దుర్ఘటన తిరుపతి జిల్లా ఏ.రంగంపేట సమీపంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. మోహన్‌బాబు యూనివర్సిటీలో బి.టెక్ ఈసీఈ ఫైనల్ ఇయర్ చదువుతున్న భువన(23) యూనివర్సిటీ సమీపంలోని ప్రైవేటు హాస్టల్లో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పుంగనూరు నియోజకవర్గంలోని మంగళం గ్రామానికి చెందిన జానకమ్మ, సురేందర్‌రెడ్డి దంపతుల ఇద్దరు కుమార్తెలు భువన బి.టెక్ ఫైనల్ ఇయర్, ఉజ్వల సెకండ్ ఇయర్ మోహన్‌బాబు యూనివర్సిటీలో చదువుతున్నారు. 96శాతం మార్కులతో మెరిట్ విద్యార్థినిగా క్యాంపస్ సెలక్షన్స్‌లో ఇన్ఫోసిస్‌కు ఏడాదికి రూ.17 లక్షల ప్యాకేజీతో కొలువు సాధించింది. ఎదిగిన బిడ్డ చేతికి అందివచ్చిన వేళ అంతా బాగానే వుందని తల్లిదండ్రులు, చెల్లెలు సంతోషపడుతుండగా హఠాత్తుగా ఊహించని రీతిలో భువన ఆత్మహత్యకు పాల్పడటం అనుమానాలను రేకెత్తిస్తున్నది. సోమవారం రాత్రి విద్యార్థినులు భోజనం ముగించుకుని వచ్చాక భువన గది తలుపులను ఎంత కొట్టినా తీయకపోవడంతో హాస్టల్ నిర్వాహకులు తలుపులు పగలగొట్టారు. అప్పటికే భువన ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడి వుండటాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ అరుణకాంతం సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎస్వీ మెడికల్ కళాశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తల్లిదండ్రులకు అప్పగించారు. ఎస్ఐ అరుణకాంతం కేసు నమోదు చేసి భువన మృతికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 24 ప్రభాత వార్త: కర్నూలు నగర పరిధిలోని బెంగళూరు బైపాస్ రోడ్డుపై మంగళవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో యువతి అక్కడికక్కడే మృతి చెందగా, యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. మృతురాలు భైరవి(28) స్థానిక శాంత ఇంజనీరింగ్ కాలేజీలో ఫ్యాకల్టీగా పనిచేస్తున్నట్లు సమాచారం. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, సాయంత్రం 7 గంటల తర్వాత తన విద్యార్థులతో కలిసి బయటకు వెళ్లిన భైరవి టీ తాగి తిరిగి రోడ్డును దాటుతున్న సమయంలో డోన్ వైపు నుండి అతి వేగంగా వచ్చిన బైక్ ఆమెను ఢీకొట్టింది. దాంతో భైరవి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. బైక్ నడిపిన అరవింద్ (23) తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. అరవింద్ డోన్ నుంచి కర్నూలు వైపు వస్తున్న సమయంలోనే ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మట్టిమిద్దె కూలి.. మహిళ మృతి

నందికొట్కూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త: నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం కొణిదెల గ్రామంలో మట్టిమిద్దె కూలి గుండ్ల లక్ష్మీదేవి (75) అనే వృద్ధురాలు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. గుండ్ల లక్ష్మీదేవి జమాల్ బాష ఇంటిలో జొన్నలు పిండి పట్టించుకునేందుకు వెళ్లగా హఠాత్తుగా మట్టిమిద్దె పైభాగం ఒక్కసారిగా కూలిపోవడంతో వృద్ధురాలు మట్టికింద ఇరుక్కుపోయి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అదే సమయంలో జొన్నలు పట్టించుకునేందుకు వచ్చిన కురువ సాలమ్మపై మట్టిమిద్దె పడడంతో ఆమెకు తీవ్రగాయాలు కాగా ఆమెను చికిత్స నిమిత్తం వైద్యశాలకు తరలించారు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

## లోకేష్ పనితీరును ప్రశంసించిన హైకోర్టు



విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనితీరును ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రశంసించింది. కస్తూర్బా పాఠశాలల సమస్యలపై మంత్రి వేగంగా స్పందించి చర్యలు తీసుకోవటాన్ని అభినందించినమని ధర్మాసనం పేర్కొంది. సుమోటో కోర్టు ధిక్కరణ వ్యాజ్యం విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. విద్యా రంగంలో సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి చురుగ్గా వ్యవహరిస్తున్నారని కోర్టు ప్రశంసించింది. ధర్మాసనం ముందు విచారణ సందర్భంగా మంత్రి లోకేష్ ఇటీవల చేసిన ప్రకటనలను కోర్టు ప్రస్తావించింది. ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు (కేజీబీవీ)లో పని చేస్తున్న టీచర్ల జీతాలు పెంచడం, ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు ప్రకటించడం సానుకూల చర్యగా అభివర్ణించింది. ఇటీవల కస్తూర్బా వసతి గృహంలో విద్యార్థినులను ఎలుకలు కొరికిన ఘటనపై మంత్రి తక్షణమే స్పందించి చర్యలు చేపట్టిన విషయాన్ని కూడా ధర్మాసనం గుర్తు చేసింది. ఇదే మంత్రి ఆ స్థాయిలో పనిచేస్తుంటే అధికారులు మాత్రం నిద్ర వ్యవహరిస్తున్నారని హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. విద్యార్థుల భద్రత, పాఠశాలల నిర్వహణపై ప్రభుత్వం, అధికారుల సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

# ఎపి పర్యాటక కీర్తి కిరీటంగా విశాఖ

● రూ.8,650 కోట్ల పెట్టుబడులతో ఒప్పందాలు ● యాంకర్ హాబ్ అండ్ స్పోక్ మోడల్‌లో అభివృద్ధి ● శాసనసభలో మంత్రి దుర్గేష్

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో విశాఖపట్నం ఒక కలికితురాయి అని, దానిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అసెంబ్లీలో స్పష్టం చేశారు. విశాఖపట్నం దక్షిణ ఎమ్మెల్యే సిహెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. నూతన పర్యాటక పాలసీ (2024-29)తో విశాఖను యాంకర్ హబ్‌గా చేస్తూ హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో సింహాచలం, బౌద్ధ, బీచ్, ఎకో టూరిజం థీమాటిక్ సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇటీవల జరిగిన సీఐఐ సమ్మిట్ ద్వారా రూ.8,650కోట్ల విలువైన 50 ఒప్పందాలు కుదిరాయని, తద్వారా ఒబెరాయ్, తాజ్, మేఫేర్, అట్మాస్పియర్ కోర్ వంటి ప్రముఖ హోటల్ సంస్థలు విశాఖకు వస్తున్నాయన్నారు. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డులో 16 ప్రాజెక్టులను ప్రభుత్వం ఆమోదించిందన్నారు. తద్వారా విశాఖలో 2858 రూమ్‌ల ఏర్పాటుకు రూ.4098 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ ద్వారా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి రూ.54.04 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 కింద బొర్రా గుహల అభివృద్ధికి రూ. 28.87 కోట్లు కేటాయించి పనులు వేగవంతం చేశామన్నారు. రుషికొండ, తిమ్మాపురం, సాగర్ నగర్ బీచ్, భీమిలి దగ్గర గోస్తనీ బ్యాక్ వాటర్స్ తదితర ప్రాంతాల్లో స్కూబా డైవింగ్, పారా మోటరింగ్ వంటి 10 రకాల జలక్రీడలు ప్రారంభమ య్యాయన్నారు. 6 నెలల్లో 25 కంటే ఎక్కువ కార్యకలాపాలు ఇప్పటికే ప్రారంభించడం జరిగిందన్నారు. విశాఖలో ప్రభుత్వం, ట్రావెల్ మార్ట్‌తో కలిసి తొట్లకొండ, బావికొండలను కలుపుతూ బౌద్ధ సర్క్యూట్ ఏర్పాటు చేయాలని ప్లాన్‌చేస్తోందన్నారు. విశాఖ, భువనేశ్వర్, కోల్‌కత్తా, విశాఖపట్నం, చెన్నై ట్యూటికోరన్‌ను సీ క్రూజ్ సర్క్యూట్‌గా ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేశామన్నారు. విశాఖ-అరకు సీ ప్లేన్, హెలీ టూరిజం, విశాఖ- చెన్నై- పుదుచ్చేరి క్రూజ్ సర్వీసులను బలోపేతం చేస్తున్నామన్నారు. హైదరాబాద్- విశాఖపట్నం మధ్యలో క్యారవాన్ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. అన్ని ప్రాంతాల్లో క్యారవాన్ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో విశాఖ నుండి భీమిలికి మధ్య ఉన్న సందర్శక ప్రాంతాలన్నీ పర్యాటకుడు సందర్శించేలా ప్రారంభించబడిన హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సుల ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయన్నారు. భారత్ మండపం తరహాలో ఎపిలో ఆంధ్రా మండపాన్ని అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. తద్వారా విశాఖలోని బీచ్‌లను అభివృద్ధి చేయాలని, విశాఖలోని ఎకనమిక్ రీజియన్ క్రింద ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం ఈ రంగానికి ఊతమిచ్చినట్లు



అయ్యిందన్నారు. తద్వారా స్థానికులకు ఉపాధి కల్పించేలా హోమ్ స్టే పాలసీ, బ్రెడ్ అండ్ బ్రేక్ ఫాస్ట్ విధానం తీసుకొచ్చి 490 హోమ్ స్టేలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, వెలగపూడి రామకృష్ణబాబు కోరిన విధంగా బీచ్ రోడ్డులో నిర్మాణాలకు ఆటంకంగా ఉన్న సీఆర్ జెడ్ జోన్ 3 నుండి జోన్ 2కి మార్చే అంశాన్ని అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. 'సిఆర్ జెడ్ 19' అమల్లోకి వస్తే పర్యాటక ప్రాజెక్టుల నిర్మాణాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ దిశగా తమ ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, పర్యాటకులు విదేశాలకు వెళ్లకుండా విశాఖలోనే అంతర్జాతీయ స్థాయి ఎంటర్ టైన్‌మెంట్ హబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కుదేలైన పర్యాటక రంగాన్ని మళ్లీ పట్టాలెక్కించామని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ క్రమంలో విశాఖ పట్నం, అమరావతి, తిరుపతిలను మూడు హబ్‌లుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. రాష్ట్ర పర్యాటక రంగానికి తాము చేస్తున్న కృషి, ప్రయత్నాలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని పర్యాటక కార్యక్రమాలు చేపట్టి పర్యాటకాభివృద్ధి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## జగన్ వదిలేసిన బకాయిలు కూటమి ప్రభుత్వం చెల్లించింది

### - మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తప్రతినిధి: వైకాపా ప్రభుత్వ హయాంలో పౌరసరఫరాల సంస్థ ద్వారా రూ.40,750 కోట్ల రుణాలు తీసుకుని రూ.18900 కోట్లే తిరిగి చెల్లించారని, మిగిలిన సొమ్మును మల్లించారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. జగన్ ప్రభుత్వం బకాయి పెట్టిన అప్పుల్లో, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రూ.24,296 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. చంద్రబాబు గతంలో సిఎంగా ఉన్నప్పుడు దీపం పథకం కింద 30.80 లక్షల దీపం గ్యాస్ కనెక్షన్లు ఇస్తే, జగన్ హయాంలో కేవలం 1.72 లక్షల కనెక్షన్లే ఇచ్చారని విమర్శించారు. దీపం-2 పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా రూ.3100 కోట్లతో 3.70 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించామని వివరించారు. నాడు ఇంటింటికీ రేషన్ పంపిణీ పేరిట వాహనాలు ఏర్పాటుచేసి రాష్ట్ర ఖజానాకు రూ.3 వేల కోట్ల నష్టం కలిగించారని మంత్రి దుయ్యబట్టారు. ఆహార, పౌరసరఫరాల శాఖ గ్రాంట్లపై శాసనసభలో చర్చ అనంతరం మంత్రి మనోహర్ మాట్లాడారు.

## పశుగణాభివృద్ధికి తోడ్పాటునివ్వాలి: యార్లగడ్డ



విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాత వార్త: రాష్ట్రంలో రోజురోజుకీ తగ్గిపోతున్న పశుసంపదను కాపాడేందుకు ప్రభుత్వం తరుపున పలు చర్యలు చేపట్టాల్సి ఉందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అసెంబ్లీలో సూచించారు. మంగళ వారం శాసనసభ సమావేశాల్లో యార్లగడ్డ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఒంగోలు ఆవులు, ఎద్దులను అక్రమంగా బంగ్లాదేశ్‌కు తరలించారని ఆరోపించారు. పశుపోషణ భారంగా మారటంతో పశువుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేసారు. పశుసంపదను పరిరక్షించేందుకు మండల కేంద్రాల్లో అధునాతన వసతులతో పశువైద్యశాలలు నిర్మించాలని, సరిపడ సంఖ్యలో వైద్యులను నియమించాలన సూచించారు. చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి పశువుల అక్రమరవాణాను అరికట్టాలని కోరారు. గన్నవరం ఎన్‌టిఆర్ పశు వైద్య కళాశాలకు ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సంబంధిత మంత్రికి విజ్ఞప్తి చేసారు.

**తిరుమల పవిత్రతను కాపాడాలి**

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామి పవిత్రతను కాపాడాలని ఇందుకోసం కఠిన చట్టాలను రూపొందించాలని ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ అభిప్రాయపడ్డారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకర్లతో గత వైసిపి ప్రభుత్వంలో నెయ్యిలేకుండా కేవలం రసాయనాలతో లడ్డూలు తయారు చేసి మహాపచారం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. లడ్డూ కల్తీ కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని గత పాలకమండళ్ళ పాత్రపై విచారణ జరిపించాలని ముఖ్యమంత్రిని కోరారు.

## అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

### ఎమ్మెల్యే వేమిరెడి ప్రశాంతిరెడ్డి

ఈ ఆస్తి అనంతపురం ఆర్‌డి మరియు కళ్యాదుర్గం ఎస్ఆర్‌డిల మధ్య ఉంది. లక్ష్మంపల్లి గ్రామ పంచాయతీ సెట్టూరు మండలంలోని 1-82 లో ఉన్న ఇంటిలో ఈ క్రింది వివరణలో ఉంది. నేచ్రే గవర్నమెంట్ డ్రై స.నెం. 17-2 D.నెం. 1-82 అసెస్‌మెంట్ నెం. 82 విస్తీర్ణం 133.22 చదరపు గజాలు తూర్పు నుండి పడమర వరకు 34 అడుగులు లేదా 10.37 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం వరకు 35 అడుగులు లేదా 10.675 మీటర్లు మొత్తం విస్తీర్ణం 132.22 చదరపు గజాలు. ఇంటి కొలత తూర్పు పడమర 16 అడుగులు లేదా 4.88 మీటర్లు ఉత్తరం నుండి దక్షిణం 21 అడుగులు లేదా 10.675 మీటర్లు మొత్తం విస్తీర్ణం 132.22 చదరపు గజాలు తూర్పు: రోడ్డు, పడమర: నరసింహప్ప ఇంటి తర్వాత రాస్తా, ఉత్తరం: అక్కమ్మ ఇల్లు, దక్షిణం: సన్నయప్ప ఇల్లు

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 23660001941421, లేపాక్షి రాధాస్వామి, లేపాక్షి మల్లిక | 01-సెప్టెంబర్-25 10,46,750/- రూ. పది లక్షలు నలభై ఆరు వేల ఏడు వందల యాభై మాత్రమే 01-సెప్టెంబర్-25 నాటికి | 20-ఫిబ్రవరి-26 |

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఈ ఆస్తి అనంతపురము ఆర్‌డి రోడ్ మరియు కల్యాదుర్గం ఎస్ఆర్‌డి కుందుర్పి గ్రామం మరియు మండలంలో 7-23వ నంబర్ గల ఇంటి ఆస్తి ఉన్న ఈ క్రింది వివరణలో ప్రకృతి ప్రభుత్వ విధి సర్వే నం. 257/1A1 డోర్ నంబర్ 7-23బి విస్తీర్ణం 119 చదరపు గజాలు తూర్పు పశ్చిమం కొలతల మధ్య 21.5 అడుగులు లేదా 6.55 మీటర్లు ఉత్తర దక్షిణం కొలతల మధ్య 50 అడుగులు లేదా 15.24 మీటర్లు మొత్తం విస్తీర్ణం 119 చదరపు గజాలు తూర్పు పశ్చిమం కొలతల మధ్య 21.5 అడుగులు లేదా 6.55 మీటర్లు ఉత్తర దక్షిణం కొలతల మధ్య 32.5 అడుగులు లేదా 9.90 మీటర్లు మొత్తం విస్తీర్ణం 699 చదరపు అడుగులు మొత్తం విస్తీర్ణం 119 చదరపు గజాలు తూర్పు: లేపాక్షి సుశీలమ్మ ఇల్లు, పశ్చిమం: లేపాక్షి జయమ్మ బహిరంగ స్థలం, ఉత్తరం: కళ్యాణదుర్గ మలయనూరు రోడ్డు, దక్షిణం: కొండ

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002రి సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది" ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) ఛార్జీకి లోబడి ఉంటాయి.

తేదీ: 24/02/2026
స్థలం: ఆంధ్రప్రదేశ్

సం/-
అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్



## మదనపల్లె కృష్ణాలయంలో చోరీ

### రూ.25 లక్షల నగదు, వెండి కిరీటాలు అపహరణ

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: మదనపల్లె పట్టణం అనపగుట్ట వద్ద వెలసిన ప్రసిద్ధ శ్రీకృష్ణుడి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి దుండగులు భారీ దోపిడీకి పాల్పడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ సాక్షాత్తూ స్వామివారి ఆభరణాలనే ఎత్తుకెళ్లడం స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది. అర్ధరాత్రి దాటిన తర్వాత ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించిన దొంగలు, కట్టర్ల సహాయంతో గుడి తలుపులను ధ్వంసం చేశారు. లోపలికి ప్రవేశించి విగ్రహాలపై ఉన్న విలువైన ఆభరణాలను దోచుకున్నారు. పక్కా ప్లాన్‌తో వచ్చిన దుండగులు, తాము దొరికిపోకుండా ఉండేందుకు ఆలయంలోని సీసీటీవీ ఫుటేజ్ బాక్సులను సైతం వెంట తీసుకెళ్లిపోయారు. 3 కేజీల వెండి కిరీటాలు, 20 గ్రాముల బంగారు తాళిబొట్లు, 1 కిలో వెండి శంకు చక్రాలు, స్వామివారికి అలంకరించిన నామాలు, శటారి, శఠగోపం, పూజకు ఉపయోగించే పంచపాత్రలు, హుండీలు పగలగొట్టి అందులోని నగదు తీసుకెళ్లిపోయారు. ఉదయం ఆలయంలోకి వెళ్ళిన అర్చకుడు దొంగతనం జరిగిన విషయాన్ని గమనించి ఆలయ చైర్మన్ గురుశంకర్ యాదవ్‌కు, రెండో పట్టిన పోలీసులకు సమాచారం ఇచ్చారు. చోరీ విషయం తెలుసుకున్న సిఐ మహమ్మద్ రఫీ, ఎస్ఐ తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు క్లూస్ టీంను, పోలీస్ జాగిలాన్ని రప్పించారు. క్లూస్ టీం ఆలయంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలిముద్రలను సేకరించింది. పోలీస్ డాగ్ ఆలయ పరిసరాల్లో గాలించి, కొండ దిగువన ఉన్న ఇళ్ల మధ్యలో నుంచి సంతాన వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు వెళ్లి ఆగింది. దీంతో దొంగలు ఆ మార్గంలోనే పరారై ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఆలయంలోని బాక్సులు పోయినప్పటికీ, పరిసర ప్రాంతాల్లోని ప్రైవేట్ సిసి కెమెరాల ఫుటేజీని పోలీసులు జల్లెడ పడుతున్నారు.

## ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లకు జైలు

తిరుపతి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: శేషాచలం అటవీప్రాంతం నుండి అక్రమంగా ఎర్రచందనం తరలిస్తూ పట్టుబడిన ముగ్గురు స్మగ్లర్లకు ఐదేళ్ళు జైలుశిక్ష ఖరారు చేస్తూ ఆర్ఎస్ఎస్ కోర్టు న్యాయమూర్తి ఏ.నరసింహమూర్తి తీర్పునిచ్చారు. ఒక్కొక్కడికి రూ.3 లక్షలు జరిమానా విధించారు. పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 సంవత్సరంలో నమోదైన ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో, జిల్లా పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు, గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ ఫలితంగా న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ముద్దాయిలు రామచంద్రాపురం మండలం ఎన్.ఆర్. కమ్మపల్లికి చెందిన కొడవాటి కంటి శేఖర్‌నాయుడు (రాజా)(40), తిరుచానూరు రోడ్‌కు చెందిన నక్క గౌతమ్(37), తిరుపతివాసి రఘు వెంకటేష్ (వెంకీ), (35)లపై నేరం రుజువు కావడంతో ముగ్గురుకు ఐదేళ్ళు కారాగార శిక్ష విధించారు.

## దేవాదాయ శాఖ ఏసి కె.శాంతి సస్పెన్షన్‌పై హైకోర్టు కీలకాదేశాలు

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ (ఏసి) కె.శాంతి తన సుదీర్ఘ సస్పెన్షన్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. తన సస్పెన్షన్‌ను ఎత్తివేసి, తిరిగి విధుల్లోకి తీసుకునేలా ఆదేశాలివ్వాలని ఆమె కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ డి.రమేష్, ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 22 ప్రకారం నిర్ణయం తీసుకోవాలని దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్లను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి కారణం లేకుండా ఒక ఉద్యోగిని ఏడాదికి మించి సస్పెన్షన్‌లో కొనసాగించడం చట్టవిరుద్ధమని పిటిషనర్ తన వాదనలు వినిపించారు. తన సస్పెన్షన్‌ను నిరవధికంగా కొనసాగించాలని కమిషనర్ తీసుకున్న నిర్ణయాన్ని ఆమె సవాల్ చేశారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, 2024 ఫిబ్రవరి 29న సాధారణ పరిపాలన శాఖ జారీ చేసిన జీవో నంబరు 22ను అనుసరించి తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేస్తూ వ్యాజ్యాన్ని పరిష్కరించింది. విశాఖపట్నంలో భూ కుంభకోణాలతోపాటు ఉన్నతాధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై కె.శాంతి గతంలో సస్పెన్షన్‌కు గురైన విషయం తెలిసిందే. తాజా ఉత్తర్వులతో ఆమె సస్పెన్షన్‌పై దేవదాయశాఖ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

## నేర పరిశోధనలో ఫోరెన్సిక్ సైన్స్ నిపుణులు కీలకపాత్ర



నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: శాస్త్రీయ నేర పరిశోధనలో ఫోరెన్సిక్ సైన్స్ నిపుణులు కీలక పాత్ర పోషిస్తున్నారని విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బగ్చీ అన్నారు. మంగళవారం సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో ఏర్పాటు చేసిన క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ అండ్ మూట్ కోర్ట్ కాంపిటీషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు నేరాల తీరు మారిపోయిందన్నారు. సైబర్ నేరాలు, ఆర్థిక నేరాలు రోజురోజుకి పెరిగిపోతున్నాయని పోలీస్ కమిషనర్ ఆందోళన వ్యక్తం చేశారు. నేర నిరూపణకు అవసరమైన సాక్ష్యాలను సేకరించడంలోనూ, వాటిని భద్రపరచడంలోనూ ఫోరెన్సిక్ సైన్స్ నిపుణులు అవసరం ఎంతో ఉందన్నారు. రానున్న కాలంలో ఈ కోర్సు నేర్చుకున్న వారికి మంచి భవిష్యత్ ఉంటుంద న్నారు. ఈ జాతీయ సదస్సును వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మహంతి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. డీన్ ప్రొఫెసర్ రవికుమార్ మాట్లాడుతూ ఫోరెన్సిక్ సైన్స్ విద్యార్థులకు ఎన్నో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగ జోగయ్య, డాక్టర్ ఆశిష్, డాక్టర్ సౌమ్య పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# మండలిలో మాటలయుద్ధం



- రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందంటూ వైసిపి సభ్యులు
- సోము వీర్రాజుపై బొత్స కామెంట్లు, తప్పుపట్టిన మంత్రి లోకేష్
- ఆధారాల్లేకుండా మాట్లొద్దని మంత్రి అనిత హితవు
- వైసిపి పాలనంతా ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడమే: అధికార పక్ష ఎమ్మెల్సీలు

సచివాలయం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: శాసనమండలి 9వ రోజు మంగళవారం ఉదయం 10గంటలకు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అధ్యక్షతన ప్రారంభమైంది. లఘు చర్చలో ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో జంగిల్‌రాజ్ పాలన నడుస్తుందని ఆరోపించారు. వైసిపి నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, ఎపి పోలీసు వెబ్‌సైట్ ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తెచ్చిన దిశ యాప్ పేరు మార్చి ఇప్పుడు యాప్ అద్భుతంగా ఉందంటున్నారన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో శాంతి భద్రతలు క్షీణించాయని, ఫిర్యాదు చేసిన బాధితులపైనే రివర్స్ కేసులు పెడుతున్నారన్నారు. పెద్దిరెడ్డి, మిధున్‌రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలపై ఎన్నికేసుల పెడుతున్నారో లెక్కే తెలియడం లేదన్నారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 2019-24 అరాచక పాలన మరిచిపోలేక ఇప్పుడూ అదే ఉందని వైసిపి సభ్యులు అనుకుంటున్నారన్నారు. జగన్ తన బాబాయ్‌ను వారే చంపి నారాసుర రక్తచరిత్ర అని దుర్మార్గంగా రాశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జీవో నంబర్ 1 తెచ్చి సభలు, సమావేశాలు జరగకుండా అప్రజాస్వామికంగా వైసిపి సర్కారు వ్యవహరించిందన్నారు. అంగళ్ళలో చంద్రబాబుపై రాళ్ళదాడి చేసిందన్నారు. 1000మందిపై 307 సెక్షన్ కింద కేసులు పెట్టి 3నెలల పాటు వేధించి, హింసించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ ఎవరు చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు. 74ఏళ్ళ చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి హింసించి వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో మాస్కు అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను వేధించి మరీ చంపిన ఘటనను ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో నారా లోకేష్ తెచ్చిన రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని కక్షపూరితంగా అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. గతంలో మద్యం తాగితే చనిపోయేవారు... ఇప్పుడు పాలు తాగితే చనిపోతున్నారన్నారు. ప్రభుత్వ దాడులకు భయపడి ప్రజలు ఊళ్ళు వదిలి పారిపోతున్నారని, పల్నాడు జిల్లాలోని గురజాలలో 3వేల మంది ఊళ్ళు వదలి వెళ్లారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తుందన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో చంద్రబాబు ఇంటివద్ద ఉన్న ప్రజావేదికను కూలగొట్టి తమ విధానాన్ని రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యేలా చెప్పారన్నారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరినైనా నామినేషన్ వేయనిచ్చారా అంటూ ప్రశ్నించారు. మీరు అమలుచేసింది బ్లూ బుక్ అనాలా, ఎల్లో బుక్ అనాలా.. ఏ రాజ్యాంగమనాలి అని నిలదీశారు. గత ప్రభుత్వంలో శ్రీరామచంద్రుడి శిరచ్ఛేదనం చేసినప్పుడు నేను వెళ్తే నా ఒళ్ళంతా హూనం చేశారనడంతో సభలో నవ్వులు పూశాయి. ఓ తల్లిని పలకరించేందుకు వెళ్తే వైసిపి సర్కారు నాపై కేసు పెట్టిందని, ఆ కేసు వాయిదాలకు ఇప్పటికీ తిరుగుతున్నా అన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు వ్యాఖ్యలపై విపక్ష నేత బొత్స అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్యాయులు, దురాగతాలకు నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించిన బొత్స అనంతరం సభ నుండి వాకౌట్ చేశారు. బొత్స వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ గత సర్కారు హయాంలో చిలకలూరిపేటలో ప్రధాని సభలో కనీస భద్రత కల్పించలేదని, ప్రధాని మాట్లాడే సమయంలో మైకులు కూడా పనిచేయలేదని, భద్రతా పరంగా అనేక లోపాలున్నాయని కేంద్రం నోటీసు జారీ చేసిందని గుర్తుచేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ముడుపులు చేతులు మారుతున్నాయని వైసిపి సభ్యులు మాట్లాడటం సరైంది కాదని, పెద్దల సభలో ఏదేని ఆధారాలు ఉంటే మాట్లాడాలి. అధారాలు లేకుండా మాట్లాడకూడదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులను చంపి శిరోముండనం చేసిన వారు ఇవాళ సభలో కూర్చున్నారన్నారు. రెడ్ బుక్ చూపించి ప్రజా నమ్మకాన్ని చూరగొని మరీ అత్యధిక స్థానాలు కూటమి ప్రభుత్వం కైవశం చేసుకుందని గుర్తుచేశారు.



## అసెంబ్లీలో దివంగత మాజీ సభ్యులకు నివాళి

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల తొమ్మిదో రోజు మంగళవారం సభా కార్యక్రమాలు ప్రారంభం కాగానే ఇటీవల కన్నుమూసిన మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ రాజకీయ నేతలకు సభ నివాళి అర్పించింది. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాజీ సభ్యుల మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ సభలో సంతాప తీర్మానాలను ప్రవేశపెట్టారు. ప్రజా జీవితంలో వారు అందించిన విశేష సేవలను స్పీకర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పిడతల రాంభూపాల్ రెడ్డి (గిద్దలూరు), ఆసిఫ్ పాషా (విజయవాడ పశ్చిమ), డాక్టర్ గుంటి వెంకటేశ్వర ప్రసాద్ (రైల్వేకోడూరు), మృతి పట్ల స్పీకర్ సంతాపం తెలిపారు. అలాగే, గంటెల సుమన(పాకరాపేట), గుండ అప్పలసూర్యనారాయణ (శ్రీకాకుళం), ఈలి వరలక్ష్మి ్మ (తాడేపల్లిగూడెం), ఎల్లవరం (ప్రస్తుత రంపచోడవరం) మాజీ ఎమ్మెల్యే రత్నాబాయి మృతి పట్ల సభ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ దివంగత నేతలందరూ చట్టసభల ద్వారా ప్రజలకు, రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని స్పీకర్ కొనియాడారు. నేతల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి స్తూ సభలోని సభ్యులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

## లస్కర్ల వ్యవస్థను చక్కదిద్దుతాం

### - మండలిలో మంత్రి నిమ్మల రామానాయుడు

సచివాలయం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: నీటి పారుదల రంగ సమర్థ నిర్వహణకు లస్కర్ల వ్యవస్థ చాలా కీలకమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మండలిలో మంగళవారం సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన ఈ విషయం చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చే నాటికి రాష్ట్రవ్యాప్తంగా 7224 మంది లస్కర్లకు గాను 1517మంది మాత్రమే పని చేస్తున్నారని తెలిపారు. లస్కర్ల పదవీ విరమణ అనంతరం ఆ పోస్టులు ఎప్పటికప్పుడు భర్తీ చేయకపోవడం వల్ల ఖాళీలు ఏర్పడ్డాయన్నారు.
కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ వేంటనే లస్కర్ల వ్యవస్థ ప్రాధాన్యాన్ని గురించి తక్షణ చర్యలు తీసుకున్నామ న్నారు. 2025-26ఏడాదికి ఆఖరి ఎకరం వరకు నీరు అందించాలనే లక్ష్యంతో 1033మంది లస్కర్లను ఔట్‌సోర్సింగ్‌లో తీసుకున్నామని చెప్పారు. గత ప్రభుత్వం లస్కర్ల భర్తీ మాట అటుంచి, వాళ్ళ జీతాలు బకాయిలు కూడా చెల్లించలేదన్నారు. ఆ బకాయిలు రూ.9.16 కోట్లను కూటమి ప్రభుత్వం చెల్లించిందని గుర్తుచేశారు. లస్కర్ల రోజువారి జీతం రూ.350నుంచి రూ.550లకు నేడు కూటమి ప్రభుత్వం పెంచిన విషయం సభా దృష్టికి తీసుకొచ్చారు. గతంలో నీటి తీరువా పన్ను వసూలు చేస్తేనే లస్కర్ల జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు బడ్జెట్‌లో లస్కర్ల జీతాల కొరకు నిధులు కేటాయించామన్నారు. ఈ వ్యవస్థను చక్కదిద్దడంతో పాటు లాకులు షట్టర్లు, మరమ్మత్తులు కూడా చేయడం వల్ల ఫలితాలు బాగుంటాయని చైర్మన్ స్థానం లో ఉన్న మోషేన్ రాజు సూచించగా, ఆ సూచనను కూడా పాటిస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ళలో ఓ అండ్ ఎం పనుల నిమిత్తం రూ.200 కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. అందువలనే ఎక్కడి కక్కడ షట్టర్లు లాకులు తుప్పు పట్టిపో యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ఓఅండ్ ఎం పనుల కోసం రూ.780 కోట్లు మంజూరు చేశామని స్పష్టం చేశారు.

## వైసిపి పాలనలో అన్ని శాఖలకు తాళాలు: మంత్రి అచ్చెన్నాయుడు



విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలోని అన్ని శాఖలకు తాళాలు వేసిన పరిస్థితి నెలకొందని, ముఖ్యంగా పశుసంవర్ధక శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసి అభివృద్ధిని కుంటుపెట్టారని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేలు పశు వైద్యశాలల్లో సౌకర్యాల కొరత, వైద్యుల నియామకాలపై అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వైసిపి హయాంలో పశుసంవర్ధక శాఖలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, రైతులు, పశుపాలకులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కూడా అందించలేని దుస్థితి ఏర్పడిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పశువుల చికిత్సకు అవసరమైన మందులు లేవు, ఆధునిక పరికరాలు లేవు, ఉన్న భవనాలు శిథిలావస్థలో ఉండగా, వాటిని చూసుకునే సిబ్బంది కూడా లేకుండా శాఖను నిరక్ష ్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖ ద్వారా మొత్తం 3176 కేంద్రాలు పనిచేస్తున్నప్పటికీ, గత ప్రభుత్వ నిరక్ష ్యం వల్ల వీటిలో చాలా కేంద్రాలు పేరుకే పరిమితమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. రైతుల విరాళాలతో నిర్మించిన పాత భవనాలను కూడా సంరక్షి ంచలేక, వాటిని శిథిలావస్థకు నెట్టారని అచ్చెన్నాయుడు ఆరోపించారు.

## సునీల్ నాయక్ అరెస్ట్‌లో అనూహ్య పరిణామం

### - నాయక్‌ను ఎపి పోలీసులకు ట్రాన్సిట్ రిమాండ్ ఇవ్వడానికి పాట్నా కోర్టు నిరాకరణ



విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: బీహార్ క్యాడర్ ఐపిఎస్ అధికారి సునీల్ కుమార్ నాయక్ అరెస్ట్ విషయంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఆయనను ఎపి పోలీసులకు ట్రాన్సిట్ రిమాండ్ ఇవ్వడానికి పాట్నా కోర్టు నిరాకరించింది. సరైన పత్రాలు లేకపోవడం, ప్రక్రియలో లోపాలను కారణంగా చూపుతూ ఆయనను విడుదల చేయాలని ఆదేశించింది. 2024లో ఎపిలో దాఖలైన ఓ ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరు ఉండటం ఆయన అరెస్టుకు కారణమైంది. 2005 బ్యాచ్ ఐపిఎస్ అధికారి సునీల్ నాయక్. ఎపిలో ఇంటర్ కేడర్ డెప్యుటేషన్‌పై పనిచేశారు. ప్రస్తుతం ఆయన పాట్నాలో బీహార్ ఫైర్ అండ్ హోం గార్డ్స్ ఐజిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2021లో తనను అరెస్ట్ చేసి, కస్టడీలో హింసించారని, హత్యాయత్నం చేశారని, అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ సభ్యుడు, ఇప్పటి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఆరోపించారు. 2024లో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత వారిపై ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ఐపిసి సెక్షన్ 307 కింద సునీల్ నాయక్ సహా మరికొందరు పోలీసులపై ఎఫ్ఐఆర్ నమోదైంది. అనంతరం సునీల్ నాయక్ తన మాతృ రాష్ట్రానికి తిరిగివెళ్లారు. ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ఆయనను అరెస్ట్ చేయడానికి ఎపి పోలీసులు బీహార్ వెళ్లారు. సోమవారం తెల్లవారుజామున 6 గంటల సమయంలో నాయక్‌ను ఆయన అధికారిక నివాసంలో అదుపులోకి తీసుకున్నారు.
అనంతరం ట్రాన్సిట్ రిమాండ్ కోసం పాట్నా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సునీల్ నాయక్‌ను అరెస్టు చేసిన పద్ధతిపై హోమ్ గార్డ్ సిబ్బంది ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనికి వ్యతిరేకంగా నాయక్ నివాసం వద్ద నిరసన తెలిపారు. పాట్నా ఈస్ట్ సిటీ ఎస్పీ భానుప్రతాప్ సింగ్ తన బృందంతో సంఘటనా స్థలానికి చేరుకుని వారిని సముదాయించారు. కోర్టుకు సమర్పించిన వివరాల ప్రకారం ఈ సంఘటన గురించి పాట్నా పోలీసులకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకపోవడంతో హైకోర్టు దీనిని ప్రక్రియ లోపంగా పరిగణించింది.

## టిప్పర్ లారీ ఢీకొని ఒకరి మృతి

గూడూరు (నెల్లూరు), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: గూడూరు పట్టణంలోని సాధుపేట సెంటర్ నుండి నారాయణ మినీ బైపాస్‌కు పోవు దారిలో రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని టిప్పర్ లారీ ఢీ కొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. గూడూరు ఒకటవ పట్టణ ఎస్.ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు మృతుడు అంబేద్కర్ నగర్‌కి చెందిన మంద శ్రీనివాసులు(31)గా గుర్తించామన్నారు. పనుల నిమిత్తం బయటకు వెళ్లగా టిప్పర్ లారీ ఢీకొనడంతో మృతి చెందాడు. మృతుడు గతంలో మున్సిపాలిటీ శానిటరీ వర్కర్‌గా పనిచేశారు. ప్రస్తుతం పెయింట్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనంతరం మృతదేహాన్ని గూడూరు ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తం కుటుంబసభ్యులకు అప్పగించామన్నారు.

## మార్చి 3న కాణిపాకం ఆలయం మూసివేత

కాణిపాకం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: పాక్షిక కేతు గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయాన్ని మార్చి 3న మూసి వేస్తున్నట్లు ఆలయ ఇఒ కె.పెంచల కిషోర్ తెలిపారు. మార్చి 3న మధ్యాహ్నం 3.20 గంటలకు చంద్ర గ్రహణం సంభవిస్తున్నట్లు తెలిపారు. దీనితో 9 గంటల ముందు ఉదయం 6.20 గంటల నుండి ప్రధాన ఆలయంతోపాటు పరివార ఆలయాలు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, శ్రీమణికంఠేశ్వరాలయం, శ్రీవరదరాజ స్వామి ఆలయంలను మూసివేస్తున్నట్లు తెలిపారు. దర్శనములతో పాటు ఆర్జిత సేవలను పూర్తిగా రద్దు చేసినట్లు తెలిపారు. తిరిగి గ్రహణానంతరం రాత్రి ఆలయాలు తెరచి సంప్రోక్షణ, ఆలయశుద్ధి, పుణ్యాహావాచనం, గ్రహణ శాంతి అభిషేకం కార్యక్రమాలను ఏకాంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 4న ఉదయం నుండి భక్తులకు స్వామివారి దర్శనాలు వుంటుందని ఇఒ పెంచల కిషోర్ తెలిపారు.

## మెడికల్ మాఫియాపై చర్యలేవీ?

సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: సాలూరు పట్టణ ఇంకా రూరల్ ప్రాంతాల్లో అనధికార వైద్య సేవలు నియమ నిబంధనలు దాటుతున్నా, ఆర్ఎంపి ఇంకా పిఎంపి అని చెప్పుకొనే సంచి వైద్యులు, అలాగే మెడికల్ మాఫీయాపై చర్యలు లేకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో మెడికల్ షాపులను తరుచు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు నిర్వహించి కేసులు ఇంకా మెడికల్ స్టోర్స్ సీజ్ చేసిన ఘటనలు చాలా ఉన్నాయి. అలాగే డ్రగ్ సర్టిఫికెట్ లేకపోయినా మెడికల్ స్టోర్స్ రన్ చేయడం ఇంకా పెద్ద విచిత్రం. అంతేకాకుండా రూరల్ ఏజెన్సీలో కాకుండా పట్టణంలో కూడా సంచి వైద్యులకు సూదిమందు, మందుబిల్లలు సప్లై చేయడమే కాకుండా మెడికల్ షాప్ ముసుగులో వైద్యం అందించి అమాయక పేషెంట్స్‌ను టార్గెట్ చేస్తు మెడికల్ మాఫీయ లక్షలు ఆర్జిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే మెడికల్ దందాపై జిల్లా డ్రగ్ నియంత్రణ అధికార యంత్రాంగం కొరడా జులిపించడం లేదని, ప్రస్తుతం అలాంటి తనిఖీలు తగ్గి పోయాయని సర్వత్రా అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాలలో ఆర్ఎంపి అలాగే పిఎంపి అనే సంచి వైద్యులు ప్రతిరోజూ గ్రామాలలో తిరుగుతూ గ్రామస్తులకు ఇంకా గిరిజన రోగులకు చికిత్స పేరుతో మందులు ఇస్తున్నారని పలువురు ఆక్షేపిస్తున్నారు. అలాగే సర్కార్ దవాఖాన పై భరోసా లేక ఇంకా ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లే స్తోమత లేని గ్రామస్తులు, గిరిజనులకు సంచి వైద్యులే పెద్ద డాక్టర్లుగా చెలామణి అవ్వడం చాలా విచారకరం. అందువలన వారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని అధిక సొమ్ము వసూల్ చేస్తున్నా వీరిపై చర్యలు లేకపోవడం గమనార్హం. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మెడికల్ షాపులు ప్రిస్క్రిప్షన్ లేకుండా రోగులకు మెడిసిన్ ఇవ్వడం నేరమని తెలిసినా దందా సాగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు అమాయక రోగులకు అధిక మోతాదు మందులు ఇవ్వడంతో ప్రాణాపాయం కలుగుతుందనే ఆరోపణలు వెలుగుచూస్తున్నాయి. ఇలా పేషెంట్లతో చెలగాటం ఆడుతున్న తప్పిదాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పల్లె ప్రజలు కోరుతున్నారు.
**డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వార్నింగ్:** సాలూరు టౌన్, ఇంకా గ్రామాల్లో ఉన్న మెడికల్ షాపుల్లో ఫార్మాసిస్టులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని, అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెడికల్ స్టోర్స్ నిర్వహించకపోతే మా దృష్టికి తీసుకురావాలని మన్యం జిల్లా ఇన్‌చార్జ్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.యుగంధర్ తెలిపారు. గతంలో టౌన్, రూరల్‌లో కొన్ని మెడికల్ షాపులపై కేసులు నమోదు చేసి యాక్షన్ తీసుకున్నామని క్లారిటీ ఇచ్చారు.

## అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోండి

రామభద్రపురం (విజయనగరం జిల్లా), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితుల గోడును అర్థం చేసుకొని తక్షణమే ఆదుకొని వారికి న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అసోసియేషన్ అండ్ వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

ఇ-టెండర్ ప్రకటన నం.DRM/Works/BZA/07/2026 తేది : 23.02.2026

PUB/2004

భారత రాష్ట్రపతి తరఫున క్రింది సంతకందారుడు టెండర్ ఎదురుగా పేర్కొనబడిన తేదీ మరియు 15.00 గం వరకు క్రింది పనులకు ఇ-టెండర్లు కోరుతున్నారు.

క్ర.నం.: 01, టెండర్ నం.: E-02-CENTRAL-BZA-2026 పని పేరు: SW-I విజయవాడ డివిజన్: GDR-BZA & BZA-VSKP సెక్షన్: దుగ్గిరాల స్టేషన్ యార్డ్ వద్ద PQRS డిపో ప్రతిపాదన & SW-II SSE/P.Way/TEL సెక్షన్‌లో కిమీ: 412-413 మధ్య 5.30 m కంటే తక్కువ ట్రాక్ సెంటర్స్‌తో (UP లేదా DN లైన్) డబుల్ లైన్ ట్రాక్ మరియు సింగిల్ లైన్‌లో ఫార్మేషన్ పెనిట్రేటెడ్ బల్లాస్ట్ యొక్క పొకెట్స్ నుండి నీటి డ్రైనింగ్ అవుట్ కొరకు ఎక్కడ అవసరమైతే బౌల్డర్ డ్రైన్‌లు లేదా ఇసుక ఏర్పాటు, సక్రమ Toe బ్యాంక్ ఏర్పాటుతో నీటి నిల్వ లేకుండా తప్పించటానికి బ్యాంక్ యొక్క Toe దగ్గర ఉన్న పల్లపు ప్రాంతాలను నింపటం, సెన్స్ మరమ్మతు/వెడల్పు చేయటం-TFTR. టెండర్ విలువ (రూ): 2,02,87,141, బయానా (రూ): 2,51,400, పూర్తిచేయు కాలం: 12 (పన్నెండు నెలలు), ముగింపు తేది: 10.03.2026.

క్ర.నం.: 02, టెండర్ నం.: E-04-North-BZA-2026 పని పేరు: BZA డివిజన్: BZA-VSKP సెక్షన్: IRPSM ID: 11.06.32.25.3.55.001, PSC స్లాబ్‌తో Br No. 277 UP, 445 UP, 455 UP, 458 UP and Br. 470 UP ప్రస్తుతం ఉన్న స్టీల్ గర్డర్ యొక్క రిప్లేస్‌మెంట్‌కు ప్రతిపాదన. టెండర్ విలువ (రూ): 5,25,12,043/-, బయానా (రూ): 4,12,600/-, పూర్తిచేయు కాలం: 12 (పన్నెండు నెలలు), ముగింపు తేది: 19.03.2026.

క్ర.నం.: 03, టెండర్ నం.: E-05-North-BZA-2026 పని పేరు: BZA డివిజన్: BZA-VSKP సెక్షన్: IRPSM ID: 11.06.32.25.3.55.015, PSC స్లాబ్‌తో Br No. 608 UP, 608 DN & 702 UP ప్రస్తుతం ఉన్న స్టీల్ గర్డర్ యొక్క రిప్లేస్‌మెంట్‌కు ప్రతిపాదన. టెండర్ విలువ (రూ): 5,80,93,476/-, బయానా (రూ): 4,40,500/, పూర్తిచేయు కాలం: 12 (పన్నెండు నెలలు), ముగింపు తేది: 19.03.2026.

క్ర.నం.: 04, టెండర్ నం.: E-06-North-BZA-2026 పని పేరు: గోదావరి పుష్కరాలు-2027 అన్ని స్టేషన్‌ల వద్ద బుకింగ్ కౌంటర్‌ల కొరకు శాశ్వత & తాత్కాలిక ఏర్పాట్లు, రాజమండ్రి వద్ద PF No.6కు కోచ్ వాటరింగ్ ఏర్పాట్లు, వాషబుల్ యాప్రాన్ (అంబరిల్లా పని ప్రాజెక్ట్ ID: 11.06.53.25.3.55.018, ఆఫ్ 2025-26) కొవ్వూరు, గోదావరి, మరియు రాజమండ్రి స్టేషన్‌ల వద్ద తాత్కాలికంగా ఏర్పాట్లు చేయటం. టెండర్ విలువ (రూ): 9,99,04,938/-, బయానా (రూ): 6,49,500/, పూర్తిచేయు కాలం: 12 (పన్నెండు నెలలు), ముగింపు తేది: 20.03.2026.

క్ర.నం.: 05, టెండర్ నం.: E-07-North-BZA-2026 పని పేరు: గోదావరి పుష్కరాలు-2027 (అంబ్రెల్లా ప్రాజెక్ట్ ID పని : 11.06.53.25.3.55.017 ఆఫ్ 2025-26) కొవ్వూరు, గోదావరి, మరియు రాజమండ్రి స్టేషన్‌ల వద్ద శాశ్వత & తాత్కాలికంగా హోల్డింగ్ ప్రాంతాలకు ఏర్పాట్లు, టాయిలెట్స్, వాటరింగ్ ఏర్పాట్లు. టెండర్ విలువ (రూ): 9,95,54,948/-, బయానా (రూ): 6,47,800/, పూర్తిచేయు కాలం: 12 (పన్నెండు నెలలు), ముగింపు తేది: 20.03.2026.

క్ర.నం.: 06, టెండర్ నం.: E-08-North-BZA-2026 పని పేరు: SWI: గాదావరి పుష్కరాలు-2027: RJY వద్ద PF No.6 కొరకు వాషబుల్ యాప్రాన్, కోచ్ వాటరింగ్ ఏర్పాట్లు, అన్ని స్టేషన్‌ల వద్ద శాశ్వత & తాత్కాలిక బుకింగ్ కౌంటర్‌ల ఏర్పాటు (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ID: 11.06.53.25.3.55.018 of 2025-25) RJY వద్ద PF No.6 కు కోచ్ వాటరింగ్ ఏర్పాట్లు చేయుట. SW II: గాదావరి పుష్కరాలు-2027: కొవ్వూరు, గోదావరి మరియు రాజమండ్రి స్టేషన్‌ల వద్ద శాశ్వత & తాత్కాలిక హోల్డింగ్ ప్రాంతాలకు ఏర్పాట్లు, టాయిలెట్స్ వాటరింగ్ ఏర్పాట్లు (అంబ్రెల్లా 11.06.53.25.3.55.017 of 2025-26) కొవ్వూరు గోదావరి, రాజమండ్రి స్టేషన్‌ల వద్ద వాటరింగ్ ఏర్పాట్లు చేయుట. SW III: రాజమండ్రి స్టేషన్: (అంబ్రెల్లా వర్క్ ప్రాజెక్ట్ ID: 11.06.53.24.3.55.054 of 2024-25) Sr.DEN/North/BZA పరిధి యొక్క ADEN/RJY క్రింద SSE/Works/RJY సెక్షన్‌లో RJY యార్డ్‌లో 610m మరియు 610m యొక్క పొడవుకు PF No.4 & 5పై బల్లాస్ట్ లెస్ ట్రాక్ వేయుట ప్రతిపాదన. PF No.5 కొరకు త్వరిత వాటరింగ్ ఏర్పాట్లు చేయుట. టెండర్ విలువ (రూ): 8,93,41,932/-, బయానా (రూ): 5,96,700/, పూర్తిచేయు కాలం: 12 (పన్నెండు నెలలు), ముగింపు తేది: 20.03.2026.

1. టెండర్ నిబంధనలు/ఇతర వివరాలు పని పేరు యొక్క పూర్తి వివరాలు, పై పనుల యొక్క అటువంటి స్వభావం కలిగి ఉండటం, అర్హతా ప్రమాణాల వగైరాలు వెబ్‌సైట్ వద్ద www.ireps.gov.in పై ప్రచురింపబడిన టెండర్ డాక్యుమెంట్స్‌లో అందుబాటులో ఉన్నాయి.
2. టెండర్ ముగింపు తేదీకి ముందుగానే కాగోరు టెండర్‌దార్లు టెండర్‌కు ఏవైనా మార్పులు/సవరణలు గమనించడానికి వెబ్‌సైట్ www.ireps.gov.in వీక్షించవలసినదిగా సూచించడమైనది.
3. టెండర్ ప్రకటన డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్) S.C. రైల్వే విజయవాడ మరియు ADEN సబ్-డివిజనల్ ఆఫీసులు విజయవాడ డివిజన్ కార్యాలయంలో ఉన్న నోటీస్ బోర్డ్‌పై కూడా టెండర్ ప్రకటన చూడడానికి వీలుగా ప్రదర్శించడమైనది.
4. రైల్వే వారు దానికి ఏ కారణం చెప్పనక్కర్లేకుండానే టెండర్ రద్దుకు హక్కు వారికి రిజర్వ్ అయి ఉన్నది.

డివిజనల్ రైల్వే మేనేజర్, (పనులు), విజయవాడ

టెండర్ ప్రకటన నం.CEE/P/SC-2x25KV-OHR-MBNR-DHNE-2025-26-01 తేది : 16.02.2026

PUB/2003

భారత రాష్ట్రపతి తరఫున చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్) సికింద్రాబాద్ వారు క్రింది పనులకు ఇ-టెండర్ (ఆన్‌లైన్) కోరుతున్నారు.

క్ర.నం.: 01, టెండర్ నం.: 2x25kV-OHE-MBNR-DHNE, తేది: 13.02.2026, పని వివరణ: దక్షిణ మధ్య రైల్వే క్రింద హైదరాబాద్ డివిజన్ సెక్షన్ ధోన్ (DHNE) (మినహా)-మహబూబ్‌నగర్ (MBNR) (మినహా)లో ఫీడర్ మరియు ఎర్తింగ్ పనులతో ఫీడింగ్ సిస్టమ్ AT 2x25kVకు ప్రస్తుతం ఉన్న 1x25kV సిస్టమ్ యొక్క OHE స్థాయి పెంపుదలకు "డిజైన్, సరఫరా, స్థాపన, టెస్టింగ్, మరియు కమిషనింగ్". మొత్తం 184RKM/184TKM". సుమారు విలువ (రూ): 88,43,80,683.65, ఆన్‌లైన్ ద్వారా చెల్లించవలసిన బయానా (రూ): 4571900.00, టెండర్ ఫారం ధర: (రూ): నిల్. పూర్తిచేయు కాలం: 18 నెలలు (పద్దెనిమిది నెలలు), టెండర్ తెరచు ప్రదేశం: సికింద్రాబాద్.

ఇ-టెండర్ (ఆన్‌లైన్) ద్వారా టెండర్ ముగింపు సమయం: 15.00 గం. తేది: 02.04.2026

ఇ-టెండర్ (ఆన్‌లైన్) ద్వారా టెండర్ తెరచు సమయం: 15.30 గం. తేది: 02.04.2026

టెండర్ యొక్క తెరచు తేదీ ఒకవేళ ప్రకటిత సెలవు రోజు అయినట్లయితే, తర్వాత తేదీ వద్ద, నిర్దేశిత సమయం వద్ద మర్నాటి పని రోజున టెండర్లు తెరవబడును.

తదుపరి టెండర్ నిబంధనలు/వివరాలు మరియు టెండర్ దాఖలు కొరకు, దయచేసి మా వెబ్‌సైట్ www.ireps.gov.in వీక్షించండి.

టెండర్ డాక్యుమెంట్స్‌కు సంబంధించిన ఏవైనా మార్పు/సవరణ/చేర్పు అవసరమైనట్లయితే, వాటిని పై వెబ్‌సైట్‌లో ఉంచబడతాయి.

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ప్రాజెక్ట్‌లు/సికింద్రాబాద్

A2543

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://ww.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పోలీస్ విభాగం
టెండర్ ప్రకటన

టెండర్ నం. 11/Commns/SRE/GHs-AP/2025-26, తేది: 23.02.2026

ట్రైనింగ్ డెలివరీ కమ్యూనికేషన్ & క్లాస్‌రూమ్ సపోర్ట్ (TDCCS) కొరకు సరంజామా సరఫరా నిమిత్తం టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూల్ ఫారం మరియు కాంట్రాక్ట్ యొక్క నిబంధనలను ఇ-పోర్టల్ www.tender.apeprocurement.gov.in నుండి 24.02.2026 ఉ.11.00 గం. వద్ద నుండి 10.03.2026 ఉ.10.00 గం. వద్ద వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

సం/- IGP OPS, (గ్రే హౌండ్స్), ఆంధ్రప్రదేశ్

DIPR.No.19179/CL/Advt/1/1/2022-23, తేది: 24.02.2026

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ
పత్రికా ప్రకటన

Eoffice No.11021/28/2026/L8 (c-3150198), తేది. 23-02-2026

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా M/s R.V.Infra and Estates, rep.by its Managing Partner శ్రీ సాగి రఘు వర్మ, విజయనగరం జిల్లా, భోగాపురం మండలం మరియు గ్రామం నందలి సర్వే సంఖ్యలు 54/P, 55/P, 56/P & 58/Pలో ఎకరములు 4.8685 సెంట్లు గల లేఅవుట్ అనుమతి నిమిత్తము దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్‌లైన్ నెం. 1167/0015/LP/VMRDA/2026 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.
కావున పైన తెలిపిన లేఅవుట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగి యున్న యెడల ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 7 రోజులలోపు వి.యం.ఆర్.డి.ఎ. కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియచేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి, సదరు దరఖాస్తు పై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.

సం/- మెట్రోపాలిటన్ కమీషనర్, VMRDA



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
బుధవారం 25, ఫిబ్రవరి 2026


# చందనోత్సవంలో భక్తులకు అసౌకర్యం కలిగించొద్దు






# ప్రాజెక్టు సారథి అమలుకు కార్యాచరణపై సమీక్ష

## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

విశాఖ నగరంలో చేపట్టబోతున్న ప్రాజెక్టు సారథి (సిస్టమేటిక్ ఆగ్మెంటెడ్ రేడియల్ ట్రాఫిక్ అండ్ హూప్ ఇండక్షన్) అమలకు సంబంధించి కార్యాచరణ పై జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో సిటీ ఆపరేషన్ సెంటర్ నందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీతో, టెండర్ నందు పాల్గొన్న బిడ్డరులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విశాఖ నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్కును నియంత్రించేందుకు ప్రాజెక్టు సారథిని అమల్లోనికి తీసుకురావడం జరుగుతున్న నేపథ్యంలో ఐటీఎంఎస్ (ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టం) ను 90 జంక్షన్‌లలో ఏర్పాటు చేసేందుకు, అడాప్టివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టంను 101 జంక్షన్‌లలో సిటీ ఆపరేషన్స్ సెంటర్‌కు అనుసంధానం చేసేందుకు టెండర్లను ఆహ్వానించడం జరిగిందన్నారు. టెండర్లలో ముగ్గురు ఏజెన్సీలు పాల్గొనగా ప్రీ క్వాలిఫికేషన్ కు అర్హులయ్యారన్నారు. తదుపరి టెండర్ ప్రక్రియలకు సంబంధించి మూడు ఏజెన్సీలకు ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ చేసేందుకు మూడు జంక్షన్ లను నిర్వహణకు సూచించడం అయినదన్నారు. ఈ నిర్వహణకు సంబంధించి బిడ్డర్ల తదుపరి దశను మంజూరు చేసేందుకుగాను తదుపరి చర్య కోసం జీవీఎంసీ అదనపు కమిషనర్ ఫైనాన్స్ ఎస్ ఎస్ వర్మ, ప్రధాన ఇంజనీర్ పి వి వి సత్యనారాయణ రాజు, వి ఎం ఆర్ డి ఏ ప్రధాన ఇంజనీరు వినయ్ కుమార్, జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీరు ఏడుకొండలు,అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్, ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ దుర్గారాణి, పబ్లిక్ హెల్త్ పర్యవేక్షక ఇంజనీర్ కామేశ్వరరావు లతో కలిసి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడమైనదన్నారు. ముగ్గురు ఏజెన్సీలు పొందుపరిచిన వివరాలను, సాంకేతిక ప్రదర్శనను సిటీ ఆపరేషన్స్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన కమిటీ నేడు తిలకించడం జరిగిందని కమిషనర్ తెలిపారు. టెండర్లు మంజూరు అనంతరం ప్రాజెక్టు సారథి ద్వారా నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు, వాహనాల రాకపోకలకు వీలుగా ఏ టి సి ఎస్ సిస్టం 101 జంక్షన్ లలో అమలు చేయడం జరుగునన్నారు. ఈ సిస్టం ద్వారా ట్రాఫిక్ రద్దీ కి అనుగుణంగా గ్రీన్ సిగ్నల్ ఆటోమేటిక్గా ఇండికేట్ అవుతుందన్నారు. అలాగే వీఐపీ రాకపోకలప్పుడు ట్రాఫిక్‌నకు అంతరాయం 8వ పేజీలో

# ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ కీర్తి కిరీటం విశాఖ

**శాసనసభ ప్రశ్నోత్తరాల్లో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి -విశాఖ పరిసర ప్రాంత అభివృద్ధికి రూ.8,650 కోట్ల పెట్టుబడులతో 50 ఒప్పందాలు కుదుర్చుకున్నామని స్పష్టం - హబ్ అండ్ స్పోక్ మోడల్‌లో అంతర్జాతీయ స్థాయిగా విశాఖపట్నంను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్న మంత్రి దుర్గేష్**

విశాఖపట్నం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో విశాఖపట్నం ఒక కలికితురాయి అని, దానిని అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అసెంబ్లీలో స్పష్టం చేశారు. విశాఖ పట్నం దక్షిణ ఎమ్మెల్యే సిహెచ్. వంశీ కృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి కందుల దుర్గేష్ సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. నూతన పర్యాటక పాలసీ (2024-29)తో విశాఖను యాంకర్ హబ్‌గా చేస్తూ 'హబ్ అండ్ స్పోక్' మోడల్‌లో సింహాచలం, బౌద్ధ, బీచ్, ఎకో టూరిజం థీమాటిక్ సర్క్యూట్‌లను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఇటీవల జరిగిన సీఐఐ సమ్మిట్ ద్వారా రూ. 8,650 కోట్ల విలువైన 50 ఒప్పందాలు కుదిరాయని, తద్వారా ఒబెరాయ్, తాజ్, మేఫెర్, అట్మాస్ఫియర్ కోర్ వంటి ప్రముఖ హోటల్ సంస్థలు విశాఖకు వస్తున్నాయన్నారు. అదే విధంగా స్టేట్ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ బోర్డులో 16 ప్రాజెక్టులను ప్రభుత్వం 8వ పేజీలో



# 27న ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణం.. ఘనంగా ఏర్పాట్లు

**ఆలయానికి చేరిన స్వామి వారి ఆభరణాలు.. ఆ ఏడుకొండల వాడిని చూసేందుకు సిద్ధమవుతున్న భక్తులు.. ఏర్పాట్లలో నిమగ్నమైన స్వచ్ఛంద సంస్థలు, ఆలయ అధికారులు, కూటమినేతలు..**




# విశాఖను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలి

**దక్షిణ భారతదేశంలో నెంబర్ వన్ టూరిస్ట్ ప్రాంతం విశాఖ -అసెంబ్లీ వేదికగా పలు అంశాలను ప్రస్తావించిన విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ**




(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖ నగరాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని విశాఖ దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. మంగళవారం అసెంబ్లీ వేదికగా పలు అంశాలను ఆయన ప్రస్తావించారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించినందుకు ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం, లోకేష్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. విశాఖలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఉన్న ఒకే ఒక టూరిజం రిసార్ట్స్ పడగొట్టి 30 సంవత్సరాల కలను నెరవేర్చుకోవడానికి జగన్ ఒక ప్యాలెస్ కట్టారన్నారు. ఇప్పుడు ఉన్న ఒకే ఒక ఆ రిసార్టు కూడా మనకు లేకుండా పోయిందన్నారు. విశాఖలో ఎక్కువ పెట్టుబడులు పెట్టే వారికి సబ్సిడీ ఇవ్వాలన్నారు. సుమారు 10 వరకు మెగా ప్రాజెక్టులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. మేగ్లాన్, మేఫేయిర్, ఓబెరాయ్ వంటి సంస్థలు విశాఖ వస్తే అభివృద్ధి జరిగి యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అరకు ముఖ్యమైన పర్యాటక ప్రదేశమన్నారు. విశాఖ నుంచి అరకు వరకు ఉన్న చిన్న రహదారి మార్గాన్ని పెద్దదిగా విస్తరించాలన్నారు. విశాఖలో వున్న ప్రధాన సమస్య సి.ఆర్.జెడ్ జోన్ అని వివరించారు. ఎండాడ నుండి భీమిలి వరకు ఉన్న సి.ఆర్.జెడ్ జోన్ ప్రాంతంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సిఆర్‌జడ్ నిబంధనల వలన చిన్న చిన్న వ్యాపారస్తులు వ్యాపారాలు 8వ పేజీలో

# పసిబిడ్డ కోసం చింతూరులో పరిమళించిన మానవత్వం




# ఒక్కటైన అల్లూరి జిల్లా జేసి శ్రీపూజ, మేఘాలయ జేసి ఆదిత్యవర్మ

**డెహ్రాడూన్ ముస్సోరిలో ఘనంగా యువ ఐఏఎస్‌ల వివాహ మహోత్సవం**

పాడేరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త

పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి, అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ యువ ఐఏఎస్ మేఘాలయ జాయింట్ కలెక్టర్ యువ ఐఏఎస్ ఆదిత్య వర్మ వివాహం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వివాహ సంప్రదాయ పద్ధతిలో మంగళవారం ఘనంగా జరిగింది. ఇద్దరు యువ ఐఏఎస్‌లు ప్రేమించి పెద్దలు అంగీకారంతో ముందుగా విశాఖ పట్నం రిజిస్టర్ కార్యాలయంలో వివాహం చేసుకున్న విషయం పాఠకులకు విదితమే. అయితే యువ ఐఏఎస్ ఇరు 8వ పేజీలో



# మార్చి 7న ప్రధాని మోదీ నక్కపల్లి రాక !

(అనకాపల్లి, ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలో ఐదు గ్రామాలు కలుపుకొని ప్రతిష్టాత్మకంగా నిర్మించబోతున్న ఆర్సిల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కి భూమి పూజ కి సంబంధించి భారత ప్రధాని నరేంద్ర మోడీ మార్చి ఏడో తేదీన నక్కపల్లి కి రానున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది.! భారత ప్రధాని మొట్టమొదటిసారిగా 8వ పేజీలో



## పని చేయటం ఇష్టం లేకపోతే..

# సెలవు పెట్టి వెళ్లిపోండి..

**టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై జిల్లా కలెక్టర్ అసహనం**



విశాఖపట్టణం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

పని చేయటం ఇష్టం లేకపోతే సెలవు పెట్టి వెళ్లిపోండి.. అంతేగానీ ప్రజా సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించబోను అని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులను ఘాటుగా హెచ్చరించారు. గత కొన్ని వారాలుగా పీజీఆర్ఎస్‌లో వస్తున్న వినతులకు సరైన పరిష్కారం చూపటంలో విఫలమవుతున్న పదిమంది అధికారులను సోమవారం కలెక్టరేట్ కు పిలిపించి మాట్లాడారు. రెండేసి సార్లు మెమోలు ఇచ్చినప్పటికీ ఎందుకని పనితీరు మారటం లేదని ప్రశ్నించారు. ప్రజా సమస్యలకు పరిష్కారం చూపటంలో వెనుకబడడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పునరావృతం 8వ పేజీలో

# 'కమిటీ కుర్రోళ్లు' బెస్ట్ డబ్ల్యు హీరోగా -సందీప్ సరోజ్ అవార్డు




# బీజేపీ చీఫ్ మాధవ్ దృష్టికి ఉక్కు సమస్యలు




# ఎకో-సెన్సిటివ్ జోన్ ముసాయిదా జోనల్ బృహత్ ప్రణాళికపై సమావేశం



విశాఖపట్టణం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ అధ్యక్షతన జరిగిన కంబాలకొండ ఎకో-సెన్సిటివ్ జోన్ ముసాయిదా జోనల్ బృహత్ ప్రణాళికపై కీలక భాగస్వాముల సంప్రదింపుల సమావేశంలో మెసర్స్ ఎల్ఈఏ అసోసియేట్స్ సౌత్ ఏసియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన కన్సల్టెంట్లు, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ జారీ చేసిన జ్యూ నోటిఫికేషన్ ప్రకారం సిద్ధం చేసిన ముసాయిదా జోనల్ మాస్టర్ ప్లాన్‌ను సమర్పించి, దానిపై సూచనలు మరియు అభిప్రాయాలను కోరారు. సమావేశంలో వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్ భరత్ మాట్లాడుతూ జ్యూ నోటిఫికేషన్ ప్రకారం మొత్తం 30.51 చదరపు కి.మీ. విస్తీర్ణానికి జోనల్ మాస్టర్ ప్లాన్ రూపకల్పన చేయబడుతోందని, ప్రస్తుత పరిస్థితులు, రహదారుల అనుసంధానత, ప్రతిపాదిత రహదారి నెట్‌వర్క్ వివరాలను బృహత్ ప్రణాళికలో చేర్చాలని సూచించారు. అదేవిధంగా పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను కూడా ప్రణాళికలో చేర్చాలన్నారు. తదుపరి సమావేశంలో ప్రస్తుతం చర్చించిన సవరణలతో కూడిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని డిఎఫ్ఓ అసోసియేట్స్ ప్రతినిధులను ఆదేశించారు. ఐఖీూ రవీంద్ర ధామా, ఎల్ఈఏ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఉండే విధంగా ఎకో-టూరిజం కార్యకలాపాలను ఎకో సెనెట్టివ్ జోన్ పరిధిలో సమగ్రంగా రూపకల్పన చేయాలన్నారు. ఈ సమావేశానికి 8వ పేజీలో

# లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన "గెట్టం"





# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## -జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ నరేందర్ సింగ్



గాజువాక,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త

ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని విశాఖ జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త (డిసిహెచ్ఎస్) డాక్టర్ ఆర్. నరేందర్ సింగ్ వైద్యులకు సూచించారు. తెనాలి నుంచి బదిలీపై వచ్చిన ఆయన, బుధవారం విశాఖ జిల్లా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అగనంపూడి ఏరియా ఆసుపత్రిని సందర్శించి, అన్ని విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి నిరంతరం అభివృద్ధి చెందుతోందని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ గోపికృష్ణ, పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

గాజువాక,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని విశాఖపట్నం కాంటాక్ట్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జె.వి. సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. మల్కాపురం గ్రామ మండలి లో సుక్క సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన మంగళవారం యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ.. వేతనాల పెంపు, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు, సేఫ్టీ యూనిఫాం వంటి సమస్యలపై గత నవంబర్‌లోనే యాజమాన్యానికి, కాంట్రాక్టర్లకు వినతిపత్రం ఇచ్చామన్నారు. కాంట్రాక్టర్లు అంగీకరించినప్పటికీ, కోరమాండల్ యాజమాన్యం మౌనం వహించడం సరికాదన్నారు. సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యంతో చర్చలు జరపాలని సమావేశంలో నిర్ణయించారు. యూనియన్ నాయకులు వి.ఎస్. ప్రకాశ్ రావు, గొందేశి మహాలక్ష్మి, కోలాటి రామ్ శంకర్ పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ దృష్టికి ఉక్కు సమస్యలు



గాజువాక,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త

బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివియన్ మాధవ్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం స్టీల్ ప్లాంట్ పూర్వ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి ముందుగా ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం ఉద్యోగులకు రావలసిన బకాయిల చెల్లింపుల విషయంలో ఉన్న సమస్యలను వివరించారు. అలాగే విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం సహకారంతో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.11,440 కోట్ల నిధులతో ప్లాంట్ పునర్నిర్మాణం జరిగిందని తెలిపారు. పూర్తి స్థాయిలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ ఉక్కు యాజమాన్యంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి, స్టీల్ ప్లాంట్ కార్మిక నాయకులు బూరాడ కామేశ్వరరావు ,సుంకర సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కంచరపాలెంలో సబ్-వే నిర్మించాలి

## -డీఆర్ఎంకు మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ వినతి

గాజువాక,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త



కంచరపాలెం మెట్టు మధ్య మార్గంలో ఉన్న రైల్వే ట్రాక్ కింద సబ్-వే నిర్మించాలని కోరుతూ విశాఖ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ విశాఖ రైల్వే డీఆర్ఎం లలిత్ బెహరాకు విన్నవించారు. మంగళవారం 56వ వార్డు అధ్యక్షుడు ఆదారి శ్రీనివాసరావుతో కలిసి ఆయన డీఆర్ఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. గవర కంచరపాలెం ఆంజనేయస్వామి ఆలయం నుంచి బజార్‌కు వెళ్లే మార్గంలో సబ్-వే లేకపోవడంతో స్థానికులు పడుతున్న ఇబ్బందులను ఆయన వివరించారు. ఈ మార్గంలో సబ్-వే నిర్మాణం చేపట్టాలని కోరుతూ గ్రామ ప్రజలు సంతకాలతో కూడిన విజ్ఞప్తిని మాజీ ఎమ్మెల్యే అందజేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డీఆర్ఎం.. సమస్యను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి పెంటకోట సురేష్, కంచరపాలెం గ్రామ అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షులు మళ్ల బలరాం, ప్రతినిధులు బిశెట్టి నాగరాజు, పిల్ల వెంకట అప్పారావు, పాలంశెట్టి రామ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఎస్-3లో 'ఉక్కు' వెనకడుగు?

## దరఖాస్తులు 700.. ఆమోదం 67 మాత్రమే! ఉత్పత్తి దెబ్బతింటుందనే మేనేజ్‌మెంట్ ఆందోళన

గాజువాక,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త



విశాఖ ఉక్కు కర్మాగారంలో స్వచ్ఛంద పదవీ విరమణ ప్రక్రియ అనూహ్య మలుపు తీసుకుంది. మూడో విడతలో భాగంగా భారీగా సిబ్బందిని తగ్గించుకోవాలని తొలుత భావించిన యాజమాన్యం, ఇప్పుడు ఉత్పత్తి ఎక్కడ ఆగిపోతుందోనన్న భయంతో వెనక్కి తగ్గుతోంది. ఈ విడతలో సుమారు 700 మంది ఉద్యోగులు వీఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకోగా, యాజమాన్యం కేవలం 67 మందికి మాత్రమే గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఇప్పుడు ప్లాంట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో జరిగిన రెండు విడతల్లో (వీఆర్ఎస్-1, వీఆర్ఎస్-2) కలిపి ఇప్పటికే సుమారు 1,590 మంది అనుభవజ్ఞులైన ఉద్యోగులు ప్లాంట్ నుంచి నిష్క్రమించారు. దీనికి తోడు కొత్త నియామకాలు లేకపోవడంతో కీలకమైన విభాగాల్లో సిబ్బంది కొరత తీవ్రమైంది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బందితోనే బ్లాస్ట్ ఫర్నేస్‌లను నడపడం కష్టతరమవుతున్న తరుణంలో, మరో 700 మందిని పంపిస్తే ప్లాంట్ చక్రం ఆగిపోయే ప్రమాదం ఉందని సాంకేతిక నిపుణులు హెచ్చరించినట్లు తెలుస్తోంది. ఒకవైపు వేతనాల చెల్లింపుల్లో జాప్యం, మరోవైపు పెరిగిన పనిభారం వెరసి యువ ఉద్యోగులు సైతం వీఆర్ఎస్ వైపు మొగ్గు చూపారు. అయితే, అడిగిన వారందరికీ అనుమతి ఇస్తే కీలకమైన ఆపరేషన్స్ మరియు మెయింటెనెన్స్ విభాగాల్లో ఖాళీలు ఏర్పడతాయని యాజమాన్యం లెక్కలేస్తోంది.

# సర్క్యులర్ ఎకానమీతో సుస్థిరాభివృద్ధి...

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

రాష్ట్రంలో సర్క్యులర్ ఎకానమీ ద్వారా సుస్థిర అభివృద్ధిని సాధించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, 'చెత్త నుంచి సంపదను సృష్టించడమే ధ్యేయంగా ప్రత్యేక కార్యాచరణతో పని చేస్తున్నామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌ను పర్యావరణ హిత రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు-సీఐఐ ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో "సర్క్యులర్ ఎకానమీ ఽ గ్రీన్ కంపెనీస్" అనే అంశంపై మంగళవారం విశాఖపట్నంలోని గాదిరాజు ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన ఒక్క రోజు కాన్ఫరెన్సు లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సర్క్యులర్ ఎకానమీ భవిష్యత్తులో భారత ఆర్థిక వ్యవస్థకు కీలక స్తంభంగా మారనుందని, 2050 నాటికి దేశంలో సర్క్యులర్ ఎకానమీ విలువ సుమారు 2 ట్రిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశముందని, ఈ రంగం ద్వారా 10 మిలియన్లకు పైగా కొత్త ఉద్యోగాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఆ ఘనత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిదే...

దేశంలోనే తొలిసారిగా సమగ్ర సర్క్యులర్ ఎకానమీ పాలసీ, మార్గదర్శకాలను విడుదల చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానిదేనని పట్టాభి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, సాంకేతికత ఆధారిత పరిపాలన వల్లే ఈ వినూత్న పాలసీ రూపుదిద్దుకుందని చెప్పారు. భవిష్యత్తులో సర్క్యులర్ ఎకానమీ ఒక ప్రధాన ఆర్థిక స్తంభంగా మారుతుందని సీఎం ముందుగానే గుర్తించారని పేర్కొన్నారు. 'స్వర్ణాంధ్ర విజన్ 2047' డాక్యుమెంట్‌లో పేర్కొన్న 10 కీలక సూత్రాల్లో "స్వచ్ఛాంధ్ర" అత్యంత ప్రాధాన్యమైనదని, ప్రజలు ఆరోగ్యంగా (ఆరోగ్యాంధ్ర) ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రభుత్వం విశ్వసిస్తోందని ఉద్ఘాటించారు. రాష్ట్రవ్యాప్తంగా 5 సర్క్యులర్ ఎకానమీ పార్కులను ఏర్పాటు చేయడం ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. అదనంగా, 107 వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తూ, డ్రై వేస్ట్‌ను ప్లాస్టిక్, గ్లాస్, కార్డ్‌బోర్డ్, ఈ-వేస్ట్ తదితర దాదాపు 10 రకాలుగా వర్గీకరించి రీసైక్లింగ్ పరిశ్రమలకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. కూడా అధునిక సాంకేతికతలను వినియోగించి వ్యర్థాల నిర్వహణలో వేగాన్ని పెంచాలని సూచించారు. వ్యాపార నిర్వహణ సౌలభ్యం మెరుగుపరుస్తూ, వ్యర్థాల నిర్వహణ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సమావేశంలో ఆయన అభిప్రాయపడ్డారు. సమావేశంలో భాగంగా సీఐఐ ఆంధ్రప్రదేశ్ చైర్మన్ గన్నమనేని మురళీకృష్ణ, పరిశ్రమల శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎన్. యువరాజ్ (వర్చువల్), సీఐఐ విజయవాడ ఛాప్టర్ పూర్వ చైర్మన్ వి. వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ సర్క్యులర్ ఎకానమీ ప్రాధాన్యత గురించి వివరించారు. దేశ, రాష్ట్ర పురోగతి సాధనలో సర్క్యులర్ ఎకానమీ కీలక భూమిక కానుందని పేర్కొన్నారు.

# పని చేయటం ఇష్టం లేకపోతే..

7వ పేజీ తరువాయి ..

కానీయొద్దని, పునఃపరిశీలన చేసుకొని జాగ్రత్తగా పని చేయాలని, ప్రజల నుంచి అందే వినతులకు సమగ్ర స్థాయిలో, నాణ్యమైన పరిష్కారం చూపాలని హితవు పలికారు.

# 'కమిటీ కుర్రోళ్లు' బెస్ట్ డబ్ల్యు హీరోగా -సందీప్ సరోజ్ అవార్డు

విశాఖపట్నం, ప్రభాతవార్త

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, ఖారవేల ఎడ్యుకేషనల్, కల్చరల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్(విశాఖపట్నం జిల్లా కళింగ కమ్యూనిటీ) అధ్యక్షులు పేడాడ నరసింగరావు చిన్న కుమారుడు సందీప్ సరోజ్ (టాలీవుడ్ హీరో గా కమిటీ కుర్రోళ్లు మూవీతో ఎంట్రీ ఇచ్చాడు) కేరళ వేదికగా కొచ్చిన్ నగరంలో జరుగుతోన్న 70వ సౌత్ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్ వేడుకలో తెలుగు, కన్నడ, తమిళ మలయాళం సినిమాలకు అవార్డులు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా 'కమిటీ కుర్రోళ్లు' బెస్ట్ డెబ్యు హీరోగా -సందీప్ సరోజ్ అవార్డు అందుకున్నాడు. ఈ చిత్రం థియేటర్లో, కమర్షియల్‌గా మంచి విజయాన్ని సాధించింది. ఈ చిత్రం ఇప్పుడు అనేక వేదికలపై అవార్డుల్ని కొల్లగొట్టేస్తోంది. జాతీయ, రాష్ట్ర స్థాయిలో 'కమిటీ కుర్రోళ్లు' మూవీకి మంచి గుర్తింపు లభించింది.

# చందనోత్సవంలో భక్తులకు అసౌకర్యం కలిగించొద్దు

## అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు -అభివృద్ధి పనులు, క్యూ లైన్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

సింహాచలం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

సింహాచలంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చందనోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. మంగళవారం ఆయన ఆలయ ఈవో జె.వెంకటరావుతో కలిసి కొండపై జరుగుతున్న అభివృద్ధి పనులు, క్యూ లైన్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం చందనోత్సవం ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. బారికేడింగ్‌తో సహా అన్ని సివిల్, నిర్మాణ పనులను మార్చి 31లోపు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. సాధారణ భక్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ, సంతృప్తికరంగా దర్శనం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. గతంలో గాలులు, వర్షాల వల్ల ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, క్యూ లైన్ల వెంబడి సాధ్యమైనంత వరకు శాశ్వత షెల్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎలక్ట్రికల్ మరియు ఫైర్ సేఫ్టీ తనిఖీలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సాధారణ భక్తులకు ఉదయం 3 గంటల నుంచి రాత్రి పది, 11 గంటల వరకు దర్శనం కల్పించేలా ప్రణాళిక రూపొందించినట్టు వివరించారు. వీఐపీ/ వీవీఐపీ దర్శనాలకు ఉదయం 3 నుంచి 5 గంటల వరకు ప్రత్యేక టైమ్ స్లాట్లు కేటాయింపునకు మార్గదర్శకాలు రూపొందించాలన్నారు. ఉదయం 5 గంటలలోపు అంతరాలయ దర్శనాలు ముగించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్టు వివరించారు. రూ.300, రూ.1000, రూ.1500 దర్శన క్యూ లైన్లు వేర్వేరు ప్రాంతాల నుంచి ప్రారంభించి, రద్దీ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. భక్తుల రాకపోకల కోసం బస్సుల నిర్వహణ, పికప్, డ్రాప్ పాయింట్లు, పార్కింగ్ ప్రాంతాలపై స్పష్టమైన ప్లాన్ సిద్ధం చేయాలని సూచించారు. సమీక్ష అనంతరం స్వామివారిని కలెక్టర్ దర్శించుకున్నారు వీరికి ఆలయ కార్య నిర్వహణ అధికారి జె వెంకటరావు స్వాగతం పలికి ముందుగా కప్పస్తంభమాలింగనము తదుపరి స్వామి వారి దర్శనము అనంతరము వేద పండితుల వేద ఆశీర్వచనము తదుపరి స్వామివారి ప్రసాదాలని అందజేశారు. వీరితో ఆలయం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సింగం రాధ సహాయకార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు ఇంజనీరింగ్ అధికారులు, టూరిజం అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎకో-సెన్సిటివ్ జోన్ ముసాయిదా జోనల్ బృహత్ ప్రణాళికపై సమావేశం

7వ పేజీ తరువాయి ..

ముఖ్య ప్రణాళికాధికారిణి శిల్పా, ఎస్టేట్ అధికారి దయానిధి, శిరీష, ప్లానింగ్ అధికారులు, ప్లానింగ్ అధికారి ధనుంజయ్, పర్యాటక శాఖ, ఆర్ అండ్ బి శాఖ, వ్యవసాయ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, గనుల శాఖ, జల వనరుల శాఖ, మైన్స్, జియాలజీ తదితర విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్ సాధించిన "గెట్టం"

నక్కపల్లి, ప్రభాతవార్త

గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ వాల్డర్ మండలంలోని చిన్న దొడ్డుగల్లు గ్రామానికి చెందిన లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సాధించారు. ఫోర్ హెచ్ బి పెన్సిల్ తో 6 గంటలు కష్టపడి నాలుగు మీటర్ల ఎత్తు, నాలుగు మీటర్ వెడల్పుతో కూడిన తాజ్ మహల్ ను తయారు చేశాడు. ఈ తయారుచేసిన తాజ్ మహల్ కు లింకా బుక్ ఆఫ్ రికార్డ్ లో చోటు దక్కింది. డాక్టర్ గెట్టం వెంకటేష్ ఈ రికార్డు సాధించడం పట్ల అభినందించారు.

# ప్రాజెక్టు సారథి అమలకు కార్యాచరణపై సమీక్ష

7వ పేజీ తరువాయి ..

లేకుండా గ్రీన్ సిగ్నల్ వచ్చేలాగా సిఓసి ద్వారా ఆపరేషన్ కూడా జరుగుతుందన్నారు. అలాగే ఎ ఐ బేస్డ్ ఐటీఎంఎస్ సిస్టం 90 జంక్షన్లో ఏర్పాటు చేస్తున్నామని , ఏ ఎన్ పి ఆర్ ఽ ఆర్ ఎల్ వి డి కెమెరాల ద్వారా ట్రాఫిక్ వైలేషన్ డిటెక్షన్ చేసి ఆటోమేటిగ్గా ఫైన్ ఇంపోజ్ కు సంబంధించి చలానా జనరేట్ చెంది వాహన యజమానికి అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్ఎస్ వర్మ, ప్రధాన ఇంజనీరు పీవీ సత్యనారాయణ రాజు, వీఎమ్ఆర్డిఏ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, జీవీఎంసీ పరివేక్షక ఇంజనీర్ ఏడుకొండలు, ట్రాఫిక్ సిఐ నరసింహారావు, ఏయూ ప్రొఫెసర్ దుర్గారాణి, కెవిన్ రవి, పాల్గొన్నారు.

# ఒక్కటైన అల్లూరి జిల్లా జేసీ శ్రీపూజ, మేఘాలయ జేసీ ఆదిత్యవర్మ

7వ పేజీ తరువాయి ..

కుటుంబ సభ్యులు అంగీకారంతో ఈ నెల 24న ఉత్తరాఖండ్ రాష్ట్రం డెహ్రాడున్ జిల్లా ముస్సోరి ది సవాయ్ ఫంక్షన్ హాలులో ఘనంగా యువ ఐఏఎస్ వివాహం పెద్దలు సమక్షంలో జరిగింది.యువ ఐఏఎస్ లు జంట ఒక్కటయ్యారు. ఉత్తర ప్రదేశ్ లక్నో వాస్తవ్యులు సంజయ్ కుమార్ వర్మ ఐపిఎస్ డాక్టర్ నీలం రాయ్ ప్రథమ పుత్రుడు మేఘాలయ జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ఆదిత్య వర్మ ఐఏఎస్ పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం కు చెందిన తిరుమాని సత్యనారాయణ,వీరుల వెంకమ్మ కుమార్తె యువ ఐఏఎస్ తిరుమాని శ్రీపూజ ప్రేమించి వివాహం జరుపుకన్నారు.మంగళవారం రాత్రి వివాహం పెద్దలు సమక్షంలో జరగగా రిసెప్షన్ భీమవరం పేద అమిరం నిర్మలాదేవి ఫంక్షన్ హాలులో ఈ నెల 28 న జరగనుంది.యువ ఐఏఎస్ ల ప్రేమ వివాహం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.

# విశాఖను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలి

7వ పేజీ తరువాయి ..

చేసుకోలేకపోతున్నారన్నారు. దళారులు కేసులు వేసి చిన్న వ్యాపారస్తులను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. సిఆర్జెడ్ జోన్ నిబంధనలు జోన్ 3 నుంచి జోన్ 2కి తీసుకురావాలని మంత్రిని సభాపక్షంగా కోరారు. బీచ్ రోడ్ ఆధునీకరణకు ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, మౌళిక సదుపాయాలు సరిగా లేకపోవడం వలన విశాఖ రావలసిన టూరిస్టులు బ్యాంకాక్, గోవా, వియత్నాం వంటి ప్రాంతాలకు వెళ్లిపోతున్నారన్నారు. పర్యాటకంగా బీచ్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టి అద్భుతమైన బీచ్‌లను అభివృద్ధి చేయాలన్నారు. రానున్న రోజుల్లో విశాఖ అద్భుతమైన సిటీగా మారనుందన్నారు. ప్రపంచంలో అన్ని దేశాలు టూరిజంకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. విశాఖలో మౌళిక సదుపాయాలు పెరిగితే టూరిస్టులు విశాఖ వైపు చూస్తారన్నారు. దక్షిణ భారతదేశంలో విశాఖ నెంబర్ వన్ టూరిస్ట్ ప్రదేశంగా ఉందన్నారు. పర్యాటకంగా విశాఖను మరింత అభివృద్ధి చేయాలన్నారు. మన ఆదాయ వనరులు లాంటి పర్యాటకులు వియత్నాం వంటి ఇతర దేశాలకు వెళ్ళిపోతున్నాయన్నారు. ఇతర దేశాలకు వెళ్లిపోతున్న పర్యాటకులను తిరిగి రప్పించేందుకు బీచ్ లో సమయాన్ని పెంచి, పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

# మార్చి 7న ప్రధాని మోదీ నక్కపల్లి రాక !

7వ పేజీ తరువాయి ..

గ్రామీణ ప్రాంతమైన పాయకరావుపేట నియోజక వర్గం నక్కపల్లి మండలానికి రానున్న నేపథ్యంలో ఆయన పర్యటన జయప్రదం చేసేందుకు అన్ని వర్గాలు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఇప్పటికే జిల్లా పోలీస్ అధికారులు, ఇతర అధికారులు నక్కపల్లి మండలంలోని బుచ్చిరాజుపేట ,చందనాడ, అమలాపురం, వేంపాడు, డి ఎల్ పురం ప్రాంతాలను కలుపుకొని ఏ ప్రాంతంలో సభ అనుకూలంగా ఉంటాది.. హెలికాప్టర్స్ ఎక్కడ దిగేందుకు అవకాశాలుంటాయి అనేది ఉన్నత స్థాయి బృందం క్షుణ్ణంగా పరిశీలించి వెళ్లిన విషయం తెలిసినదే. ఇంకా పూర్తిస్థాయి సమాచారం అధికార వర్గాల ద్వారా తెలియజేయాల్సి ఉంది.

# పలువురు ఎస్డీసీలకు బదిలీలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

పలువురు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల(ఎస్డీసీల)కు బదిలీలు చేపడుతూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్(వీసీఐసీ) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా జి.విజయలక్ష్మిని నియామకం చేశారు. సీసీఎల్ఏలో అసిస్టెంట్ సెక్రటరీగా కొనసాగుతున్న డి.పుష్పమణిని విశాఖ పోర్టు ట్రస్ట్ డిప్యూటీ ఎస్టేట్ మేనేజర్‌గా, విశాఖపట్నం హౌసింగ్ పీడీగా కొనసాగుతున్న సిహెచ్ సత్తిబాబును విజయనగరం జిల్లా డీఆర్ఓగా, పదోన్నతి పొందిన గోవింద తడ్డిని విశాఖపట్నం జిల్లా డీపీఎం డీఎంగా నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

# 27న ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణం.. ఘనంగా ఏర్పాట్లు

(నక్కపల్లి, ప్రభాతవార్త )

ప్రముఖ పుణ్యక్షేత్రం ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవాలు ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు ఊహించిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. కళ్యాణానికి ముందు రోజు స్వామివారి ఆభరణాలు విజయనగరం ట్రెజరీ నుంచి తీసుకొచ్చేవారు కానీ ఏడాది రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ప్రత్యేకమైన శ్రద్ధతో ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు స్వామివారిని మరింతగా భక్తులకు చూపించాలనే ఉద్దేశ్యముతో మూడు రోజులకు ముందే స్వామివారి ఆభరణాలు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య మంగళవారం సాయంత్రం ఆలయానికి చేరాయి. ఈ ఏడాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా ఉండేటట్లు అటు ఆలయ అధికారులు, కూటమి నాయకులు, స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు నిరంతరం పర్యవేక్షిస్తూనే ఏర్పాట్లు ల్లో నిమగ్నమ య్యారు. ఉత్తరాంధ్ర భక్తుల ఆరాధ్య దైవం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఉపమాకలో గరుడాద్రి పర్వతంపై అశ్వారూఢుడై స్వామి కొలువై ఉన్నారు. ఈనెల 26 వ తేదీ నుంచి పంచరాత్ర ఆగమన శాస్త్రం ప్రకారం తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు .ప్రత్యేక మాఘ శుద్ధ ఏకాదశి వాడు స్వామివారి వార్షిక కళ్యాణ అంగరంగ వైభవంగా జరగనుంది. 26వ తేదీ ఉదయం అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 27వ తేదీ రాత్రి స్వామి వారి రథోత్సవం ఎదురు సన్నాహ మహోత్సవం అనంతరం స్వామి కళ్యాణం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన కళ్యాణ వేదిక వద్ద కన్నుల వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ప్రత్యేకత స్వామి వారి మాడవీధుల్లో స్థానిక హెట్టిరో సంస్థ సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడంతో రథోత్సవానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోయింది. ధర్మసంస్థాపన చేయడానికే ఉపమాకలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి వెలిశారు. వేంకటాచలం నుంచి ఉపమాక గరుడాద్రి పర్వతానికి అశ్వారూఢుడై వేంచేశారు. ఇక్కడ పలు అస్త్రాలతో అశ్వంపై ఆకాశమార్గంలో వచ్చిన శ్రీ వేంకటేశ్వరస్వామివారు ఇక్కడ వేటకోసం వచ్చారనడంలో అంతరార్థం ఏమిటంటే మనలో ఉన్న చెడు గుణాలను సంహరించడానికేనని భావించాలి. తిరుమల వేంకటాచలంకు ఉన్నవిశిష్ఠత ఉపమాక క్షేత్రానికి ఉంది. ఇక్కడ శ్రీ వేంకటేశ్వరస్వామివారిని దర్శించుకుంటే సకల సౌభాగ్యాలు సిద్ధిస్తాయి అనే నమ్మకం పూర్వీకుల నుంచి వస్తుంది. ఆ విధంగా ఈ వార్షిక కల్యాణోత్సవాలు సందర్భంగా సేవలు ముగిసిన నెల రోజులు పాటు ఈ తీర్థం సాగుతుంది. సన్మార్గంలో జీవించడానికి స్వామి అనుగ్రహిస్తారు అనే నమ్మకం భక్తుల్లో పెద్ద ఎత్తున అనిపిస్తుంది. ఆ నమ్మకం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాలు నెలరోజులపాటు భక్తులు సందడితో ఆలయ ప్రాంగణం గోవింద నామ స్మరణతో మారుమ్రోగుతుంది.

### 27నుంచి స్వామివారి కళ్యాణోత్సవాలు...

వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ ముందుగా ఈనెల 26న గురువారం ఉదయం అంకురార్పణతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. అదేరోజు రాత్రి అశ్వవాహన సేవ నిర్వహిస్తారు. 27న ధ్వజారోహణం, ఎదురు సన్నాహ మహోత్సవం, రథోత్సవం అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవం జరుగుతుంది. మార్చి 1న సదస్యం (పండితసభ) రాత్రి పుణ్యకోటి వాహనసేవ, 2న తోటోత్సవం, రాత్రి ఇత్తడి గజవాహన సేవ, 3న మహాపూర్ణాహుతి చక్రస్నానం (పౌర్ణమి), డోలోత్సవం, రథోత్సవం, 4వ తేదీనుంచి 6వరకు శ్రీ పుష్పయాగోత్సవాలు కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తారు.

### నెలరోజుల పాటు తీర్థం...

కల్యాణోత్సవా ప్రారంభం నుంచి ఉపమాకలో 20రోజులపాటు తీర్థం జరుగుతుంది. స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకించడానికి ఉత్తరాంధ్ర జిల్లా ల భక్తులతో పాటు రాష్ట్రంలో నలుమూలల నుంచి స్వామివారి తీర్థంలో పాల్గొనేందుకు విశేషంగా భక్తులు తరలివస్తారు. తీర్థంలో ముఖ్యంగా మసాలా సామాన్లు, తోపాటు ఇంట్లోకి ఉపయోగపడే గృహపకరణాలు ఎక్కువగా మహిళలు కొలుగోలు చేస్తారు. కల్యాణం సందర్భంగా స్వామివారికి విజయనగరం ట్రెజరీలో భద్రపరచిన నగలను తీసీ ఆలయానికి తీసుకొస్తారు. ఆ విధంగా ఏడాది మూడు రోజులు ముందే ఆలయానికి ఆభరణాలు చేరాయి. కల్యాణానికి ముందు రోజు స్వామి వారికి విశేష అలంకరణ చేస్తారు. ఈ విషేష నగల అలంకరణతో స్వామివారు దర్శనమిచ్చేది కేవలం రెండు, మూడురోజులే కావడంతో స్వామివారిని దర్శించడానికి భక్తులు భారీగా తరలివస్తారు. పౌర్ణమి రోజున స్వామివారికి మండలంలోని రాజయ్యపేట సముద్రతీరంలో చక్రవారీస్నానం చేయిస్తారు. ఈ సందర్భంగా స్వామివారి వెంట వెళ్లడానికి భక్తుల పోటీపడతారు. స్వామివారితోపాటు వేలాదిమంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తారు. కల్యాణోత్సవం రోజునుంచి ఉగాది వరకు ఇక్కడ వెంకన్న సంబరాలు అందరినీ భక్తిపారవశ్యంలో ముంచెత్తుతాయి. స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా రాజ గోపురం ,ఉత్సవమూర్తులను గోపురం, బేడా మండపం, కళ్యాణ మండపం తోపాటు ఆలయంలో ప్రధాన భాగాలు వద్ద విశేష రంగుల అలంకరణతో భక్తులు ఆకట్టుకునే విధంగా అలంకరించారు. ఇదే కాకుండా కల్యాణోత్సవాల సందర్భంగా నక్కపల్లి జాతీయ రహదారి మొదలుకొని అటు భక్తులు వచ్చే రెండో మార్గం మనబాలవాణి పాలెం రహదారి మార్గం తో పాటు ఆలయ ప్రాంతం అంతా కన్నులు వైభవంగా విద్యుత్ దీపాలంకరణ చేశారు. పుష్కరిణి తో పాటు అన్ని ప్రాంతాల్లో అందమైన రంగుల అలంకరణ చూడ ముచ్చటగా కనిపిస్తుంది. స్వామివారి కల్యాణం తిలకించేందుకు వీలుగా ఈ ఏడాది పెద్ద ఎత్తున భక్తులు వస్తారని ఉద్దేశంతో ప్రత్యేకమైన పందిరి ఏర్పాట్లు తో పాటు ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రత్యేక క్యూ కాంప్లెక్స్ తో పాటు ఉచిత దర్శనాలు కూడా ఏర్పాటు చేశారు. కళ్యాణం రోజు వచ్చే వేలాది మంది భక్తులు దగ్గరలో ఉన్న పుష్కరిణిలో స్నానమాచరించి స్వామివారిని దర్శించుకుంటారు. పుష్కరిణి వద్ద మహిళల కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేశారు. వచ్చే వేలాది మంది భక్తుల కోసం ఆలయ ప్రాంగణం పక్కనే అన్నదాన కార్యక్రమం కళ్యాణం రోజు ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం తో పాటు త్రాగునీటి వసతి మజ్జిగ పంపిణీ ఇతర సేవా కార్యక్రమాల కోసం స్వచ్ఛంద సంస్థలు, కూటమి నాయకులు, ఔషధ పరిశ్రమ ఉద్యోగులు సిద్ధమవుతున్నారు. భారీ పోలీసు బందోబస్తు డి.ఎస్.పి శ్రీనివాస్.. ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవంలో భాగంగా ఎటువంటి అవాంఛనీయమైన సంఘటన జరగకుండా ఉండేటట్లు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ ముందు నుంచే బందోబస్తు ఏర్పాట్లను రథ ఉత్సవం జరిగే ప్రాంతాలను సిఐ జూరెడ్డి మురళితో కలిసి పర్యవేక్షించారు. ఈ ఏడాది కల్యాణోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు వస్తారని అంచనాలతో బందోబస్తు భారీగా ఏర్పాటు చేశామని సీఐ జూరెడ్డి మురళి చెప్పారు. సిఐలు, ఎస్సైలు, ఏఎస్ఐలు ,హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబులు, హోంగార్డులు, మహిళా పోలీసులు 350 మంది వరకు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. ఇదే కాకుండా బంధుర సరస్సు వద్ద గజ ఈతగాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ కీర్తి కిరీటం విశాఖ

7వ పేజీ తరువాయి ..

ఆమోదించిందన్నారు.. తద్వారా విశాఖలో 2858 రూమ్ ల ఏర్పాటుకు రూ.4098 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీమ్ కింద సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి రూ. 54.04 కోట్లు, స్వదేశీ దర్శన్ 2.0 కింద బొర్రా గుహల అభివృద్ధికి రూ. 28.87 కోట్లు కేటాయించి పనులు వేగవంతం చేశామన్నారు. రుషికొండ, తిమ్మాపురం, సాగర్ నగర్ బీచ్, భీమిలి దగ్గర గోస్తనీ బ్యాక్ వాటర్స్ తదితర ప్రాంతాల్లో స్కూబా డైవింగ్, పారా మోటరింగ్ వంటి 10 రకాల జలక్రీడలు ప్రారంభమయ్యాయన్నారు. 6 నెలల్లో 25 కంటే ఎక్కువ కార్యకలాపాలు ఇప్పటికే ప్రారంభించడం జరిగిందన్నారు.విశాఖలో ప్రభుత్వం, ట్రావెల్ మార్ట్ తో కలిసి సమీపంలోని తొట్ల కొండ, బావికొండ లను కలుపుతూ బౌద్ధ సర్క్యూట్ ఏర్పాటు చేయాలని ప్లాన్ చేస్తోందన్నారు. విశాఖ-భువనేశ్వర్- కోల్ కత్తా, విశాఖపట్నం- చెన్నై-ట్యూటికోరన్ ను సీ క్రూజ్ సర్క్యూట్ గా ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేశామన్నారు. విశాఖ-అరకు సీ ప్లేన్, హెలీ టూరిజం, విశాఖ-చెన్నై-పుదచ్చేరి క్రూజ్ సర్వీసులను బలోపేతం చేస్తున్నామన్నారు. హైదరాబాద్ - విశాఖపట్నం మధ్యలో క్యారవాన్ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఈ మధ్య కాలంలో క్యారవాన్ పాలసీని కూడా తెచ్చామన్నారు. తద్వారా అన్ని ప్రాంతాల్లో క్యారవాన్ పార్క్ లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. అదే విధంగా ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో విశాఖ నుండి భీమిలీకి మధ్య ఉన్న సందర్శక ప్రాంతాలన్నీ పర్యాటకుడు సందర్శించేలా ప్రారంభించబడిన హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సుల ద్వారా సత్ఫలితాలొస్తున్నాయన్నారు. భారత్ మండపం తరహాలో ఏపీలో ఆంధ్రా మండపాన్ని అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబునాయుడు ఆలోచనలకు అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. తద్వారా విశాఖలోని బీచ్ లను అభివృద్ధి చేయాలని, విశాఖలోని ఎకనమిక్ రీజియన్ క్రింద ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం ఈ రంగానికి ఊతమిచ్చినట్లైందన్నారు. తద్వారా స్థానికులకు ఉపాధి కల్పించేలా హోమ్ స్టే పాలసీ, బ్రెడ్ అండ్ బ్రేక్ ఫాస్ట్ విధానం తీసుకొచ్చి 490 హోమ్ స్టేలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, వెలగపూడి రామకృష్ణబాబు కోరిన విధంగా బీచ్ రోడ్డులో నిర్మాణాలకు ఆటంకంగా ఉన్న సీఆర్ జెడ్ జోన్ 3 నుండి జోన్ 2కి మార్చే అంశాన్ని అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.'సీఆర్ జెడ్ 19' అమల్లోకి వస్తే పర్యాటక ప్రాజెక్టుల నిర్మాణాలకు ఉన్న అడ్డంకులు తొలగిపోతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆ దిశగా తమ ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సభలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, పర్యాటకులు విదేశాలకు వెళ్లకుండా విశాఖలోనే అంతర్జాతీయ స్థాయి ఎంటర్ టైన్ మెంట్ హబ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2019-24 కాలంలో కుదేలైన పర్యాటక రంగాన్ని మళ్లీ పట్టాలెక్కించామని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఈ క్రమంలో విశాఖపట్నం, అమరావతి, తిరుపతిలను మూడు హబ్ లుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. రాష్ట్ర పర్యాటక రంగానికి తాము చేస్తున్న కృషి, ప్రయత్నాలు సత్ఫలితాలిస్తున్నాయన్నారు. రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లో మరిన్ని పర్యాటక కార్యక్రమాలు చేపట్టి పర్యాటకాభివృద్ధి చేస్తామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.

# బీజేపీ చీఫ్ మాధవ్ దృష్టికి ఉక్కు సమస్యలు

విశాఖపట్నం- ప్రభాతవార్త

బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పివియన్ మాధవ్‌ను ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం స్టీల్ ప్లాంట్ పూర్వ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి ముందుగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఉక్కు కర్మాగారం అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయంలో ఆయన చేసిన కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉద్యోగులకు రావలసిన బకాయిల చెల్లింపుల విషయంలో ఉన్న సమస్యలను వివరించారు. అలాగే విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం సహకారంతో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.11,440 కోట్ల నిధులతో ప్లాంట్ పునర్నిర్మాణం జరిగిందని తెలిపారు. పూర్తి స్థాయిలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే విధంగా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ ఉక్కు యాజమాన్యంతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి, స్టీల్ ప్లాంట్ కార్మిక నాయకులు బూరాడ కామేశ్వరరావు ,సుంకర సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# హెల్మెట్ ధారణే ప్రాణాలకు కవచం

## ఏయూ ఉద్యోగుల 'హెల్మెట్ ఫర్ లైఫ్' బైక్ ర్యాలీకి సీపీ శంఖబ్రత బాగ్చి శ్రీకారం- 'నో హెల్మెట్-నో ఫ్యూయల్' కఠిన అమలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చిబ్ స్పష్టం చేశారు. హెల్మెట్ ధారణే ప్రాణ రక్షణకు ప్రధాన ఆధారం అని పేర్కొన్నారు. నగర ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించేందుకు ఆంధ్ర యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'హెల్మెట్ ఫర్ లైఫ్' బైక్ ర్యాలీని మంగళవారం ఆయన ప్రారంభించారు.ఏయూ పరిపాలనా భవనం నుంచి ప్రారంభమైన ర్యాలీ సిరిపురం కూడలి, ఆల్ ఇండియా రేడియో, ఆర్.కె.బీచ్ మార్గంగా ఏయూ కన్వెన్షన్ సెంటర్ వరకు సాగింది. విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని హెల్మెట్ ధారణపై ప్రజలకు సందేశం అందించారు.ర్యాలీ అనంతరం సీపీ మాట్లాడుతూ హెల్మెట్ వాడకం ద్వారా తలకు గాయాలయ్యే ప్రమాదాన్ని 88 శాతం వరకు తగ్గించవచ్చని తెలిపారు. హెల్మెట్ ధారణ వల్ల మరణాలు 40 శాతం వరకు తగ్గుతాయని పేర్కొన్నారు. వాహనం నడిపేవారు మాత్రమే కాకుండా వెనుక కూర్చునే వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాల అమలులో భాగంగా 'నో హెల్మెట్--నో ఫ్యూయల్' విధానాన్ని కఠినంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించి నిబంధనలు పాటించాలని కోరారు. నాణ్యమైన హెల్మెట్ సరిగా ధరించడం అత్యంత ముఖ్యమని వివరించారు. "హెల్మెట్ ధరించండి... సురక్షిత ప్రయాణం కొనసాగించండి" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఏయూ వీసీ ఆచార్య జి.పి. రాజశేఖర్ మాట్లాడుతూ 'హెల్మెట్ ఫర్ ఆల్--సేవ్ లైఫ్' నినాదంతో విద్యార్థులు, ఉద్యోగుల భాగస్వామ్యంతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నామని తెలిపారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సమాజాన్ని అనుసంధానం చేసే పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ప్రిన్సిపాల్స్ ఆచార్య జాలాది రవి, కె.సీతామాణిక్యం, డి.నగరాజ కుమారి, జి.గిరిజ శంకర్, విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య ఎస్.హరనాథ్, ఇతర డీన్లు, అధికారులు, అధ్యాపకులు, ఉద్యోగులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మురళీనగర్ జాతీయ రహదారిపై విషాదం

## బస్సు ఢీకొని మాజీ నేవీ ఉద్యోగి మృతి -ఎయిర్‌పోర్ట్ పోలీసులు దర్యాప్తు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



మురళీనగర్ జాతీయ రహదారిపై మోటార్ సైకిల్ పై వెళ్తున్న మాజీ సైనిక ఉద్యోగిని బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... షీలానగర్ ప్రాంతానికి చెందిన పైలపు నాయుడు నేవీలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందారు.మంగళవారం ఉదయం నగరంలోని మురళీనగర్ జాతీయ రహదారిపై బైక్‌పై ప్రయాణిస్తుండగా విశాఖపట్నం నుంచి రాజమండ్రి వైపు వెళు_న్న ఓ ప్రైవేట్ బస్సు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నాయుడు తీవ్రంగా గాయపడి సంఘటనా స్థలంలోనే మృతిచెందారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్) మార్చురీకి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.ప్రమాద వార్తతో కుటుంబ సభ్యులు, స్థానికులు విషాదంలో మునిగిపోయారు.

# యువకుడు అదృశ్యం

## ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాని క్రేన్ ఆపరేటర్ - తల్లి ఫిర్యాదు... మిస్సింగ్ కేసు నమోదు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఆలయానికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యం అయ్యాడు. దీంతో యువకుని తల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చాకలిగడ్డ దయానందనగర్‌కు చెందిన కే.సాయి వినయ్ (24) క్రేన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. 23న ఆలయానికి వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి బయలుదేరిన ఆయన రాత్రి అయినా తిరిగి ఇంటికి చేరలేదు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధువులు, పరిచయస్తుల ఇళ్ల వద్దతో పాటు సమీప ప్రాం తాల్లో వెతికినా ఎలాంటి సమాచారం లభించలేదు.దీంతో యువకుడి తల్లి కనక సుధా స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీఐ కె.రవికుమార్ పర్యవేక్షణలో కంచరపాలెం హెడ్ కానిస్టేబుల్ నాగమణి కేసును విచారిస్తున్నారు. యువకుడి ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# నేడు 50 వేల కేజీల మత్తు పదార్థాల నిర్వీర్య కార్యక్రమం

## ఐదు జిల్లాల్లో పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి ధ్వంసంకు సిద్ధం -పరవాడలో కార్యక్రమం...పాల్గొన్న ఐజీలు, ఎస్పీ

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖపట్నం రేంజ్ పరిధిలోని ఐదు జిల్లాల్లో వివిధ కేసుల్లో పట్టుబడిన సుమారు 50 వేల కేజీలకు పైగా గంజాయిని నేడు ధ్వంసం చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ డీజీపీ ఆదేశాల మేరకు, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం ఈ కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహిస్తోంది.పరవాడ మండలం జవహర్‌లాల్ నెహ్రూ ఫార్మా సిటీలోని కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ (రాంకీ) ప్రాంగణంలో నేటి ఉదయం 10 గంటలకు గంజాయి ,ఇతర మత్తు పదార్థాలను నిర్వీర్యం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి రవిప్రకాష్ (ఐజీ, ఈగల్), గోపీనాథ్ జట్టి(ఐజీపీ, విశాఖపట్నం రేంజ్), తుహిన్ సిన్హా (ఎస్పీ, అనకాపల్లి జిల్లా)తో పాటు పలువురు సీనియర్ పోలీస్ అధికారులు హాజరుకానున్నారు.మాదకద్రవ్య రహిత సమాజం లక్ష్యంగా పోలీసులు చేపట్టిన ఈ చర్యకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని అధికారులు తెలిపారు. భారీ ఎత్తున స్వాధీనం చేసుకున్న గంజాయిని చట్టబద్ధ ప్రక్రియ అనంతరం ధ్వంసం చేస్తున్నట్లు వెల్లడించారు.

# డ్రగ్స్, గంజాయి వద్దు - ఆరోగ్యం, జీవితం ముద్దు" నినాదంతో కార్యక్రమం

## - పెందుర్తిలో మత్తు పదార్థాల నివారణ అవగాహన -యువత, విద్యార్థులను సన్మార్గంలో నడిపించేందుకు పోలీసులు చైతన్యం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ నేతృత్వంలో, పోలీస్ స్టేషన్ పరిధిలోని రైతు బజార్ సమీపంలో మంగళవారం అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య సభ్యులు, స్థానిక ప్రజలు, వ్యాపారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడితే వారి భవిష్యత్తు నాశనమవుతుందని, తల్లిదండ్రులు తీవ్ర మానసిక కష్టానికి గురవుతున్నారని హెచ్చరించారు. మత్తు పదార్థాల వల్ల ప్రజారోగ్యం దెబ్బతిని కాలనీలు, విద్యాసంస్థలు అశాంతికి కేంద్రాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. అక్రమ వ్యాపారాల కోసం డ్రగ్స్, గంజాయి మాఫియా యువత జీవితాలను బలితీసోందని వారు పేర్కొన్నారు. పోలీసులు, యువత ఆరోగ్యకరమైన జీవితం గడపాలని, విద్యాసంస్థలు, నివాస ప్రాంతాలు ప్రశాంతంగా ఉండాలని, మత్తు పదార్థాలను పూర్తిగా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. గంజాయి కలిగి ఉండటం, రవాణా చేయడం, విక్రయించడం లేదా సేవించడం వంటి చర్యలపై కఠినంగా శిక్షలు, ఆరోగ్య మరియు సామాజిక దుష్పరిణామాలను ఉదాహరణలతో వివరించారు. పెందుర్తి పోలీస్ స్టేషన్, మత్తు పదార్థాల సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చింది. ప్రజల్లో మత్తు పదార్థాల నిర్మూలనపై చైతన్యం పెంపొందించి, యువతను సన్మార్గంలో నడిపించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతించి, పోలీస్ శాఖ చర్యలకు పూర్తి సహకారం అందించామని తెలిపారు.

# విజయం దిశగా ప్రశిక్షణ తరగతులు

గాజువాక,ఫిబ్రవరి 24,(ప్రభాతవార్త



నగరంలోని ప్రేమసమాజం మందిరంలో బుధవారం భాజపా జిల్లా స్థాయి 'పండిత్ దీనదయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్' కార్యశాల జరిగింది. జిల్లా అధ్యక్షుడు పరశురాంరాజు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో గాజువాక నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు (కేఎన్ఆర్) పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు శిక్షణ అవసరమని, మార్చి 7 నుంచి ఏప్రిల్ 14 వరకు మండల స్థాయి తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దీనకొండ కృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శి సూకర్రాజు, మహిళా మోర్చా నేతలు రోహిణి, వర్రి లలిత తదితరులు పాల్గొన్నారు.

# పొడుగుపాలెంలో ఎల్లమ్మ తీర్థ మహోత్సవం

ఆనందపురం, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త):



ఆనందపురం పంచాయితి పొడుగుపాలెం గ్రామంలో మంగళవారం ఎల్లమ్మ తీర్థ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

# జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలకు రోల్ మోడల్‌గా యువత

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్, చైర్మన్ ఆదేశాల ప్రకారం ఈ ఏడాది జిల్లాలో 31 క్రీడాంశాలలో శాప్ లీగ్స్ నిర్వహించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఫిబ్రవరి నెలలో చదరంగం, సైక్లింగ్ లో జిల్లా స్థాయి పోటీలు విజయవంతంగా పూర్తయ్యాయి.ఈ సందర్భంగా, ఏపీటీడబ్ల్యూఆర్ఈఐఎస్ (బి) స్కూల్, మారికవలసా స్కూల్ రోడ్‌లో జూనియర్ అండర్-18 కేటగిరీలలో బాలురు, బాలికల పోటీలను మంగళవారం నిర్వహించారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 28 నుండి మార్చి 1 వరకు విజయవాడలో జరగబోయే రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు వెళ్లారని క్రీడా సంస్థ అధికారులు తెలిపారు. ఈ పోటీలను ఏపీ టీ డబ్ల్యూ ఆర్ ఎస్(బి) స్కూల్ ప్రిన్సిపాల్ ఎల్. శివప్రసాద్ ఘనంగా ప్రారంభించారు. చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొన్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. క్రీడలతో పాటు విద్యలోనూ ప్రతిభ కనబరచాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఎం.వి. సత్యనారాయణ, సెక్రటరీ, డిస్ట్రిక్ట్ సైక్లింగ్ అసోసియేషన్, ఫిజికల్ డైరెక్టర్లు, ఇతర సభ్యులు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ శిక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి జూన్ గ్యాలియట్ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

### యు-18 కేటగిరీ(ఫలితాలు)

1వ స్థానం: వనుము దీవన్ దీక్షిత్ (బాలురు), ప్రసాది తనుజ (బాలికలు),2వ స్థానం: కొరుకొండ మౌర్య (బాలురు), ఇమంది పూజిత (బాలికలు),3వ స్థానం: షేక్ మెహబూబ్ బాషా (బాలురు), దరపు రమ్య (బాలికలు),4వ స్థానం: సొండి అభిలాష్ (బాలురు),5వ స్థానం: పున్నా జగదీశ్ (బాలురు),6వ స్థానం: పాలిసెట్టి ధృవ్ రాజ్ (బాలురు),7వ స్థానం: మామిడి అస్వంత్ (బాలురు), 8వ స్థానం: బథినా కిరణ్ కుమార్ (బాలురు)

# దివ్యాంగుడికి "మానవత"అండ

## -దివ్యాంగుడికి చక్రాల కుర్చీ వితరణ

గాజువాక,ఫిబ్రవరి 24,(ప్రభాతవార్త



మండలంలోని దివ్యాంగులకు అండగా నిలవడం లో 'మానవత' స్వచ్ఛంద సంస్థ ముందుంటుందని ఉమ్మడి విశాఖ జిల్లా మానవత అధ్యక్షుడు దీనకొండ కృష్ణంరాజు పేర్కొన్నారు. బుధవారం గాజువాక యూనిట్ నెలవారీ సేవా కార్యక్రమాల్లో భాగంగా, సంస్థ వ్యవస్థాపకులు ఎన్.రామచంద్రారెడ్డి ఆశీస్సుల మేరకు వాండ్రంగి అభిరామ్ అనే దివ్యాంగ బాలుడికి చక్రాల కుర్చీ (వీల్ చైర్) పంపిణీ చేశారు. బాలుడి తల్లిదండ్రులు గోపి, ప్రమీల సమక్షంలో ఈ వితరణ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన క్షత్రియ రాష్ట్ర అధ్యక్షుడు అక్కయపాలెం రాజా మాట్లాడుతూ.. మానవత సంస్థ చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమన్నారు. మరో అతిథి మానాపురం గోరేశంకర్ మాట్లాడుతూ.. 'మేము సైతం' నినాదంతో సంస్థలో సభ్యులను చేర్చించి సేవా కార్యక్రమాలను మరింత విస్తరం చేస్తామని భరోసా ఇచ్చారు. కృష్ణంరాజు మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 990 పార్థివ దేహాలకు శాంతిరథం ద్వారా అంతిమయాత్ర సేవలు, 280 ఫ్రీజర్ సేవలు అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గాజువాక యూనిట్ అధ్యక్షుడు బలివాడ సత్యారావు, కార్యదర్శి గుండెడ్డి లక్ష్మి, ప్రతినిధులు ఎం.వి.సుబ్బారావు, డి.వి.ప్రసాద్ రావు, తోకల రవిశేఖర్, పద్మావతి, పావని, గణపతిశర్మ, బుచ్చిరాజు, సంతోష్, బాల్టి, శివరామరాజు, జి.వి.కె.రాజు తదితరులు పాల్గొన్నారు..

# ఆంధ్ర-ఒడిశా సరిహద్దుల్లో "ఆపరేషన్ సంయుక్త"

## గంజాయి రవాణా మార్గాలు, నిల్వ కేంద్రాలపై ఇంటెలిజెన్స్ షేరింగ్ -సరిహద్దు జిల్లాల లైజన్ అధికారులు, వాట్సాప్/ సెక్యూర్ కమ్యూనికేషన్ గ్రూపులు ఏర్పాటు -ఇరు రాష్ట్రాల సంయుక్త బాధ్యతతో గంజాయి నియంత్రణ -జీరో కల్టివేషన్ చారిత్రాత్మక విజయశీ -976 కేసులు నమోదు, 2,405 మంది అరెస్ట్, 55,345 కేజీ గంజాయి, 56 కేజీ హాషీష్ ఆయిల్ స్వాధీనం - 129 గ్యాంగ్ సభ్యులను అరెస్ట్, 447 అంతర్రాష్ట్ర నెట్వర్క్ ఛేదన -345 డైనమిక్, 26 స్టాటిక్ చెక్‌పోస్ట్‌లలో 1,485 మంది అరెస్ట్, 57,000 కేజీ గంజాయి స్వాధీనం -33 డ్రోన్ల ద్వారా 129 హాట్‌స్పాట్ల గుర్తింపు, 111 మంది అరెస్ట్ -విశాఖపట్నం రేంజ్ ఐజీపీ గోపీనాథ్ జట్టి -ఆంధ్ర-ఒడిశా అంతర్రాష్ట్ర గంజాయి నివారణపై సమన్వయ సమావేశం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖపట్నం రేంజ్ ఐజీపీ గోపీనాథ్ జట్టి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్-ఒడిశా రాష్ట్రాల పోలీసులు మంగళవారం నిర్వహించిన అంతర్రాష్ట్ర వీడియో కాన్ఫరెన్స్ విజయవంతంగా జరిగింది. ఈ సమావేశంలో గంజాయి అక్రమ సాగు నిర్మూలన, భవిష్యత్తు ప్రణాళికలపై సమగ్ర చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఐజీ గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ జీరో కల్టివేషన్ లక్ష్యాన్ని సాధించడానికి చేపట్టిన చర్యలు కొనసాగుతాయన్నారు. ఇరు రాష్ట్రాల సమన్వయంతో గంజాయి అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలిస్తామన్నారు. ఐజి ఇంకా ఏమన్నారంటే..

### జీరో కల్టివేషన్ సాధన

జులై 2024లో లక్ష్యంగా పెట్టిన జీరో కల్టివేషన్ ను జనవరి 2026 నాటికి విజయవంతంగా సాధించా అన్నారు. ఏఎస్ఆర్ జిల్లాలో గంజాయి సాగు 7,515 ఎకరాల నుండి 93.01 ఎకరాలకు తగ్గించడమైందన్నారు. 39,500 ఎకరాల రైతులకు ప్రత్యామ్నాయ పంటలు పంపిణీ; 1 కోటి 59 లక్షల మొక్కలు, 37,678 క్వింటాల విత్తనాలను పంపిణీ చేసినట్లు తెలిపారు..

### యువత శిక్షణ, అవకాశాలు

415 గిరిజన యువతలకు ఉద్యోగ అవకాశాలు, 360 మందికి సిఐఎంఎస్ శిక్షణ, 80 మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.. ఎన్డిపిఎస్, ఎన్ఎసిఐఎన్ శిక్షణలతో 182 అధికారులు నైపుణ్యం పెంపొందించారన్నారు.

### చర్యలు .. ఫలితాలు

976 గంజాయి కేసులు నమోదు చేసి 2,405 మంది అరెస్ట్ చేసినట్లు తెలిపారు. కాగా 55,345 కేజీ గంజాయి, 56 కేజీ హాషీష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నామన్నారు..అలాగే 129 గ్యాంగ్ సభ్యులను అరెస్ట్ చేసి,447 అంతర్రాష్ట్ర నెట్వర్క్ సభ్యులను ఛేదించామన్నారు. అలాగే 345 డైనమిక్, 26 స్టాటిక్ చెక్‌పోస్ట్‌లలో 1,485 మంది అరెస్ట్, 57,000 కేజీ గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు..33 డ్రోన్ల ద్వారా 129 హాట్‌స్పాట్ల గుర్తింపు, 111 మంది అరెస్ట్ చేసామని అన్నారు..

### అవగాహనా కార్యక్రమాలు

22,050 అవగాహనా కార్యక్రమాలు నిర్వహించగా వీటికి 12,72,357 మంది ప్రజలు పాల్గొన్నారన్నారు. 53 రోజుల అభ్యుదయం సైకిల్ యాత్రలో 1,300 కిలోమీటర్లు, 2,500 అవగాహనా కార్యక్రమాలు, 2,50,000 ప్రజలు , విద్యార్థులు పాల్గొన్నారన్నారు.

### భవిష్యత్తు ప్రణాళికలు

ఆంధ్రప్రదేశ్-ఒడిశా సరిహద్దుల్లో "ఆపరేషన్ సంయుక్త" నిర్వహణ,గంజాయి రవాణా మార్గాలు, నిల్వ కేంద్రాలపై ఇంటెలిజెన్స్ షేరింగ్,సరిహద్దు జిల్లాల లైజన్ అధికారులు, వాట్సాప్ / సెక్యూర్ కమ్యూనికేషన్ గ్రూపులు ఏర్పాటు,ఇరు రాష్ట్రాల సంయుక్త బాధ్యతతో గంజాయి నియంత్రణ చేసినట్లు తెలిపారు.

# లారీకి క్లీనర్ లేకుంటే కఠిన చర్యలు

## -గాజువాక ట్రాఫిక్ సి ఐ షేక్ హుస్సేన్

గాజువాక,ఫిబ్రవరి 24,(ప్రభాతవార్త



గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. లారీలకు క్లీనర్లు లేకపోవడం వల్లే ప్రధానంగా ప్రమాదాలు సంభవిస్తున్నాయని గుర్తించినట్లు గాజువాక ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ షేక్ హుస్సేన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జరిగిన మూడు రోడ్డు ప్రమాదాలను విశ్లేషించగా.. లారీలకు ఎడమవైపున ప్రయాణిస్తున్న మోటార్ సైకిళ్లు, పాదచారులను డ్రైవర్లు గమనించలేకపోవడం వల్లే ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని ఆయన వివరించారు. లారీలో క్లీనర్ ఉన్నట్లయితే ఇలాంటి ప్రాణనష్టాన్ని నివారించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి లారీలో క్లీనర్‌ను తప్పనిసరిగా నియమించుకోవాలని లారీ యజమానులకు, రవాణా సంస్థలకు ఈ నెలాఖరు వరకు సమయం ఇస్తున్నట్లు సీఐ తెలిపారు. మార్చి ఒకటో తేదీ నుంచి నిర్వహించే తనిఖీల్లో లారీలో క్లీనర్ లేనట్లు గుర్తిస్తే.. సదరు యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వాహనదారులు, రవాణా సంస్థలు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.

# బర్మా కాలనీ భూకబ్జాలపై రెవెన్యూ నిఘా

గాజువాక,ఫిబ్రవరి 24,(ప్రభాతవార్త



జీవీఎంసీ 76వ వార్డు బర్మా కాలనీలో శరణార్థుల కోసం కేటాయించిన భూముల్లో ఆక్రమణలను అరికట్టేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. మంగళవారం స్థలాన్ని సందర్శించిన సిబ్బంది.. ఆక్రమిత ప్రాంతాల్లో 'ప్రభుత్వ భూమి' హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. 1981లో కేంద్రం కేటాయించిన 10 ఎకరాల్లో సుమారు 256 ఇళ్లకు సరిపడా ఖాళీ స్థలాన్ని కొందరు రాజకీయ నాయకులు కబ్జా చేస్తున్నారని బర్మా కందిశీకుల సంఘం నేతలు అరుణ్ బాబు, బోర వేణుగోపాల్ గౌతమ్ ఆరోపించారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకుని, ఆ స్థలాలను వెంటనే శరణార్థులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమ్మింగ అప్పలరాజు, దాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం బీసీ సెల్ అధ్యక్షునిగా కొణతాల శ్రీనివాస్

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం బీసీ సెల్ అధ్యక్షునిగా సీనియర్ నాయకుడు కొణ తాల శ్రీనివాస్ నియమితులయ్యారు.ఈ మేరకు మంగళవారం దక్షిణ నియోజక వర్గ తెలుగుదేశం సమన్వయకర్త, ఎన్టీఆర్ ఆరోగ్య సేవా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ కొణతాల శ్రీనివాస్‌ను అభినందించారు. సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతా నికి బీసీ నాయక త్వాన్ని ప్రోత్సహించడంలో భాగంగా సీనియర్ నాయకుడు కొణతాల శ్రీనివాస్ కు ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్న కొణతాల సారథ్యంలో నియోజక వర్గంలో పార్టీ మరింత బలం పుంజుకుంటుందని సీతంరాజు తెలిపారు.కొణతాల శ్రీనివాస్ మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతి, సంక్షేమమే లక్ష్యంగా నిబద్ధతతో సేవలందిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి వ్యూహాత్మకంగా బీసీలను సిద్ధంచేస్తానని కొణతాల శ్రీనివాస్ తెలిపారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువనేత లోకేష్ ల సారథ్యంలో కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమం అభివృద్ధిని ప్రతి ఒక్కరికీ అందేలా కృషిచేస్తానని కొణతాల తెలిపారు. జీవీఎంసీ కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు,స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ బుద్ధా రామిరెడ్డి,నియోజకవర్గ టీడీపీ నేతలు కేదారి లక్ష్మీనూకరాజు, సత్యనారాయణ, సూర్యనారాయణ పిల్ల నూకరాజు పాల్గొని కొణతాల శ్రీనివాస్ ను అభినందించారు.

# విశాఖలో ప్రత్యేకమైన స్టోర్‌ను ఆవిష్కరించిన లైమ్‌లైట్ డైమండ్స్

ఆరిలోవ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద, అత్యంత విశ్వసనీయ ల్యాబ్ గ్రోన్ డైమండ్ ఆభరణాల బ్రాండ్ అయిన లైమ్‌లైట్ ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖలో తన మొదటి ప్రత్యేక స్టోర్‌ను సంస్థ సహ వ్యవస్థాపకుడు నిరవ్ భట్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రాంతీయ భాగస్వాములు బి. శ్రీదేవి, బి. విటల్ ప్రసాద్, అలాగే సంస్థ నాయకత్వ బృంద సభ్యులు పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవానికి కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సంపత్ ప్లాజా, రామా టాకీస్ మెయిన్ రోడ్ ఎదుట ఏర్పాటు చేసిన ఈ స్టోర్ సంస్థ విస్తరణలో ఒక కీలక మైలురాయిగా నిలిచిందని, ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 45కి పైగా నగరాల్లో 50కు పైగా ప్రత్యేక బ్రాండ్ అవుట్‌లెట్లు మరియు 40కు పైగా షాప్-ఇన్-షాప్ ఫార్మాట్లతో లైమ్‌లైట్ బలమైన రిటైల్ నెట్‌వర్క్‌ను కలిగి ఉందని, విశాఖ వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో ప్రవేశించడం ద్వారా దక్షిణ భారతదేశంలో తన వృద్ధి వ్యూహాన్ని మరింత బలోపేతం చేస్తు న్నారు. టైప్ ఐఐఏ కేటగిరీకి చెందిన అంతర్జాతీయ ప్రమాణాలతో గుర్తింపు పొందిన సివిడి ల్యాబ్ గ్రోన్ డైమండ్లతో రూపొందించిన విస్తృత శ్రేణి ఆభరణాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని, క్లాసిక్ సోలిటైర్లు, సొగసైన నెక్లెస్‌లు, ఆధునిక చెవిపోగులు, బ్రేస్‌లెట్లు, రోజువారీ ధరించదగిన డిజైన్లు విలువైన బహుమతులు ఆక ట్టుకుంటాయని, నాణ్యత, పారదర్శకతపై లైమ్‌లైట్ చూపుతున్న కట్టుబాటు విశాఖ వినియోగదారుల అభి రుచులకు సరిపోతుందని,ఈ స్టోర్ ఆధునిక, ప్రీమియం ఆభరణాల గమ్యస్థానంగా నిలుస్తుందని తెలిపారు.

# విజయవంతంగా స్కిల్ ప్యాలవర్ కార్యక్రమం

ఆరిలోవ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ తన స్కిల్ డెవలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన "స్కిల్ ప్యాలవర్" కార్యక్రమం మూడో దశను విజయవంతంగా నిర్వహించారు. "స్కిల్ ప్యాలవర్" మూడు దశల విద్యా నమూనాలో భాగంగా ప్రొఫెషనల్ ఎలక్టివ్‌లు, పరిశ్రమ ఆధారిత నైపుణ్య కోర్సులతో అనుసంధానించబడింది. దశ-1, దశ-2, దశ-3(2025--26)లో విద్యార్థులకు వాస్తవ జీవన సవాళ్లు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, పరిష్కారాల రూపకల్పన విధానాలపై అవగాహన కల్పించారు. ఇటీవల జరిగిన తొలి విడతలో విద్యార్థులు తమ పూర్తి స్థాయి ప్రోటోటైప్‌లను పరిశ్రమ నిపుణుల ముందు ప్రదర్శించారు. ప్రాజెక్టులను ఆవిష్కరణ, సాంకేతిక దృఢత్వం, విస్తరణ సామర్థ్యం, ప్రాయోగిక ఉపయోగం వంటి ప్రమాణాల ఆధారంగా పరిశీలించారు. నిపుణులు విద్యార్థులకు విశ్లేషణాత్మక సూచనలు అందించి, తమ పరిష్కారాలను మరింత మెరుగుపరచుకునే మార్గాన్ని చూపించారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి డా.జి.పర్థసారథి వర్మ మాట్లాడుతూ, "వ్యవస్థీకృత ప్రాయోగిక బోధన విద్యార్థులను పరిశ్రమలో ఎదురయ్యే సవాళ్లకు సిద్ధం చేస్తుందని, అకాడమిక్ విద్యను ప్రాక్టికల్ అనుభవంతో మిళితం చేయడం ద్వారా మా విద్యార్థుల నైపుణ్యంతో కూడిన, ఆత్మవిశ్వాసం కలిగిన వృత్తిపరులుగా అవతరిస్తున్నారు" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. రాజేష్ నేతృత్వంలో నిర్వహించగా, స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డా. ఎ. శ్రీనాథ్ మార్గదర్శకత్వం వహించారు.

# సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం

## డిజిటల్ అరెస్ట్, స్టాక్ ఇన్వెస్ట్మెంట్ సైబర్ మోసాలకు మనీ మ్యూల్ అకౌంట్లు -ఆరుగురు అరెస్ట్ ..14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ -ప్రజలు మోసపూరిత ప్రలోభాలకు లోనవద్దు: సీపీ శంఖబ్రత బాగ్చి



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

డిజిటల్ అరెస్ట్, స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్మెంట్, టాస్క్ బేస్డ్ జాబ్స్ పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలకు మనీ మ్యూల్ అకౌంట్లు సరఫరా చేస్తున్న ఆరుగురిని విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సాంకేతిక ఆధారాలతో గుర్తించి అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది.

### విదేశాల నుంచి ఆపరేషన్ -- లేయరింగ్ ద్వారా నిధుల మళ్లింపు

కంబోడియా, మయన్మార్, చైనా, పాకిస్తాన్, నైజీరియా వంటి దేశాల నుంచి ప్రధాన సైబర్ నేరగాళ్లు కార్యకలాపాలు నిర్వహిస్తూ, మోసపూరితంగా సేకరించిన డబ్బును వివిధ బ్యాంక్ ఖాతాల ద్వారా లేయరింగ్ చేసి యూఎస్డీటీ, క్రిప్టో కరెన్సీ, హవాలా, ఫారెన్ రెమిటెన్స్ ద్వారా దేశం దాటిస్తున్నారు. ఇందుకోసం ఫేక్ కంపెనీల పేరిట కరెంట్/కార్పొరేట్ ఖాతాలు తెరిచించి అధిక కమిషన్ ఆశ చూపించి అకౌంట్లు సేకరిస్తున్నారు.

### ఏమిటి మనీ మ్యూల్ అకౌంట్?

సైబర్ నేరగాళ్లు మోసం ద్వారా సంపాదించిన డబ్బును తమ ఖాతాల్లో కాకుండా మూడో వ్యక్తుల బ్యాంక్ ఖాతాల ద్వారా తరలించి, వెంటనే ఇతర ఖాతాలకు మళ్లించే విధానమే మ్యూల్ అకౌంట్. ఈ విధంగా ట్రాన్సాక్షన్ ట్రైల్ క్లిష్టం చేసి దర్యాప్తు తప్పించుకునే ప్రయత్నం చేస్తారు.

### మూడు ప్రధాన కేసుల్లో కీలక పురోగతి

67 ఏళ్ల విశాఖపట్నం రిటైర్డ్ ప్రొఫెసర్‌ను ప్రభుత్వ అధికారులమని నటించి బెదిరించి విడతలవారీగా రూ.1.05 కోట్లు బదిలీ చేయించారు. దర్యాప్తులో భాగంగా ముగ్గురిని అరెస్ట్ చేశారు.అలాగే 84 ఏళ్ల రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి మోసం చేశారు.సుప్రీంకోర్టు, సీబీఐ అధికారులమని చెప్పి బెదిరించి ఆర్జీఐఎస్ ద్వారా రూ.89.30 లక్షలు బదిలీ చేయించారు. సాంకేతిక ఆధారాలతో నిందితుడిని అరెస్ట్ చేశారు.అలాగే మరో కేసులో స్టాక్ ట్రేడింగ్ పేరుతో రీ.48 లక్షల మోసం చేశారు. ఫేస్‌బుక్ ప్రకటన ద్వారా పెట్టుబడి పేరుతో మోసం చేశారు. "గ్లోబల్ ట్రస్ట్ ఇ వెకేషన్స్" పేరిట కరెంట్ ఖాతా తెరిచి లావాదేవీలు నిర్వహించిన ఇద్దరిని అరెస్ట్ చేసి ల్యాప్‌టాప్, పిఓఎస్ యంత్రాలు, క్యూఆర్ స్కానర్ సీజ్ చేశారు.

### అమాయకులను వలలోకి దించే పద్ధతులు

కమిషన్ ఆశ చూపించి ఖాతా వివరాలు సేకరిస్తారు.. ఏపీకే ఫైళ్ల ద్వారా ఓటీపి ఫార్వర్డ్ చేస్తారు.ఫేక్ కంపెనీల పేరిట కరెంట్ ఖాతాలు తెరుస్తారు. పార్ట్‌టైమ్ జాబ్స్, లోన్ యాప్స్, ట్రేడింగ్ గ్రూపుల ద్వారా మోసం చేస్తారు.

### ప్రజలు మోసపూరిత ప్రలోభాలకు లోనవద్దు: సీపీ శంఖబ్రత బాగ్చి

సుప్రీంకోర్టు, సీబీఐ, పోలీస్ అధికారులు ఫోన్ ద్వారా డిమాండ్ చేయరు. అనుమానాస్పద కాల్స్ వచ్చిన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని, ఓటీపీ లు, ఆధార్, బ్యాంక్ వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సూచించారు.కమిషన్ పేరుతో బ్యాంక్ ఖాతాలు ఇవ్వడం కూడా నేరమే అన్నారు. అమాయకులు మోసపూరిత ప్రలోభాలకు లోనుకాకూడదన్నారు. సైబర్ నేరాలపై కఠిన చర్యలు కొనసాగుతాయన్నారు.

## శ్రీవారి కల్యాణానికి దేవుని గుమ్మం ఆలయం ముస్తాబు



అనకాపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఈనెల 27వ తేదీన అనకాపల్లి పట్టణం దేముని గుమ్మం శ్రీ స్వయంభు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారి వార్షికళ్యాణం మహోత్సవం ఘనంగా జరుగుతాయని ఉత్సవ కమిటీ చైర్మన్ బొలిశెట్టి శ్రీని వాసరావు, ఆలయ ఈవో కె చంద్ర తేజ, దేవాలయం అర్చకులు పులఖండం గిరిబాబు, పోలకండం విజయ బాబు తెలియజేశారు. ఈ మేరకు కళ్యాణం వివరాలు మంగళవారం తెలియజేశారు.26 తేదీ రాత్రి 7 గంటలకు సంకల్పం, 27 తేదీ ఉదయం 9 గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం స్వామివారిని ఊరేగింపుతో వెళ్లి మల్లవరపు వారి వీధిలో ఎదురు సన్నాహం రాత్రి 8-30 నిమిషములకు కళ్యాణ మహోత్సవం 28 వ తేదీ స్టాలీపాకం, మధ్యాహ్నం 12 గంటలకు ఆలయం వద్ద అన్న సమారాధన జరుగుతుందన్నారు. వచ్చేనెల1 వ తేదీ ఉదయం 6:30 నుండి సాయంత్రం 6:30 వరకు అర్థ ఏకాహం సదస్య మహోత్సవం, 2వ తేదీ గరుడ వాహన సేవ అనకాపల్లి పురవీధులలో స్వామివారి ఊరేగింపు చోర సంవాదం 3వ తేదీ 9 గంటలకు ధ్వజావరోహణం, సాయంత్రం 7గం.కు డోలోత్సవం, 4న సాయంత్రం 6గంటలకు ద్వాదశకల శార్చన సప్త ప్రాకార సేవ పుష్పయోగోత్సవం, దర్పణ దర్శనం కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

## లక్ష్మీనారాయణ నగర్‌లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం : మాదంశెట్టి నీలబాబు

అనకాపల్లి ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త)



జీవీఎంసీ నిధులతో 84 వ వార్డు లక్ష్మీనారాయణ నగర్‌లో ఇప్పటివరకు అక్కడ సిమెంట్ రోడ్లు కాలువలు లేని చోట ప్రజలు అభ్యర్థన మేరకు కార్పొరేటర్ చిన్నతల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, మేయర్ పీలా శ్రీనివాసరావు అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పీలా గోవింద సత్యనారాయణ సిఫార్సులతో జీవీఎంసీ నుండి నిధులు మంజూరు చేయించారని, ఇప్పుడు కోటి రూపాయలు నిధులు విడుదల చేయడంతో సిమెంట్ రోడ్లు కాలువల నిర్మాణం పనులు మంగళవారం చేపట్టారని 84వ వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు తలారి లక్ష్మీ ప్రసాద్ ప్రజలు ఇంజనీరింగ్ సిబ్బంది కాంట్రాక్టర్ కెపి జగన్నాథం నాయుడు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల వినతులు స్వీకరించిన జనసేన నేత రామ్‌కి



అనకాపల్లి ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)

స్థానిక జనసేన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వినతులు అనకాపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రామ్‌కి మంగళవారం స్వీకరించారు. అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు, కూటమి కార్యకర్తలు నుండి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విన్న ఆయన సానుకూలంగా స్పందించి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరలోనే పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు, కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా, ప్రజల సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలబడుతుందని ఆయన తెలియజేశారు.

## మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నాం.. మహిళలు ఆవేదన

(నక్కపల్లి ,ప్రభాతవార్త)



నక్కపల్లి పట్టణంలోని సాయి నగర్ కాలనీలో కొద్ది రోజులుగా మంచినీరు లేక ఇబ్బందులు పడుతున్నామని సోమవారం స్థానిక పంచాయతీ అధికారులకు బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కోసూరు శ్రీనివాసరావు నాయకత్వంలో కాలనీకి చెందిన శారద, తనుజ తదితరులు వారి దృష్టికి తీసుకెళ్లారు. రెండు రోజుల్లో మంచినీరు సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన పంచాయితీ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి సంస్కరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



## స్వచ్ఛ రథం ప్రారంభం

(నక్కపల్లి, ప్రభాతవార్త)

ప్లాస్టిక్ తో పాటు తుప్పు పట్టిన ఇనుప వస్తువులు, ఇతర ప్లాస్టిక్ సామాన్లు సేకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథం ను ఎంపీడీవో చైతన్య ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చైతన్య మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమంలో భాగంగా ఎక్కడా చెత్త, పాతబడిన వస్తువులు ప్రధానంగా ప్లాస్టిక్ కు సంబంధించినవి రోడ్లపై కనిపించకుండా ఉండేందుకు వాటిని సేకరించి నిర్మూలించేందుకు అన్ని గ్రామాల్లో ఈ స్వచ్ఛ రథం ఉపయోగపడుతుందని చెప్పారు. డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు ఆధ్వర్యంలో ఈ స్వచ్ఛ రథం అన్ని గ్రామాల్లోకి వెళ్లి ఆ రథం నిర్వహకులు ఇళ్ల వద్ద నుంచి ఆ వస్తువులు సేకరించిన సమయంలో వాటి సామర్థ్యాన్ని బట్టి కొన్ని వస్తువులు ఇస్తూ ప్లాస్టిక్ నిషేధం పైన అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఇది ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రతి గ్రామం ప్లాస్టిక్ రహిత గ్రామంగా కనిపించాలని, అందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో దెందుకూరి సీతారామరాజు ,టిడిపి మండల శాఖ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు పోలినాటి నానాజీ, టిడిపి జిల్లా నాయకులు కురందాసు నూకరాజు ,సర్పంచులు పొడగట్ల వెంకటేశ్వరరావు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు మునిసెట్టి బేబీ, దార్ల కృష్ణ, వెలగా శ్రీనివాసరావు, కొండ్రకాసులు ఉన్నారు.

## చట్టాల పట్ల అవగాహన ఉండాలి..

### చెడు అలవాట్లకు దూరంగా ఉండి లక్ష్యాలకు చేరుకోవాలి: " ఎస్సై" సాహిబా అంజుమ్"

(నక్కపల్లి, ప్రభాతవార్త)



సమాజం, తల్లిదండ్రులు గర్వపడే విధంగా ప్రతి ఒక్కరు చదవాలని అదే సందర్భంలో చట్టాలపై అవగాహన కలిగి చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి సమాజంలో మంచి విద్యార్థులుగా చదువుకొని లక్ష్యాలను చేరుకోవాలని మహిళా ఎస్సై సాహిబా అంజుమ్, సీఐ జూలకంటి మురళి ఆధ్వర్యంలో విద్యార్థినిలకు సూచించారు. సోమవారం మండలంలోని గుడివాడ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థినిలతో ముఖాముఖిగా మాట్లాడారు. ఈ సందర్భంగా డిఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్, సీఐ జూలకంటి మురళి ల ఆధ్వర్యంలో నక్కపల్లి ఎస్సై సాహిబా అంజుమ్, మహిళా పోలీస్ లతో కలిసి ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం పాల్గొనే ముందు పాఠశాల పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులు తో ఆమె మాట్లాడారు . ఈ సందర్భంగా విద్యార్థినులతో స్నేహపూర్వకంగా మాట్లాడి, పోక్సో చట్టానికి సంబంధించిన తన అనుభవాలను వివరించారు. పిల్లలపై లైంగిక నేరాల నివారణలో పోక్సో చట్టం ఎంత శక్తివంతమో, దాని కింద ఉన్న కఠినమైన శిక్షల గురించి సంక్షిప్తంగా వివరించారు. విద్యార్థులు ఏ విషయాలు పట్ల ఎటువంటి జాగ్రత్తలు వహించాలో ఏ విధంగా ఉండాలి అనే విషయంపై గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, బాలలపై లైంగిక దాడుల నివారణ, మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, విద్య యొక్క ప్రాముఖ్యత నైతిక విలువలు, విద్యార్థులు తమ చదువుపై దృష్టి పెట్టాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలియజేస్తూ, ఎలాంటి అనుచిత ప్రవర్తన ఎదురైనా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు వెంటనే తెలియజేయాలని సూచించారు.



## బిగ్ హెల్ప్స్ సహాయం

(నక్కపల్లి, ప్రభాతవార్త )

మండలంలోని ఉద్దండ పురం జిల్లా పరిషత్ ఉన్నత విద్యార్థులకు బిగ్ హెల్ప్ సంస్థ 10,000 రూపాయల విలువ కలిగిన స్పోర్ట్స్ మెటీరియల్ సోమవారం అందజేశారు. అదనపు ఎంతట దొర కృతజ్ఞతలు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

(ఎస్ రాయవరం ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త)



మండలంలో ధర్మవరం అగ్రహారం చెరుకు పరిశోధన కేంద్రం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామి. సుబ్రమణ్య స్వామి గణపతి స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య స్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం భక్తులు అలయమునకు చేరుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని. స్వామివారి దర్శించుకొని స్వామి వారి తీర్థ ప్రసాదం స్వీకరించారు. ఆలయ ధర్మకర్తలు. డాక్టర్ కొండ్ర రామారావు. శివప్రసాద్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదు

అనకాపల్లి రూరల్ ఫిబ్రవరి 24 :(ప్రభాత వార్త)



ఆర్టీసీ సంస్థ సంబంధించి నాలుగు డిపోలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం పై యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట మంగళవారం ఎన్ ఎం యు ఏ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ ఎన్ రావు, పి సుధాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థ 12 డిపాలలో ఎలక్ట్రికల్ బస్సులు పినాకిల్ సంస్థ ద్వారా నిర్వహించాలని యాజమాన్యం నిర్ణయించిందని తెలిపారు. ఇందులో నాలుగు డిపోల షెడ్యూల్, సిబ్బందిని వేరొక చోటికి బదిలీ చేసి ఆయా డిపోలను పూర్తిస్థాయిలో ప్రైవేటు వారికి అప్పగించాలని విడుదల చేసిన ఆదేశాలను వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిపో లో ఉన్న ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై డిపో గేటు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా ఎంవిఆర్ కుటుంబం

### కశింకోట గౌరీ పరమేశ్వరుల కమిటీకి ఉదారత

అనకాపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



స్థానికంగా సేవా కార్యక్రమాల్లో ముందుండే ఎం.వి.ఆర్ కుటుంబం మరోసారి తమ ఔదార్యాన్ని చాటు కుంది. నియోజకవర్గంలోని కశింకోటలో ఇటీవల ఘనంగా నిర్వహించిన గౌరమ్మ పండుగ విజయవంతంగా పూర్తికావడంతో ఆలయ ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పట్టణంలోని నరసింగ రావుపేట పరిధిలో గల ఎంవిఆర్ ప్రధాన కార్యాలయానికి విచ్చేసి, ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) తనయుడు ముత్యాల రాజేష్ బాబును మర్యాద పూర్వకంగా కలిసారు.పండుగను విజయవంతంగా నిర్వహించడంలో ఎంవిఆర్ ఇచ్చిన భరోసాకు, సహకారానికి వారు రాజేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.గౌరమ్మ పండుగ ను ఈసారి ఎంతో భక్తి శ్రద్ధలతో, గ్రామ ప్రజల ఐక్యతను ప్రతిబింబించేలా నిర్వహించామని ఆలయ ప్రతినిధులు రాజేష్ బాబుకు తెలిపారు. దీనిలో భాగంగా,ఎం.వి.ఆర్ తనయుడు రాజేష్ బాబు గౌరీ పరమేశ్వరుల ఉత్సవ కమిటీ సభ్యులకి 50 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. పండగ కార్యక్రమాలు అవసరమైన ఏర్పాట్లు దిగ్విజయంగా నిర్వహించిన దానిలో భాగంగా, ఈ ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రాజేష్ బాబును అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజానికి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఎం.వి.ఆర్ కుటుంబం సేవా భావం అభినందనీయం అని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు, కమిటీ సభ్యులు రాజేష్ బాబుకు సాలువా కప్పి జ్ఞాపికను అందించి ఘనంగా సత్కరించారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులతో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసులో నిందితుడు అరెస్టు

### 9 తులాలు బంగారు నగలు స్వాధీనం



అనకాపల్లి ఫిబ్రవరి 24 (ప్రభాత వార్త)

సచివాలయం ఉద్యోగినని చెప్పి పలు ఇండ్లలో ఒంటరిగా ఉన్న మహిళలను మోసగించి బంగారు నగలు సత్కరించిన పాత నేరస్తుడిని అనకాపల్లి పట్టణ పోలీసులు మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ గూడ్స్ రోడ్డు వద్ద పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు. ఇందుకు సంబంధించి వివరాలను డిఎస్పి ఎం శ్రావణి పట్టణ పోలీస్ స్టేషన్ లో తెలియజేశారు. కోనసీమ జిల్లా రాజోలు మండలం శివకొండ పాలెం గ్రామానికి చెందిన ఎల్లమెలి వెంకటరమణ(42) జల్సా ఖర్చులకు అలవాటు పడి డబ్బు కోసం ఇంటి వద్ద ఒంటరిగా ఉన్న మహిళలను గుర్తించి సచివాలయం ఉద్యోగినని మీకు ప్రభుత్వ పథకాలు అందాలంటే మీ వివరాలు తెలియజేయాలని నమ్మబలుకుతూ మీ ఫోటో అప్లోడ్ చేయాలని చెప్పి ఫోటో తీస్తున్న క్రమంలో మెడలో బంగారు వస్తువులు ఉంటే పథకాలు రావని వాటిని తీసి పక్కన పెట్టాలని చెప్పేవాడు. ఈ క్రమంలో మహిళలు తన మెడలో ఉన్న వస్తువులను తీసి పక్కన పెట్టి ఫోటో తీసుకొని వివరాలు తెలియజేసే క్రమంలో పక్కనున్న బంగారు వస్తువులను సత్కరించేవాడు. ఇదే అలవాటును వివిధ జిల్లాల్లోని చోరీలకు పాల్పడుతూ 42 కేసులు పలు పోలీస్ స్టేషన్లో నమోదయినట్లు పోలీసులు గుర్తించారు. గత ఏడాది డిసెంబర్ నెలలో అనకాపల్లి కర్ణలా వీధి లో ఇదే తరహాలో చోరీకి పాల్పడినట్లు తెలిపారు. దీనిపై అప్పట్లో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం నేరస్థుడు వెంకటరమణ పట్టణ పోలీసులకు చిక్కాడు. నిందితుడు వద్ద నుండి 12 లక్షలు విలువైన 9 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును చేదించిన పట్టణ సీఐ ప్రేమ్ కుమార్, ఎస్సైలు అల్లు వెంకటేశ్వరరావు, కే సంతోష్ కుమార్ లను డీఎస్పీ ఎం శ్రావణి అభినందించారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు

ఎలమంచిలి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కొక్కిరాపల్లి గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద కొక్కిరాపల్లి గురుకుల పాఠశాల వద్ద ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షలు హాజరయ్య విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించే పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తున్నారు. పరీక్షా కేంద్రాల ముఖద్వారం దగ్గర పట్టణ, రూరల్ పోలీసులు విద్యార్థులను తనిఖీ చేసి లోపల కనిపిస్తున్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 365 మంది విద్యార్థులకు గాను 359మంది విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపరిండెంట్ బి భాగ్యవతి, డిపార్ట్మెంట్ ఆఫీసర్ సిహెచ్ కృష్ణంరాజు తెలిపారు. కొక్కిరాపల్లి గురుకుల పాఠశాలలో 592 మంది విద్యార్థులకు గాను 579మంది పరీక్షలకు హాజరైనట్లు సి ఎస్ టి హరిప్రసాద్, డివో సత్యనారాయణ తెలిపారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

అనకాపల్లి ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



కర్నూలులో న్యాయవాది పవన్ పై పోలీస్ అధికారి దాడిని నిరసిస్తూ అనకాపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విధులను బహిష్కరించారు. ఇలాంటి వాటిని పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కోరారు. అధ్యక్షులు పిల్ల హరి శ్రీనివాసరావు, సెక్రెటరీ బంధం వెంకటరమణ, ఉపాధ్యక్షులు సుంకర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పక్కన ఉన్న వ్యభిచార గృహాలను నిర్మూలించాలి



### ప్రజా పరిష్కార వేదికలో ఫిర్యాదు...

ఎలమంచిలి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

జాతీయ రహదారి మర్రిబంద సమీపంలో గల రోడ్డుకి ఇరువైపులా బహిరంగంగా వ్యభిచార గృహాలు నిర్వహిస్తున్నారని వీటి పై చర్యలు తీసుకోవాలంటూ జంపపాలెం గ్రామానికి చెందిన చాకలి నూకరాజు ప్రజా పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. మండలంలో పలు ప్రాంతాలలో రాత్రి పగలు సమయం లేకుండా జాతీయ రహదారి ఆనుకుని ఉండే గ్రామాలలో వ్యభిచార గృహ నిర్వహిస్తున్నారని వీటి పై ఫిర్యాదులు ఉన్న స్థానిక పోలీసులు పట్టించుకోవడంలేదని అంటూ ప్రత్యేక అధికారి దర్యాప్తు చేయించి వ్యభిచార గృహాలను నిర్మూలించాలని కోరారు. ఈ సందర్భంగా చాకలి నూకరాజు మాట్లాడుతూ ఈ ఫిర్యాదు ప్రజాహితం కోసమేనని ప్రధానంగా యువత పెడదోవ పడుతున్నారని అన్నారు. ఈ వ్యభిచార గృహాలను తొలగించాలని కోరారు.

## బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల లక్ష్యంగా ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి , ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



జిల్లాలోని గ్రామాలను బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి పారుదల, గ్రామ, వార్డు సచివాలయ శాఖలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశుభ్రతను కనుచూపుమేర నిలుపుదల చేయడానికి 24 మండలాల్లో ప్రతి మండలానికి 5 గ్రామాలు చొప్పున ఎంపిక చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా రావికమతం, రాంబిల్లి, బుచ్చెయ్యపేట మండలాల పరిధిలో పనిచేస్తున్న ఎంపీడీఓలు, ఉప ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. గ్రామాలను పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉంచడం, ప్రతి ఇంటి మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురావడం, గ్రామంలోని అన్ని వీధిదీపాలు వెలిగేలా చూడడం, మురుగు కాలువలను శుభ్రపరచడం, తడి చెత్తను చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించి నాడెప్ పిట్స్‌లో వేయడం, ప్రతి ఇంటికి శుద్ధి చేసిన తాగునీరు సరఫరా చేయడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి సందీప్, జిల్లా గ్రామీణ నీటి పారుదల శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ అనిల్ కుమార్, జీఎస్‌డబ్ల్యూఎస్ సమన్వయ అధికారి మంజుల వాణి, ఎంపీడీఓలు పాల్గొన్నారు.




## పట్టణంలో లాడ్జిలను తనిఖీ చేసిన సీఐ ధనుంజయరావు...

ఎలమంచిలి ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



పట్టణంలో గల లాడ్జిలను మంగళవారం సాయంత్రం సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయరావు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లాడ్జి నిర్వాహకులతో లాడ్జిలో ఉండే వారి పూర్తి వివరాలను తీసుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. లాడ్జిలు తనిఖీలు పట్టణ ఎస్సై సావిత్రి, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై మట్టి నమూనా సేకరణ అవగాహన సదస్సు

(ఎస్ రాయవరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త)



మండలంలోని చిన గుమ్ములూరు గ్రామంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయం చేసే విధానంపై మట్టి నమూనా సేకరణపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సి హెచ్ లచ్చన్న ఆదేశాలు మేరకు ప్రకృతి వ్యవసాయ మట్టి నమూనా ఎలా తీయాలి అనే వాటిపై అవగాహన కల్పించడం. అలాగే బయో రిసోర్స్ సెంటర్ బి ఆర్ సి వెరిఫై చేయడం ఆ ఆ దుకాణాల్లో లో సీజన్ ప్రకారం ఎటువంటి కషాయాలు ఉండాలి అనే వాటిపై అవగాహన. రబీ సీజన్లో ఆర్చర్స్ కి కావలసిన కషాయాలు నీమాస్త్రం పుల్లటి మజ్జిగ బ్రహ్మాస్త్రం మొదలైన కషాయాలు బి ఆర్ సి సెంటర్ లో రైతులకు అందుబాటులో ఉండాలని సూచనలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ ఏ వర్మ , ఎన్ ఎఫ్ ఏ రామ, గోవింద్ ఏం టి శివ , ఎఫ్ ఎం టి కనకరావు, మండల ఇన్చార్జి రాము, రైతులు పాల్గొన్నారు.

## నర్సింగపల్లి ఘనంగా తలుపులమ్మ తల్లి పండుగ

గొలుగొండ ఫిబ్రవరి 24 ప్రభాతవార్త





నర్సింగపల్లి గ్రామం లో తలుపులమ్మ తల్లి పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవత పండగ కావడంతో గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు వివిధ గ్రామాల నుంచి వచ్చిన బంధువులు అమ్మవారిని దర్శించుకొని అర్పించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఏర్పాటు చేసి భారీ విద్యుత్ అలంకరణ పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ప్రతి సంవత్సరం జరిగే ఈ పండుగలో అమ్మవారి ఘటాలు ఊరేగింపుగా బయలుదేరిన అమ్మవారిని ఇంటిఇంటికి డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్ల ఘనంగా ఊరేగింపుగా తీసుకెళ్లారు. అమ్మవారికి ఇష్టమైన దప్పుల సంబరంతో గ్రామం మార్మోగింది. పిల్లలు పెద్దలు మహిళలు అమ్మవారికి కానుకలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పండగ మహోత్సవాన్ని ఆస్వాదించారు.

## కల్లుగీత కార్మికులపై అసెంబ్లీలో చర్చించిన ఎమ్మెల్యే లోకం నాగ మాధవి



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మండలంలో గుర్రాజుపేట గ్రామంలో సర్దార్ గౌతు లచ్చన్న, దొమ్మోటి వెంకటరెడ్డి విగ్రహముల వద్ద కల్లుగీత కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన విజయ నగరం జిల్లా నెల్లిమర్ల శాసనసభ్యులు లోకం నాగ మాధవికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. మంగళవారం గీత కార్మికుల సమావేశమయ్యారు. గీత కార్మికుల రాష్ట్ర యాత కమిటీ సభ్యులు గుత్తుర్తి పాండురంగ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గీత కార్మికుల వృత్తి సమయంలో కల్లుగీత, కొబ్బరి దింపు, కి వెళ్లినప్పుడు, కరెంట్,తేనిటీగలు, కందిరీగలు, విషపురుగులు, మోకు బేలన్స్, అదుపు తప్పడం వలన చాలా మంది కార్మికులు ప్రమాదానికి గురికావడం కాకుండా చనిపోతున్నారు. 10 లక్షల చంద్రన్న భీమా అమలు చేయాలని మా గీత కార్మికుల అభిమాన హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదర్యంలో మాకు ఇచ్చిన మాట ప్రకారంగా గీత కార్మికుల 25 సొసైటీలకి ఒక కళ్యాణ మండపం పూర్తి చెయ్యించుకుంటామ న్నారు. ప్రభుత్వం వచ్చిన రోజులలో గీత కార్మికులకి గుర్తింపు ఇచ్చిందని కూటమి ప్రభుత్వమే అని నీరా ప్రాజెక్ట్. 10లక్షల ఎక్స్‌సియా 45 సంవత్సర దాటిన వారికి పెంక్షన్ వృత్తి రసమయంలో భరోసా, ఆదరణ త్రీ ద్వారా మోటార్ సైకిళ్ళు కంపెనీ వలన తాటి ఈత చెట్లు తీసివేయడం వలన ఉపాధి కోల్పోయిన గీత కార్మికులని ఆదుకోవాలని విజయవాడలో నిన్న జరిగిన శెట్టి బలిజ కార్పోరేషన్ సమావేశంలో ఈ సమస్యలు పై గీత కార్మికుల సారధి చైర్మన్ కుడిపూడి సత్తిబాబు బోర్డు సభ్యులు తీర్మానం చేసి ప్రభుత్వంకి నివేదిక పంపించడంజరిగిందని. గీత కార్మికుల ప్రతినిధులు నియోజకవర్గ కన్వీనర్ పిల్లి రాంబాబు దుంగా అప్పలరాజు, నూకరాజు, అండిబోయిన అప్పారావు కొరుప్రోలు హైస్కూల్ చైర్మన్ బత్తిన సత్యనారాయణ, హాజరయ్యారు.

## అందుబాటులోకి రహదారి

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని ఉపమాక పంచాయతీ శివారు మామిడివాని పాలెం స్మశానము రోడ్డు గతంలో పై విధంగా బురదతో కూరికపోయి ఉండగా నేడు కూటమి ప్రభుత్వంలో హోంమంత్రి అనితమ్మ చొరవతో దానిని బాగు చేసి సిమెంట్ రోడ్డు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. రాష్ట్ర హోం మంత్రి అనిత కు పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులతో మహిళ ఎస్సై సాహిబ్ అంజుమ్ ముఖాముఖి

(నక్కపల్లి ,ప్రభాతవార్త



మండలంలోని చిన్నదొడ్డి గళ్ళు ఉన్నత పాఠశాల విద్యార్థులతో మహిళ ఎస్సై సాహీబ్ అంజుమ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు మందు వాడకం దాని తర్వాత వచ్చే పరిణామల గురించి బాగా చదువుకుంటే భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలు పొందుతారని అన్నారు.పిల్లలు గంజాయి వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని లేదంటే జీవితంలో సర్వం కోల్పోతారని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.బాలాజీ, ఆంగ్ల ఉపాధ్యాయులు వై వి రమణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఏషియన్ పెయింట్స్ "జిఎం చటర్జీ"

నక్కపల్లి, ప్రభాతవార్త



మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామిని మంగళవారం సి ఎస్ ఆర్ నిధుల ద్వారా ఆలయంలో జరుగుతున్న పనులు పర్యవేక్షించిన అనంతరం ఎషియన్ పెయింట్స్ జిఎం మౌనిక్ చటర్జీ దర్శించుకున్నారు. గోత్రనామాలతో ప్రత్యేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు నిర్వహించారు. పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి స్వామి వారి చిత్రపటాన్ని ఆయనకి అందజేశారు. ఆంధ్రప్రదేశ్ హోం మంత్రివర్యులు వంగలపూడి అనిత కోరిక మేరకురెండు చెరువులు కి వాకింగ్ ట్రాక్, భక్తులు కూర్చొని చెరువుని చూసేందుకు అనువుగా బెంచులు,సోలార్ లైట్స్, చెరువుకి నీరువచ్చే కాలువ అభివృద్ధి చేపట్టి ఆలయ అభివృద్ధి కి అన్నిరకాలుగా సహాయ పడుతామని ఆలయ నిర్వహకులకు స్థానికులకు తెలిపారు . ఆయన వెంట కంపెనీ ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి శ్రీను, తోలేటి శ్రీను, కొప్పిశెట్టి వాసు తదితరులు ఉన్నారు.



## మొద్దులగూడెం అగ్ని బాధితులకు అండగా గ్రామస్తులు



వి.ఆర్.పురం,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త

మండలంలోని రాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలోగల మొద్దులగూడెం అగ్ని బాధితులకు, మాజీ సర్పంచ్, స్థానిక యువకుడు కుంజా.రమేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు అండగా నిలిచారు. ప్రకృతి ప్రకోపానికి నిలువ నీడ కోల్పోయిన బాధితులకు తామున్నామని భుజం తట్టారు. గ్రామంలోని కుటుంబాల వారందరు తలా కొంత వేసుకొని నగదు కూడా బెట్టారు. అట్టి నగదుతో బియ్యం, పప్పులు, నిత్యవసర వస్తువులు, గృహ వినియోగ సామాన్లను కొనుగోలు చేశారు. ఈ మేరకు మంగళవారం బాధితులు సోడె శరత్ కుమార్, సోడె.సరోజిని లకు గ్రామస్తులు అంతాకలిసి రమేష్ చేతుల మీదుగా అందజేశారు. ఈ విషయం తెలిసిన వారందరూ, మాజీ సర్పంచ్‌లు రమేష్, జానయ్యలు చేసిన సహాయం చిన్నదే కావచ్చు కాని, వారి ఆలోచన గొప్పదన్నారు. దురదృష్టవశాస్తు ఇటువంటి ఘటనలు చోటుచేసుకుకున్నప్పుడు, రమేష్, జానయ్యల ప్రతి ఒక్కరు స్పందించాల్సిన అవసరం ఉంది. మాజీ సర్పంచ్ మడకం జానయ్య, కుంజా గాంధీ, తెల్లం సాయిబాబు, కారం దేవరాజు, ముల్లి శ్రీనివాస్, సోడి శ్రీ రామూర్తి, మడకం ముత్తయ్య పాల్గొన్నారు.

## అంగన్వాడీల పోరాటం న్యాయసమ్మతమైనది : యుటిఎఫ్

వి.ఆర్.పురం,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల డిమాండ్లను సత్వరమే పరిష్కరించాలని, అంగన్వాడీల పోరాటం న్యాయసమ్మత మైనదని, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సోడి.నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం రేఖపల్లి లోని అంగన్వాడీ దీక్షా శిబిరాన్ని యుటిఎఫ్ మండల శాఖ నాయకులు సందర్శించి, దీక్ష పరులకు సంఘీబావం తెలిపారు. నాగేశ్వ రావు అంగన్వాడీలను ఉద్దేశించి మాట్లాడారు. ఐక్య పోరాటాలతోనే న్యాయ మైన హక్కుల సాధన సాధ్యమన్నారు. ఐక్యంగా ఉద్యమించి హక్కులు సాధించుకోవాలని ఆయన పిలువు నిచ్చారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పార్స్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రెండు రోజులపాటు రిలే నిరహార దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. రెండవ రోజు యుటిఎఫ్ తోపాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు అంగన్వాడీల దీక్షా శిబిరాలను సందర్శించి, వారికి మద్దతుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు జగదీష్, రామకృష్ణ, బాబు, సిపిఎం మండల కార్యదర్శి పులి.సంతోష్ కుమార్, ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం.రాజులు, నాయకులు సోయం.చిన్నబాబు, పంకు.సత్తిబాబు పాల్గొన్నారు.

## జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ జిల్లా అధికారిగా తూతిక శ్రీనివాస విశ్వనాథ్ నియామకం

రంపచోడవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లాకు జిల్లా గ్రామ, వార్డు సచివాలయం అధికారిగా ద్వామా ఏపీడీ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ నియమించారు. శ్రీనివాస విశ్వనాథ్ ఇప్పటికే జిల్లాలో కీలక విభాగమైన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు నోడల్ అధికారిగా సేవలు అందిస్తున్నారు. విధి నిర్వహణలో నిబద్ధత, ప్రభుత్వ సేవలు, అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల సమగ్ర అవగాహన కలిగి ఉండడం, వివిధ శాఖలను సమన్వయం చేయడంలో ఉన్న నేర్పరి తనం ముఖ్యంగా సమస్యలు పరిష్కారంలో చురుకైనా పాత్ర పోషించడం వెరసి శ్రీనివాస విశ్వనాథ్ పేరును జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ జిల్లా అధికారిగా నియామకానికి కారణమని తెలిసింది. సందర్భంగా శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ గ్రామ సచివాలయాలను స్వర్ణ పంచాయితీలుగా మారుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని, వికసిత్ ఆంధ్రప్రదేశ్ ఆలోచనను ప్రజలలోకి తీసుకెళ్లాడానికి కృషి చేస్తానన్నారు. గ్రామ సచివాలయం సిబ్బంది సహకారంతో పోలవరం జిల్లాను అన్ని ప్రాధాన్యత అంశాలలో ముందువరసలో ఉంచుతానని అన్నారు. తన మీద నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన కలెక్టర్ దినేష్ కుమార్, పిఓ, ఐటిడిఏ బచ్చు స్మరణ్ రాజ్ కు శ్రీనివాస విశ్వనాథ్ ధన్యవాదములు తెలిపారు.

## పులి సంచరిస్తుంది..ప్రజలు సురక్షితంగా ఉండాలి

రంపచోడవరం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



పోలవరం జిల్లా కేంద్రం రంపచోడవరంలో పులి సంచరిస్తున్నట్లు వచ్చిన సమాచారం వాస్తవమేనని జిల్లా అటవీ శాఖ అధికారి శివకుమార్ ధ్రువీకరించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత కొద్ది రోజుల క్రితం కూర్మాపురం గ్రామంలో పులిని పట్టుకోవడం జరిగిందన్నారు. దానిని జంతు సంరక్షణ కేంద్రానికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించి ట్రాకర్ ఏర్పాటు చేసి పాపికొండలు అటవీ ప్రాంతంలో వదలడం జరిగిందన్నారు. పులి అక్కడినుండి ప్రయాణిస్తూ ప్రస్తుతం రంపచోడవరానికి 10 కిలోమీటర్ల అటవీ ప్రాంతాల్లో సంచరిస్తుందన్నారు. గిరిజన ప్రజలు పులి సంచారంపై ఎటువంటి భయాందోళనలకు గురికావద్దన్నారు. పులి సంచారంపై పూర్తి నిగా వ్యవస్థ ఏర్పాటు చేసి భద్రతా చర్యలు చేపడుతున్నామన్నారు. పులి సంచారం ఉన్న ప్రాంతాల్లోని ప్రజలు ఒంటరిగా ప్రయాణాలు చేయవద్దని ముఖ్యంగా రాత్రిపూట అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఆవులు మేకలు వంటి పెంపుడు జంతువులకు పులి వల్ల ఏదైనా హాని జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

### ( 2వరోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు)



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త

రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్ల సమస్యలు పరిష్కారానికై రాజవొమ్మంగి ఐసీడీయస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద 2వ రోజు ప్రాజెక్టు స్థాయి రిలే నిరాహార దీక్షలను అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పోలవరం జిల్లా ప్రధాన కార్యదర్శి బి నిర్మల మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో అంగన్వాడి వర్కర్లు పనిచేస్తున్నారన్నారు. అధిక పని భారమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాల ప్రకారంగా నెలకు రూ 26 వేలు కనీస వేతనంగా ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చెల్లించాలని సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షులు పి. రామరాజు అన్నారు. ఈసందర్బంగా జిల్లా నాయకులు కె. వెంకటలక్ష్మి మాట్లాడుతూ పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై ప్రాజెక్టు స్థాయి చేపట్టిన రిలే దీక్షలు సందర్భంగా అంగనవాడి బడులకు అంతరాయం కలగకుండా అంగనవాడి ఆయాలతో కలిసి విధులు నిర్వహిస్తూ రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని,నిరాహార దీక్షల సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు కుమారి, సత్యవతి,మేరీ పాల్గొన్నారు.

## అమృత్‌సర్ జాతీయ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు పాడేరు గిరిజన విద్యార్థినుల ఎంపిక

### శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో భాగంగా అమృత్‌సర్‌లో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీలకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజక వర్గానికి చెందిన గిరిజన విద్యార్థినులు ఎంపిక కావడం ఆనందకర విషయంగా నిలిచింది. పాడేరు మండలం గుత్తుల పుట్టు గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినులు ఈ పోటీల్లో పాల్గొనడానికి బయలుదేరారు. ఈ సందర్భంగా ఫుట్‌బాల్ కోచ్ మరియు నాంది ప్రోగ్రాం ఆఫీసర్‌ను వైజాగ్ ఎయిర్‌పోర్ట్‌లో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కలిసి విద్యార్థినులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. అమృత్‌సర్‌లో జరుగనున్న ఈ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి తమ పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన



గూడెం కొత్తవీధి ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త

మండలంలోని రంతాడ సచివాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు దాని సేవల వివరాలను రైతులకు అవగాహన పరిచారు. ఈ సందర్భంగా గూడెం కొత్త వీధి ఎంపీడీవో రమణబాబు మాట్లాడుతూ సచివాలయాల్లో అందించే సేవలను మీరు ఇంట్లోనే వాట్సాప్ ద్వారానే అనేక సేవలు పొందవచ్చని ఆయన తెలిపారు. సచివాలయం చుట్టూ తిరిగే కన్నా మీరు ఇంట్లో కూర్చొని అనేక బిల్లులు అనేక ధ్రువపత్రాలు పొందవచ్చని వీటిపై పూర్తిగా ప్రజలు, రైతులు అవగాహన పొంది సేవలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ సమ్మిట్‌లో దేశ ప్రతిష్టను దిగజార్చేలా వ్యవహరించిన కాంగ్రెస్ గుండాలను అరెస్టు చేయాలి

### భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అల్లూరి జిల్లా విభాగం ఆధ్వర్యంలో పాడేరులో నిరసన




పాడేరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఏఐ సమ్మిట్ లో దేశ ప్రతిష్టను దిగజార్చేలా వ్యవహరించిన కాంగ్రెస్ గుండాలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ అల్లూరి సీతా రామరాజు జిల్లా విభాగం పాడేరులో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఐటిడిఏ ముందు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చ బేతాళ కేజీయా రాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీకి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఏఐ సమ్మిట్ లో దేశానికి తలవంపులు తెచ్చేలా ప్రవర్తించిన కాంగ్రెస్ గుండాలు అందరిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసే ప్రయత్నంలో పోలీసులు నిరసన కారులను అడ్డుకున్నారు. ఒక దశలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ సందర్భంగా బిజెపి అల్లూరి జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి మాట్లాడుతూ ఢిల్లీలో ఏఐ సమ్మిట్ నిర్వహణపై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా తప్పుపట్టారు. కాంగ్రెస్ పార్టీ గూండాల అర్ధనగ్న ప్రదర్శనతో ప్రపంచానికి ఎటువంటి సందేశం ఇవ్వబోతున్నారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. దేశ ప్రతిష్టను మసకబార్చేలా కాంగ్రెస్ వ్యవహరించిన తీరుపై దేశమంతా అసహ్యించుకుంటుందన్నారు. ప్రతి భారతీయుడు దీనిని ఖండించాలని ఆమె సూచించారు.జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బేతాళ కేజీయా రాణి, బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక, జిల్లా మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాస పాపిటరాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తాంగుల సత్యవతి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ లక్ష్మీ, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి వంతల లక్ష్మీ, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు గోపాల పాత్రుడు, ఉబ్బేటి లక్ష్మీ, మహిళా మోర్చా ఉపాధ్యక్షులు టి. సూర్య కళ, సీతమ్మ, వంతాల నాగేశ్వరరావు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్డతీగలలో సచివాలయ సిబ్బందికి సామర్థ్యాభివృద్ధి శిక్షణ

అడ్డతీగల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (పి ఎం యు) ఆధ్వర్యంలో అడ్డతీగల మండలంలో విధులు నిర్వహిస్తున్న గ్రామ/వార్డు సచివాలయ (ఎస్ జి ఎస్ డబ్ల్యు) వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లకు మంగళవారం ఒక రోజు సామర్థ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ప్రజలకు అత్యవసరమైన ధృవీకరణ పత్రాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా లబ్ధిదారులకు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణా శిబిరంలో రిసోర్స్ పర్సన్లు వివిధ కీలక అంశాలపై సిబ్బందికి పూర్తి స్థాయి అవగాహన కల్పించారు. ముఖ్యంగా ప్రజలకు అత్యంత కీలకమైన ఎల్.ఆర్.బి.డి, మరియు రైస్ కార్డుల జారీ ప్రక్రియ గురించి ఎం. సంధ్య సవివరంగా మాట్లాడారు. దరఖాస్తుల స్వీకరణ, ఆమోదించడం, మరియు తిరస్కరణ (రిజెక్షన్స్) కు దారితీసే కారణాలను వివరిస్తూ.. ఫీల్డ్ స్థాయిలో సాధారణంగా ఎదురయ్యే సవాళ్లు, వాటి పరిష్కార మార్గాలపై సిబ్బందికి స్పష్టత ఇచ్చారు. అనంతరం మహిళలు, కుటుంబ సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం పథకంపై పీ. చంద్రకళ అవగాహన కల్పించారు. ఈ పథకం ఉద్దేశం, అర్హత ప్రమాణాలు, దరఖాస్తు ప్రక్రియ, పారదర్శకమైన లబ్ధిదారుల ఎంపిక విధానం తదితర అంశాలను క్షుణ్ణంగా వివరించారు. ప్రభుత్వ సేవలను, లబ్ధిదారులను అనుసంధానించడంలో అత్యంత కీలకమైన ఆధార్ సేవలపై ఆర్. మోహన్ రావు సిబ్బందికి లోతైన, ప్రయోగాత్మక (ప్రాక్టికల్) శిక్షణను అందించారు. కొత్త ఆధార్ నమోదు ప్రక్రియ, డెమోగ్రాఫిక్ మరియు బయోమెట్రిక్ అప్‌డేట్స్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సాంకేతికంగా ఎదురయ్యే సాధారణ లోపాలు, వాటిని సులువుగా సరిదిద్దే మార్గాలపై ఆయన విశ్లేషించారు. ఈ శిక్షణ ద్వారా క్షేత్రస్థాయిలో పని చేస్తున్న సిబ్బందికి పథకాల అమలుపై మరింత స్పష్టత ఏర్పడిందని, తద్వారా రానున్న రోజుల్లో ప్రజలకు మరింత వేగవంతమైన, నాణ్యమైన, పారదర్శకమైన సేవలు అందుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవో, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసం పాల్గొన్నారు.

## మార్చ్ 5వ తేదీ నుంచి ఉచిత భూముల రీ-సర్వే : రైతులు సహకరించాలని అధికారుల విజ్ఞప్తి




అడ్డతీగల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

అడ్డతీగల పరిసర ప్రాంతాల్లో ఈ నెల 5వ తేదీ నుంచి భూముల రీ-సర్వే కార్యక్రమం ప్రారంభం కానుందని తహసీల్దార్ దొరకయ్య, గ్రామ సెక్రటరీ రాంబాబు వెల్లడించారు. ఈ రెండవ విడత సర్వేలో మొత్తం 31 గ్రామాలకు చెందిన దాదాపు 30 వేల ఎకరాల భూమిని సర్వే చేయనున్నారు. 5వ తేదీన ప్రారంభమయ్యే ఈ సర్వే వారం రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 8 నుంచి 9 గంటల మధ్య ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు నిరంతరాయంగా కొనసాగుతుంది. గతంలో ఒక్కో సర్వే నెంబర్ గుర్తించడానికి రైతులకు రూ. 600 వరకు ఖర్చయ్యేదని, కానీ ఇప్పుడు ఈ ప్రక్రియను పూర్తిగా ఉచితంగా చేపడుతున్నామని అధికారులు తెలిపారు. మునుపటిలా చైన్లతో కాకుండా, మరింత పక్కాగా టేపుల ద్వారా ఈ కొలతలు జరగనున్నాయి. ఈ సర్వేను విజయవంతం చేయడానికి రైతులందరూ తమ సర్వే నెంబర్ల వివరాలతో వీఆర్ఓలకు పూర్తిగా సహకరించాలని అధికారులు కోరారు. ఒక సర్వే నెంబర్ సరిహద్దులను కొలుస్తున్న సమయంలో చుట్టుపక్కల ఉన్న సరిహద్దు రైతులు కూడా తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. సర్వే సమయంలో రైతులు తమ వద్ద ఉన్న వన్ బీ, పట్టాదారు పాస్ బుక్, ఎఫ్.ఎం.సి వంటి రికార్డులను తప్పనిసరిగా తీసుకురావాలి. ఒకవేళ భూమి యజమానులైన తల్లిదండ్రులు చనిపోయి పిల్లలు హక్కుదారులుగా ఉన్నట్లయితే, తప్పనిసరిగా డెత్ సర్టిఫికెట్ తో పాటు సంబంధిత ఫోటోలు మరియు ఆధారాలు తమ వెంట ఉంచుకోవాలి. ఈ సర్వే ప్రక్రియలోనే భూమికి అసలైన యజమానులు ఎవరు, సాగుదారులు (పంట దారులు) ఎవరు అనే విషయాలను స్పష్టంగా గుర్తించి నమోదు చేస్తారు. దీనితో పాటే అక్కడికక్కడే ఈ-కేవైసీ ప్రక్రియ కూడా పూర్తి చేయబడుతుంది. రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని పనులు ఒకేసారి పూర్తయ్యేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్లు కె. జ్యోతి (అడ్డతీగల-1), వి. మనోహర్ (అడ్డతీగల-2), వి. సూరిబాబు (గవరయ్యపేట) తదితరులు పాల్గొన్నారు. రైతులందరూ ఈ ఉచిత సేవను సద్వినియోగం చేసుకొని అధికారులకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## పోలవరం జిల్లాలో 'పాత' బోర్డుల దర్శనం.. ఎల్లవరం సచివాలయంలో అధికారుల నిర్లక్ష్యం

అడ్డతీగల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త




రంపచోడవరం కేంద్రంగా నూతన 'పోలవరం జిల్లా' ఆవిర్భవించి సుమారు రెండు నెలలు గడు స్తున్నా, ప్రభుత్వ కార్యాలయాల నామఫలకాలు మాత్రం ఇంకా పాత జిల్లా పేరుతోనే దర్శనమిస్తు న్నాయి. కొత్త జిల్లా ఏర్పడిన వెంటనే అన్ని ప్రభుత్వ కార్యాలయాల బోర్డులపై జిల్లా పేరును మార్చాలని ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కానీ క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ ఆదేశాలు ఆచరణకు నోచుకోవడం లేదు. ఇందుకు నిదర్శనంగా అడ్డతీగల మండలంలోని ఎల్లవరం గ్రామ సచివాలయాన్ని చెప్పుకోవచ్చు. ఈ సచివాలయం భవనంపై ఇప్పటికీ 'అల్లూరి సీతారామరాజు జిల్లా' పేరును తొలగించకపోవడం అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. రెండు నెలలు గడుస్తున్నా కనీసం బోర్డు మార్చడానికి కూడా స్థానిక అధికారులు చొరవ చూపకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయాలపై పాత పేర్లే ఉండటంతో పనుల నిమిత్తం వచ్చే సామాన్య ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. సంబంధిత పైస్థాయి అధికారులు స్పందించి, ఎల్లవరం సచివాలయంతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలపై ఉన్న పాత నామఫలకాలను తక్షణమే తొలగించి, నూతన 'పోలవరం జిల్లా' పేరుతో బోర్డులను ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## బాలికకు "హెల్పింగ్ హ్యాండ్స్" చేయూత



గూడెం కొత్తవీధి ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త).

మండలంలోని రామగెడ్డ గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన బాలిక అంగవైకల్యంతో బాధపడు తుందన్న సమాచారం తెలుసుకున్న నర్సీపట్నం శారదా స్కూల్ పూర్వ విద్యార్థులు, హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ ద్వారా బాలికకు వీల్ చైర్, రెండు జతలు బట్టలు, నగదుని హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి మల్లేశ్వరరావు ద్వారా సహాయం అందించారు. ఈ సందర్భంగా శారదా స్కూల్ పూర్వ విద్యార్థులు, ట్రస్ట్ సభ్యులు పుష్ప మరియు హెల్పింగ్ హ్యాండ్స్ సిబ్బందికి పాప తల్లిదండ్రుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## వారం రోజులుగా మొరాయించిన బి.ఎస్.ఎన్.ఎల్ టవర్

గూడెం కొత్తవీధి ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)



గూడెం కొత్తవీధి మండలం సిరిబాల గ్రామంలో వారం రోజులుగా చరవాహిని నిశబ్దమైంది. మారుమూల గ్రామాలు కావటంతో సిగ్నల్స్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సిరిబాల గ్రామానికి ఆనుకొని ఉన్న ఆరు గ్రామాలకు సిగ్నల్ లేకపోవటంతో అత్యవసర సమాచారం కూడా అందించుకునే మార్గం పోయిందని గ్రామస్థులు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బిఎస్ఎన్ఎల్ టవర్ మరమత్తులు చేయాలని కోరుతున్నారు.




## అమ్మవారి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

పాడేరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త



గిరిజన ఆరాధ్యదైవం కోరికలు తీర్చే కొంగు బంగారం పాడేరు శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ వారి సన్నిధిలో ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వంజంగి కాంతమ్మ, విశ్రాంత ఏటిఓ రొబ్బ నాగభూషణ్ రాజు, జెడ్పిటిసి రొబ్బ ఉషారాణి చేతులు మీదుగా అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. మైదాన ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు, ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ, బోణింగి వెంకటరమణ, కొణతాల సతీష్, కిల్లు చంద్రమోహన్ కుమార్, గూడెపు సూర్య ప్రకాష్ ,లకే రత్నా బాయ్, పలాసి రమణమ్మ జంపారంగి సత్తిబాబు,కూర రాము, పాల్గొన్నారు.

## చింతచెట్టు నుండి జారిపడి గిరిజన యువకుడుకి తీవ్రగాయాలు... కాకినాడ తరలింపు



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

అటవీ ఫలసాయ సేకరణ కోసం చింత చెట్టు ఎక్కి ఆకస్మాత్తుగా జారిపడటంతో గిరిజన కొండరెడ్డి తెగకు చెందిన యువకుడుకి తీవ్రగాయాలు అయ్యాయి. మారేడుబాక పంచాయితీ కోసూరివారివీధి గ్రామానికి చెందిన కోసూరి జోగిరెడ్డి (30) సం. మంగళవారం మధ్యాహ్నం గ్రామంలో గల చింతచెట్టు ఎక్కి జారిపడటంతో జడ్డంగి పి. హెచ్. సి కి ప్రవేటు వాహనంలో తీసుకొని వచ్చారు. పి. హెచ్. సి. డా. నాగార్జున వైద్య పరీక్షలను చేసి ఎడమ కాలు, ఎడమచేయి విరిగినట్లు ధ్రువీకరించారు. మెడ బాగం కూడా కదపలేని స్థితిలో ఉన్నట్లు స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి అన్నారు. అత్యవసర వైద్యానికి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. రాష్ట్ర గిరిజన సంఘ అధ్యక్షులు లోతా రామారావు జడ్డంగి పి. హెచ్. సి కి చేరుకొని జోగిరెడ్డి కుటుంబీకులను ప్రమాద వివరాలను అడిగి తెలుసుకొన్నారు. రాజవొమ్మంగి పి. హెచ్. సి అంబులెన్సు ద్వారా కాకినాడ తరలించారు. ఈకార్యక్రమంలో డా. నాగార్జున, లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు, కోసూరి అప్పలరాజు, స్టాఫ్ నర్స్ నాగలక్ష్మి, ఏ. ఎన్. యం. కుమారి, ఎఫ్. ఎన్. ఓ పాప, కోసూరివారివీధి గ్రామస్తులు పాల్గొన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు తప్పవు - సి.ఐ సుధాకర్

గూడెం కొత్తవీధి,ఫిబ్రవరి 25 (ప్రభాతవార్త)



మండలంలోని రింతాడ పంచాయతీ కట్టువీధి గ్రామంలో ప్రజలకు మైనర్లు (పిల్లలు) వాహనాలు అడిగితే బైకులు ఇతర వాహనాల తల్లిదండ్రులు ఇవ్వ వద్దని వాటివల్ల ప్రమాదాలు జరుగు తున్నాయని, పిల్లలకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని గూడం కొత్తవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మైనర్ అతి రాష్ డ్రైవింగ్ చేస్తున్నారని, లైసెన్స్ లేని వాహనదారులకు వాహనాలు ఇచ్చి ప్రమా దాలకు గురైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారునికి,వాహన యజమానికి కూడా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్ పిల్లలకు వాహనాలు కొనివ్వటం వంటి తప్పులు చేయరాదని, పిల్లలకు సర్దిచెప్తూ అవగాహన కల్పించాలని అన్నారు. గూడెం కొత్తవీధి సి.ఐ సుధాకర్, పాల్గొన్నారు.

## రెవెన్యూ సేవలపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు:

### ప్రజలకు పారదర్శక సేవలు అందించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్



పాడేరు/చింతూరు ఫిబ్రవరి24,ప్రభాతవార్త:

రెవెన్యూ శాఖలో పనితీరు మెరుగుపరచడం, ప్రజలకు పారదర్శక సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా ప్రజల నుండి వచ్చే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సిబ్బంది పనితీరును అంచనా వేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ రంపచోడవరం నుండి రెవిన్యూ నిర్వహణపై పాడేరు పోలవరం జిల్లాల రెవెన్యూ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ సేవ పొందిన అనంతరం ప్రజలకు వచ్చే కాల్స్‌లో నెగటివ్ ఫీడ్‌బ్యాక్ వస్తే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. మ్యుటేషన్లు, ఫ్రీ-లైన్ సర్వేలు, రేషన్ పంపిణీ వంటి కీలక అంశాలపై తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పాలనలో వేగం పెంచేందుకు తహసీల్దార్ కార్యాలయాల్లోని పాత రికార్డులన్నింటినీ తక్షణమే స్కానింగ్ చేసి డిజిటలైజేషన్ చేయాలని ఆదేశించారు. ఇకపై అన్ని ఫైళ్లను కేవలం 'ఇ-ఆఫీస్ ద్వారానే పంపాలని, ఫిజికల్ ఫైళ్లకు స్వస్తి పలకాలని స్పష్టం చేశారు. అలాగే అవసరమైన అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. గ్రామాల్లో డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించి ఈకెవైసి ప్రక్రియను పెండింగ్ లేకుండా వంద శాతం పూర్తి చేయాలి. జరుగుతున్న రీ-సర్వేలో ఎటువంటి తప్పులు దొర్లకుండా, సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రీ-సర్వేపై సిబ్బందికి ఉన్న సందేహాలను నివృత్తి చేసేందుకు, పనిలో నాణ్యత పెంచేందుకు జిల్లా రెవెన్యూ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక వర్క్ షాప్‌లు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజలకు జవాబుదారీగా ఉంటూ, రెవెన్యూ సేవలను ఎటువంటి జాప్యం లేకుండా అందించడమే ఈ సంస్కరణల ప్రధాన ఉద్దేశమని ఉన్నతాధికారులు వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా రెవెన్యూ అధికారి అంబేద్కర్, రెవెన్యూ డివిజనల్ అధికారి ఎంవిఎస్ లోకేశ్వరరావు, రెండు జిల్లాల రెవిన్యూ అధికారులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై ఏపీటీఎఫ్ దశాలవారీ పోరాటం

### 26,27 తేదీల్లో నిరసన కార్యక్రమాలు

పాడేరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త

12వ పీఆర్సీ కమిషన్ చైర్మన్‌ను నియమించి, మధ్యంతర భృతి 30శాతం,పెండింగ్ డిఎలు, ప్రకటించాలనీ, అన్ని రకాల బకాయిలు విడుదల చేయాలని నెలవారీ పదోన్నతులు,సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26వ తేదీన అరకు, చింతపల్లి మండల తాలూకా కేంద్రం ఏంఆర్ఓ కార్యాలయం వద్ద 27న పాడేరు ఐటిడిఎ కార్యాలయం ఎదుట నిరసన..దశాలవారీ పోరాటం చేస్తున్నట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రావుల జగన్ మోహన రావు, బౌడు గంగరాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## తప్పుడు పత్రాలు చూపించి రిజిస్ట్రేషన్ చేసిన నిందితులు అరెస్టు : నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ

నర్సీపట్నం,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త



నాతవరం మండలం లింగంపేట గ్రామంలో తప్పుడు పత్రాలు చూపించి రిజిస్ట్రేషన్ చేసిన ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశామని నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ తెలి పారు. నర్సీపట్నం రూరల్ పోలీస్టేషన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు తెలిపారు. నాతవరం మండలం లింగంపేట సర్వే నెంబరు 46లో గ్రామకంతం భూమిని కొందరు వ్యక్తులు అసైన్మెంట్ మెంబర్లు, ఎలక్ట్రికల్ మీటర్ మెంబర్లు కలిగిన వేరొక ప్రాంతంలో ఉన్న ఇళ్లను చూపించి గ్రామ పంచాయతీకి చెందిన ఖాళీ గ్రామకంతం భూమిని రిజిస్ట్రేషన్ చేశారన్నారు. దీనిపై గ్రామ పంచాయతీ కార్యదర్శి తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని నాతవరం ఎస్సై తారకేశ్వరరావుకు సోమవారం రాత్రి ఫిర్యాదు చేశారన్నారు. దీంతో కేసు నమోదు చేసి విచారణ చేసి లోకవరపు నూకరాజు, లోకవరపు కొండబాబు, లోకవరపు నారాయణమూర్తి, పైల సీతారామ నాగజమీలు, లోకవరపు వరహాలబాబులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం ఎస్సై తారకేశ్వరావు, తహశీల్దార్ చందన రేఖ, ఎంపిడిఒ ఎంఎస్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పీ4 సర్వే బంగారు కుటుంబాల రిజిస్ట్రేషన్స్

### హాజరు ఆధారంగా సచివాలయ సిబ్బందికి వేతనాలు చెల్లింపు : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్



పాడేరు/చింతూరు, ఫిబ్రవరి24, ప్రభాతవార్త

రోజువారీ హాజరు నమోదు చేయకుండా, సమయ పాలన లేకుండా, విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సచివాలయ ఉద్యోగుల వేతనాలు నిలిపి వేయాలని, పర్యవేక్షణ చేయని మండల స్థాయి సచివాలయ అధికారులకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు జిల్లా నోడల్ అధికారి పి.యస్. కుమార్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం పోలవరం జిల్లా, రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సచివాలయ సిబ్బంది శతశాతం హాజరు ఏకీకృత కుటుంబ సర్వే, సిటిజన్,ఈ కేవైసీ, మన మిత్రా కాంపెయిన్‌లో వెనుకబడిన జి.మాడుగుల యం.పి.డి.ఓ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఆరు మాసముల నుండి పనితీరు సక్రమంగా లేనందున అవసరమైతే యం.పి. డి.ఓ ను మార్చాలని జిల్లా పరిషత్ సి.ఇ.ఓ నుఆదేశించారు.పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా చేపట్టాలని, డిప్యూటీ యం.పి.డి.ఓలు, యం.పి.డి.ఓలు తరచుగా పర్యటించి, చెత్త నుండి సంపద కేంద్రాలను పరిశీలించాలని ఆదేశించారు. 100రోజులు పని దినాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై సమీక్ష చేశారు. వేతనా దారులకు పని కల్పించడం, పనిచేసిన వారికి సకాలంలో వేతనాలు చెల్లించడం, నిర్ణీత వేతనం చెల్లింపుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఏ.పి.ఓ లు, యం.పి.డి.ఓ లను ఆదేశించారు. ఐ గాట్ కర్మయోగి పోర్టల్ ద్వారా అన్ని శాఖలలో ఎక్కువ మంది ఉద్యోగా ఉన్న శాఖల్లో ఎక్కువ మందిని ఓటర్లు చేర్చే విధంగా, పరిపాలనా నిర్వహణ, జీవోలు, సాంకేతిక నైపుణ్యాం మెరుగుపరచుకోవడం కోసం ఆర్డీఓ ను ప్రతి వారం సమీక్షించి నిర్ణీత సమయంలో హోటల్లో నమోదును పూర్తి చేయాలని ఆదేశించారు.పీ4 ద్వారా బంగారు కుటుంబల రిజిస్ట్రేషన్స్ శత శాతం ఉండే విధంగా చూడాలని సిపిఓ ని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు జిల్లా నోడల్ అధికారి పి. యస్. కుమార్, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి చంద్రశేఖర్, డ్వామా ప్రాజెక్ట్ అధికారి విద్యాసాగర్, ఆర్.డి.ఓ లోకేశ్వర రావు, సిపిఓ, చీఫ్ ప్లానింగ్ అధికారి ప్రసాద్, రెండు జిల్లాల ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోస్, ఏపీవోలు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారిని కలిసిన అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు

పాడేరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:



అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడుని అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాసాడ ఈశ్వరరావు మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. సంఘ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మాసాడ ఈశ్వరరావుని విద్యాశాఖాధికారి దుశ్శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జరిగిన చర్చలో గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధి, పాఠశాలల బలోపేతం మరియు విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి పలు కీలక అంశాలపై డి.ఇ.ఓ ముఖ్యమైన సలహాలు, సూచనలు అందించారు. గిరిజన విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు సంఘం తరపున కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం పాడేరు జోన్ సెక్రటరీ చప్పలి యువరాజు, పెదబయలు జోన్ సెక్రటరీ పి.లింగన్న ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఐక్యంగా పోరాడండి - విజయం సాధించండి... ఐద్వా జిల్లా కార్యదర్శి పద్మ



ఎటపాక, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలను మంగళవారం ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ.పద్మ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టు స్థాయిలో గత రెండు రోజులుగా జరుగుతున్నాయని అన్నారు. 2023వ సంవత్సరం డిసెంబర్ నెలలో నలభై రెండు రోజులు చేసిన సమ్మె సందర్భంగా మీరు సాధించిన విజయాలు ఆచరణ రూపంలోకి రావాలంటే పోరాటం తప్పదన్నారు. ఈ నాటి వరకు అంగన్వాడీ కార్యకర్తలు ఐక్యంగా పోరాడి అనేక విజయాలు సాధించారని ఆమె అన్నారు. మీరు పోరాడి సాధించుకున్న ఫలాలు వృధా కాకూడదని అన్నారు. మీరు చేస్తున్న న్యాయమైన పోరాటానికి ఐద్వా పోలవరం జిల్లా కమిటీ తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని ఆమె అన్నారు. దీక్షల ప్రారంభానికి ముందు అంగన్వాడీ కార్యకర్తలు ఆమె దండలు వేసి ఈరోజు దీక్షను ప్రారంభించారు. అలాగే భవన నిర్మాణ కార్మిక సంఘం పోలవరం జిల్లా అధ్యక్షులు తోట శ్రీను కూడా దండలు వేసి ఈరోజు దీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఐ.వి. మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బడ్జెట్లో అంగన్వాడీలకు అన్యాయం జరిగిందని అన్నారు. అందుకే మార్చి 2న జరిగే ఛలో విజయవాడ కార్యక్రమం జయప్రదం చేయాలని ఐ.వి. పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.సూర్యకుమారి, జి.సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## పసిబిడ్డ కోసం చింతూరులో పరిమళించిన మానవత్వం.. పునర్విక కోసం దాతల విరాళాలు

చింతూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



పసిబిడ్డ ప్రాణాలను ఎస్ఎంఏ అనే వ్యాధి పిడిస్తుంది. ఆ బిడ్డ ప్రాణాలు రక్షించుకోవాలంటే రూ 16 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని, అంత స్తోమత ఆ చిన్నారి తల్లిదండ్రులకు లేదన్న విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. కర్నూలు జిల్లాకు చెందిన పునర్విక అనే 8 నెలల పాప ప్రాణాలను దక్కించుకోదానికి ఆ కుటుంబం కన్నీటి బాధ సోషల్ మీడియా ప్రసారం కావడంతో మానవత్వంతో చాలా మంది దాతలు చలించారు. సహాయం చేయాలన్న గుణం, ఆ తల్లిదండ్రుల కన్నీటి వేదన అర్థం చేసుకున్న చింతూరుకు చెందిన కొంతమంది యువకులు నడుం బిగించారు. గంట వ్యవధిలో సుమారు లక్ష రూపాయల విరాళాన్ని సేకరించి ఆ నగదు మొత్తాన్ని పునర్విక తల్లిదండ్రులకు అందజేయనున్నారు. పునర్విక విషయాన్ని తెలుసుకున్న చిరు వ్యాపారులు కూడా తమ వంతు ముందుకు వచ్చి విరాళాలను అందజేశారు, చాలామంది సోషల్ మీడియాలో ఆ కథనాన్ని చూసి చలించి ఆ ఫ్లెక్సీతో కూడా నగదును చెల్లించారు, ఏది ఏమైనా ఇటువంటి ఘటనలు బహిర్గతమైనప్పుడు మానవత్వంతో స్పందించి సహాయం చేయడానికి ముందుకు రావడం అనేది చాలా మంచి పరిణామం. ఆ పసి బిడ్డ ప్రాణాలను దేవుడు చల్లగా చూడాలని కోరుకుంటూ..

## కిడ్నీ వ్యాధితో వైద్యసేవలు పొందుతూ గిరిజన మహిళ మృతి

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం గ్రామానికి చెందిన గిరిజన మహిళ రెడ్డి గంగ (52) సం. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ సమస్యతో వైద్య సేవలు పొందుతూ 23 తేదీ మధ్యాహ్నం మరణించినట్లు కుమార్తె కమల తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు బి.పి.పరీక్షలు చేయకుండా ఇంజక్షన్లు చేశారని కమల ఆరోపించారు. వివరాలు ఇలా ఉన్నాయి. చెరుకుంపాలెం గ్రామానికి చెందిన రెడ్డి గంగ ఈనెల 12 తేదీన రంపచోడవరం వైద్యపరీక్షలకు వెళ్లగా కిడ్నీలు సమస్య ఉందని అన్నారని కమల వెల్లడించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో ఉండి వైద్యసేవలను పొందాలని వైద్యులు సూచించడంతో ఇంటికి తిరిగి వచ్చామన్నారు. 16 తేదీ యానాం ఆసుపత్రికి వెళ్లడం, అక్కడ నుండి కాకినాడ ఆసుపత్రిలో 20 తేదీన చేరామన్నారు. 23 తేదీన రక్తపుత సేకరణ అదే రోజు కనీసం బి. పి. పరీక్షలు చేయకుండా ఒకేసారి ఐదు ఇంజక్షన్ లు చేసారని మృతురాలి కుమార్తె కమల అన్నారు. కాకినాడ ఆసుపత్రిలో మాకున్న డబ్బులు వైద్యసేవలు అందించలేదని కమల ఆరోపించారు. మా అమ్మ చనిపోయిన తరువాత కిడ్నీ వ్యాధి అని చెప్పారని, రెండు కిడ్నీలు పాడయి పోయాయని అన్నారని కమల కన్నీటి పర్యంతమవుతోంది. ఈ విషయంపై జడ్డంగి పి. హెచ్. సి.డా. పావనిను ప్రభాతవార్త వివరణ కోరగా గంగ దీర్ఘకాలిక రక్తహీనత వలన వ్యాధి నిరోధక శక్తి లోపించి నిరుడు సమస్య తీవ్రత పెరిగి కిడ్నీలు పాడయి మరణానికి కారణమని అన్నారు. రెడ్డి గంగ మృతి పట్ల చెరుకుంపాలెం గ్రామపంచాయితీ సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, ఎంపిటిసి మీనవల్లి సుబ్బారావు, మార్కెట్ కమిటీ మెంబర్ గట్టు మాణిక్యంలు సంతాపం తెలిపారు.

## గంజాయితో పట్టుబడ్డ ఐదుగురు యువకులు కటకటాల్లోకి..

చింతూరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



గంజాయిని అక్రమ రవాణా చేస్తూ పోలీసులకు పట్టుబడ్డ ఐదుగురు యువకులు కటకటాల్లోకి ఊచలు లెక్కేస్తున్నారు. చింతూరు మండలం కల్లేరు సమీపంలో ఒడిస్సా సరిహద్దు వద్ద చింతూరు పోలీసులు మంగళ వారం తనిఖీలు చేపట్టగా, రెండు ద్విచక్ర వాహనాలపై వచ్చిన యువకులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని తనిఖీ చేశారు. వారి వద్ద ప్లాస్టిక్ కవర్లో దాచిన ఏడు కేజీల గంజాయి బయటపడటంతో ఐదుగురు యువకులను అదుపులోనికి తీసుకొని కేసు నమోదు చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలోఅరంగి లక్ష్మణ్, బాల మురుగన్ రాజు, మల్లూరి వినయ్ కుమార్, పోలకి సాయికుమార్, రెడ్డి విష్ణు లు పట్టుబడ్డారు. పట్టు బడ్డ ఏడు కేజీల గంజాయి విలువ సుమారు 3. 5లక్షల రూపాయలు ఉంటుందని ఎస్సై రమేష్ తెలిపారు, గంజాయితో పాటు రెండు ద్విచక్ర వాహనాలు యువకుల వద్ద ఉన్న మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## పొగమంచుతో బాటు నిద్రలేమి వల్లే కారు బోల్తా..



### జిల్లా రవాణా శాఖ అధికారి రాజేష్

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ఈనెల 20 తేదీ ఉదయం జడ్డంగి గ్రామ శివారున కారు బోల్తా పడి కొండపల్లి గ్రామానికి చెందిన బీరబోయిన సీతా రత్నం మరణించడం, మరో నలుగురు గాయాలు అయిన విషయం తెలిసిందే. ప్రమాద ప్రాంతంలో ఉన్న కారుని మంగళవారం పోలవరం జిల్లా రవాణా శాఖ అధికారి రాజేష్ పరిశీలించారు. పొగమంచు, నిద్ర లేమి వల్ల ప్రమాదం జరిగినట్లు గుర్తించామన్నారు. కారు కండిషన్ లో ఉందన్నారు. సి బుక్, ఇన్సూరెన్స్ కూడా ఉన్నట్లు వివరించారు. అనంతరం ప్రభాతవార్తతో మాట్లాడుతూ పోలవరం జిల్లా ఫిబ్రవరి నెలలో ప్రమాదాలు తీవ్రత తగ్గిందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కోసం సారధి అనే యాప్‌లో అప్ లోడ్ చేసుకోవాలని అన్నారు. కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్, పేర్లు మార్పు, ఇతర వాటికి వాహన్ అనే యాప్ లో అప్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డి.టి.ఓ రాజేష్, జడ్డంగి ఎస్.ఐ చినబాబు, ఏ. ఎస్. ఐ.సురేష్ పాల్గొన్నారు.

## బోధనలో ప్రత్యేకతతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు..

### ప్యానల్ ఇన్సిఫెక్షన్ అధికారి సాగిన రామరాజుపడాల్

గూడెం కొత్త వీధి ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త).



విద్యాబోధనలో ప్రత్యేకత కనబరిచిన ఉపాధ్యాయులకే గుర్తింపు ఉంటుందని ప్యానెల్ ఇన్స్పెక్షన్ అధికారి సాగిన రామరాజుపడాల్ అన్నారు. మండలంలోని పెదవలస గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నత పాఠశాలలో మంగళవారం సబ్జెక్ట్ ఉపాధ్యాయుల బోధన తీరు తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ పాడేరు ఉప సంచాలకులు ఆదేశాల మేరకు సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో విద్యాబోధన మెరుగుపరిచేందుకు సబ్జెక్టుల వారీగా తనిఖీలు నిర్వహించి వారికి అవసరమైన సలహాలు సూచనలు అందించేందుకు ప్యానెల్ ఇన్స్పెక్షన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. జికెవీధి, చింతపల్లి, కొయ్యూరు మండలాల్లో అన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమాన్నత పాఠశాలల్లో ఇతనిఖీలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. అందుకు ఒక్కో సబ్జెక్టుకు సంబంధించి ఒక్క ఉపాధ్యాయుడు ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందంలో ఉంటారని పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయులు చెప్పే విధానాన్ని పరిశీలించి ఆయా సబ్జెక్టు ఉపాధ్యాయులు తగిన సూచనలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా బోధన మెరుగుపడటంతో పాటు విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. తద్వారా పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. నిష్పక్షపాతంగా తనిఖీలు నిర్వహించి ఉపాధ్యాయుల తో పాటు విద్యార్థుల కు మేలు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదవలస గిరిజన సంక్షేమ ఆశ్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శెట్టి మూర్తి, ప్యానెల్ ఇన్స్పెక్షన్ బృందంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పీఎం జన్మన్ గృహాల బిల్లుల బకాయిలపై 27న ఛలో ఐటీడీఏ



గూడెం కొత్తవీధి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)

పీఎం జన్మన్, గ్రామీణ హౌసింగ్ లబ్దిదారులకు ప్రభుత్వం చెల్లించవలసిన బకాయి బిల్లుల కోసం చలో ఐటిడిఏ కార్యక్రమాన్ని, విజయవంతం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి, గాలికొండ ఎంపీటీసీ అంపురంగి బుజ్జిబాబు కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన, పిఎం జన్మన్, హౌసింగ్ త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వ అధికారులు పత్రిక ప్రకటనలు చేస్తున్నారు.. కానీ లబ్దిదారులు వారి యొక్క ఇల్లులను లబ్దిదారులు వర్షాలు ప్రారంభం కాకముందే ఇల్లును పూర్తి చేసుకోవాలని వారి అవకాశం మేరకు అప్పులు చేసి వివిధ స్టేజిలో ఇల్లును నిర్మాణం చేసుకుని ఎదురు చూస్తున్నారని తెలిపారు. బిల్లులు త్వరగా జరగక ఇల్లు పూర్తి చేయక ఉన్న ఇల్లును పీకి చాలా మంది గిరిజనులు చిన్న చిన్న పాకలు, పందిరిలు వేసుకొని ఉన్నారని అన్నారు. అలాగే గ్రామీణ హౌసింగ్స్ సంబంధించి ప్రభుత్వం మాటెలేదన్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో ఇల్లులను, ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్న, పిఎం జన్మన్‌కి, 1లక్ష రూపాయలు గ్రామీణ హసింగ్స్ , 75వేలు అదనంగా ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వాం నేటికీ చేయటం లేదని అన్నారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పెండింగ్ బిల్లులు , ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ తలపెట్టిన చలో ఐటిడిఏ కార్యక్రమాన్ని విజయవంతం చేయలని కోరారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు ఐదుగురు గైర్హాజరు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాత వార్త



రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికొన్నత కళాశాల ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రంలో మంగళవారం జరిగిన ఇంటర్ రెండో సంవత్సర తెలుగు పరీక్షకు ఐదుగురు విద్యార్థులు గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ షీలా తెలిపారు. మూడు కళాశాలల నుండి 269 మందికి 264 మంది హాజరు కావడం జరిగిందన్నారు. ఒకేషనల్ కోర్సు విద్యార్థులంతా హాజరైనట్లు వివరించారు. రాజవొమ్మంగి ఎస్. ఐ శివకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

## గొలుసు దుకాణాలపై దాడులు



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలంలోని గుట్టు చప్పుడు కాకుండా నడుపుతున్న గొలుసు దుకాణాలపై సోమవారం రాత్రి సీఐ మురళి ఆదేశాల మేరకు దాడులు నిర్వహించారు. మండలంలోని దేవవరం, గొడిచర్ల గ్రామాల్లో 29 మద్యం సీసాలు స్వాధీనపరచుకొని అమ్మకం దారులు పై కేసు నమోదు చేసినట్లు మహిళ ఎస్సై సాహిబా అంజుమ్ తెలిపారు. ఈ దాడుల్లో రాజు తోపాటు కానిస్టేబుల్ ఉన్నారు.

## ఆటవిడుపులో పాల్గొన్న ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు

చోడవరం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజులపాటు నిర్వహించ తలపెట్టిన ఎమ్మెల్యేల ఆటవిడుపు క్రీడా కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు లాంగ్ టెన్నిస్, క్రికెట్ పోటీలో పాల్గొనే ఉత్సాహంగా ఆడారు. ఈ కార్యక్రమాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు తదితరులు ప్రారంభిం చారు. నిత్యం బిజీగా ఉండే ఎమ్మెల్యేలు కూడా ఆటవిడుపు ఉండాలని వారిలో కూడా క్రీడా స్ఫూర్తి నింపాలన్న ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు.

## వేములపూడి మోడల్ స్కూల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్



నర్సీపట్నం,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త

నర్సీపట్నం మండలం వేములపూడి ఏపీ మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని ప్రిన్సిపల్ సంధ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ మార్చి 31వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. www.cse.ap.gov.in, www.apms.apcfss.in వెబ్ సైట్లో వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఏప్రిల్ 12వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

నర్సీపట్నం,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త



నర్సీపట్నం పరిధి గబ్బాడ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయ పడ్డారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పీనారిపాలెంకు చెందిన గరగ శ్రీనివాసరావు తన ద్విచక్రవాహనంపై ఏటి గైరంపేట వైపు వెళ్తుండగా గబ్బాడ వద్ద టిప్పర్ లారీ ఢీ కొట్టింది. లారీ చక్రాలు అతని కాళ్లపై వెళ్లడంతో రెండు కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి. వెంటనే అతన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి కేజీహెచ్కు తరలించారు. విషయం తెలుసుకున్న స్పీకర్ అయ్యన్న సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి ఆసుపత్రికి చేరుకుని వివరాలు ఆరా తీశారు.

## గురుకులాల్లో ప్రవేశానికి 8న రాత పరీక్ష.

నక్కపల్లి, (ప్రభాతవార్త)

నక్కపల్లి కేంద్రంలో ఉన్న డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలలో 6.7.8.9 తరగతులలో మిగిలిన ఖాళీలు భర్తీ కొరకు ప్రవేశ పరీక్ష ముందుగా ప్రకటించిన తేది మార్చి రెండవ తేదీకి వాయిదా వేస్తూ మార్చి ఎనిమిదో తేదీన నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఉషారాణి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయా) సంస్థ, అమరావతి వారి ఆద్వర్యంలో నడపబడుచున్న అవకావల్లి జిల్లాలో గల డా.బి.ఆర్ అంబేద్మల్ గురుకులం( బాలికల) నక్కపల్లి పాఠశాలల్లో 2026 – 2027 విద్యా సంవత్సరమునాకు గాను 6.7.8, 9 తరగతులలో మిగిలియున్న సీట్ల భర్తీ కొరకు జరుగు--తున్న ప్రవేశ పరీక్ష తేది మార్చడం జరిగిందని పేర్కొన్నారు .

## కంచె చేను మేసింది!

### వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి వెంకన్న ఆరోపణ



అనకాపల్లి,పిబ్రవరి24:( ప్రభాత వార్త)

జిల్లా కలెక్టరే దేవుని మాన్యం ను ప్రైవేటు వ్యక్తులకు కట్ట బెట్టడం అంటే కంచె చేను మేసి నట్లు ఉందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న పేర్కొన్నారు మంగళవారం అయిన ప్రకటన విడుదల చేసారు అనకాపల్లి నడి బోడ్డున ఎన్టీ ఆర్ మార్కెట్ యార్డ్ కోసం 30,37 ఎకారాలు ప్రభుత్వం భూమి సేక రించి భూ సేకరణలో పోయిన భూమి పోగా 1.38 ఎకరాల భూమి దూరి కామమ్మ సత్రం పేరిటే మిగిలి ఉన్న.ఈ భూమి దేవదాయ శాఖ ఆధీనంలో ఉన్నట్టుగా 22 ఏ రికార్డులు చెబుతున్నాయని తెలిపారు. అయితే కొంత మంది అక్రమార్కులు గత 30 ఏళ్లగా ఈ భూమిని కాజేసే ప్రయత్నం లోనే ఉన్నారని అన్నారు. కానీ ఉమ్మడి విశాఖ కలెక్టర్లుగా వ్యవహరించిన వాళ్లెవరూ ఈదేవుని భూముల జోలికి పోలేదని అయితే ఈ భూమిని కాజేసే కుట్రలో భాగంగా సెప్టెంబర్ 6, 2022 న కాండ్రేగుల చినతల్లి పేరుతో ఈ భూమిని 22 (ఏ) నుంచి తొల గించాలని కలెక్టర్ కు ఒక దరఖాస్తు వచ్చింద న్నారు. అయితే అప్పటి కలెక్టర్ దీనిపై స్పందించ లేదని తెలిపారు కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ దరఖాస్తును జిల్లా కలెక్టర్ బయటకు తీసి దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపించి. జూన్ 21, 2024 న అనకాపల్లి తహసీల్దార్ నుంచి తనకు కావాల్సిన విధంగా రిపోర్ట్ రప్పిం చుకుని. అదే విధంగా మరో వారం రోజుల్లో ఆర్డీవో నివేదికను కూడా విజయ కృష్ణన్ రాయించేశారని తెలిపారు.అప్పటికే ఈ భూమి దేవదాయ శాఖ ఆస్తి కింద టైటిల్స్ ఖాయం చేస్తూ ఎండోమెంట్ డిప్యూటీ కమిషనర్ తో పాటు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు కూడా అమల్లో ఉన్నప్పటికీ వాటిని కలెక్టర్ ఖాతరు చేయకుండా. దేవదాయ శాఖ ప్రమేయం లేకుండానే తన ఆధీనంలో పని చేసే ఆర్డీవో, మార్కెటింగ్ శాఖ ఏడీ, జోసల్ కమిషనర్,ను తహసీల్దార్లుతో కూడిన జాయింట్ ఇన్స్పెక్షన్ చేయించేసారని పేర్కొన్నారు. అంటే కలెక్టర్ ఒక ప్రైవేట్ పార్టీకి లబ్ధి చేకూర్చడం కోసం దేవదాయ శాఖను పూర్తిగా పక్కన పెట్టేసి నట్టు బలంగా కనిపిస్తుందని అన్నారు ఇదే స్పీడు సామాన్యులకు సంబంధించినటువంటి 22–ఏ ఫైళ్ళ విషయంలోను జిల్లా కలెక్టర్ చొరవ చూపించ లేక పోతు న్నారని పేర్కొన్నారు, ప్రతి సోమవారం కలెక్టరేట్ చుట్టు తిరుగుతూ పీజిఆర్ఎస్ లో వందలాది మంది ధరఖాస్తులు పెట్టుకుని కన్నీరు కారుస్తూనే ఉన్నారని తెలిపారు దేవరాపల్లి మండల కేంద్రంలో సర్వే నెంబరు 280, 280/1 281/1,లలో కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు స్వాదినం చేసు కోవాలని ఎన్నిసార్లు పిర్యాదు చేసిన అక్రమణ దారుని రక్షించే ప్రయత్నంలో రెవెన్యూ అధికారులు ఉన్నారని తెలిపారు జిల్లా కేంద్రంలోనే దూరి కామమ్మ సత్రానికి చెందిన ఈదేవదాయ శాఖ భూమి విలువ దాదాపు 40 కోట్ల రూపాయలు ఉంటుందని. ఈ భూమిని కాజేయడం కోసం ప్రైవేట్ వ్యక్తులు చేసిన ప్రయత్నానికి ప్రభుత్వ ఆస్తులు కాపాడాల్సిన కలెక్టర్ ఏ ఈవిధంగా సహాయ పడ్డారో, ఆమె ఇచ్చిన ఆర్డర్ను చూస్తే అర్ధ మౌవుతుందని తెలిపారు దేవదాయ శాఖ భూములపై ఉత్తర్వు లిచ్చే అధికారం కలెక్టర్క్ లేనే లేదని.తెల్చి చేప్పారు ఎండో మెంట్ అదికారులకు మాత్రమే ఇటువంటి ఆర్డర్ ఇచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు అయితే జిల్లా కలెక్టర్ ఈ భూముల్ను ఇచ్చిన ఉత్తర్వులు పరిశీలించినప్పుడు సర్వే 1539/55 2.49 ఎకారాలకు తన అదికారాన్ని మొత్తం ఉప యోగించి భూమి ఇనామ్ వెట్ కింద ఉంది. ఎస్ఎఫ్ఏ ప్రకారం ఈ భూమి రైతు వారీ మెట్టు అని ఉందని. ఇందులో 1.38 ఎకరాల భూమి ఐజు= ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ అధీనంలో వారి ప్రహరీ గోడ లోపల ఉందని. ఇప్పుడు ఈ భూమిని 22–ఏలో నోటి ఫై చేయాలని ఇన్స్పెక్షన్ అధికారులు సూచించారని అన్నారు ఏదయితే కాండ్రేగుల చినతల్లి 22–ఏ నుంచి 1.11 ఎకరాల భూమిని మినహాయిం చాలని అడుగుతుందో అది ఇక్కడ వర్తించదని' కలెక్టర్ తన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారని తెలిపారు అంటే చిన తల్లి అడిగిన భూమికి 22–ఏ వర్తించదు అని స్పష్టంగా తీర్పు ఇచ్చేశారని తెలిపారు.పైగా ఈ చిన తల్లి భర్త ఈభూమికి ఒకప్పుడు కౌలుదారుడు మాత్రమే గానీ యజమాని కానే కాదని. కేవలం చిన తల్లికి లబ్ధి చేకూర్చడం కోసం కోట్లాది రూపాయల విలు వైన దేవదాయ శాఖ భూమిని ధారాదత్తం చేసే పనిని కలెక్టర్. పూను కున్నారని తెలిపారు కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వుల్ని చూసి దేవ దాయశాఖ అధికారులు కంగుతింటున్నారని తెలిపారు గత ముప్పై ఏళ్ళ నుంచీ ఈ భూమి దేవదాయ శాఖదే అన్న విషయం అందరికీ తెలిసిందెనని తెలిపారు జిల్లా కలెక్టర్ నియమించిన జాయింట్ ఇన్స్పెక్షన్ కమిటీ ఎందుకు ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేసిందని తన పరిధిలో లేని భూమిని 22 ఏ నుంచి మినహా యించే పనికి కలెక్టర్ ఎందుకు అంత శ్రద్ధ చూ పించారని ప్రశ్నించారు? దీనిపై సమగ్ర విచారణ జరపాలని కంచె చేనుమేసినట్లు ప్రభుత్వ హస్తులు కాపాడ వలసిన జిల్లా కలెక్టర్ ఈవిదమైన చర్యలకు పూను కోవడం ప్రజల్లో ఐఏఎస్ అదికారులపై విశ్వాసం పోతుందని వెంకన్న అప్రకటనలో స్పష్టం చేశారు.

## గణితం ఒలింపిక్స్‌లో వర్షితకు రాష్ట్రస్థాయిలో ఆరో ర్యాంకు

### అభినందించిన ఉపాధ్యాయులు..



నక్కపల్లి రూరల్/ అడ్డు రోడ్డు, (ప్రభాతవార్త)

స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న పూడి వర్షిత్ 52వ గణిత ఒలింపిక్స్ లో రాష్ట్రస్థాయిలో సబ్ జూనియర్స్ నుంచి పాల్గొని రాష్ట్రస్థాయిలో ఆరో ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా వర్షితని ఆర్ వి ఆర్, జెసి ఇంజనీరింగ్ కాలేజ్ గుంటూరుకు చెందిన అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. ఆ సందర్భంగా ఆమెకు మెడలను అందజేశారు. ఆరో ర్యాంకు సాధించిన వర్షితను కళాశాల ప్రిన్సిపాల్ ఉషారాణి, వైస్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తోపాటు గణిత ఉపాధ్యాయులు, పలు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు.

## విశాఖ నగర సుందరికరణకు రాత్రి పారిశుధ్యం

### వీధి దీపాల నిర్వహణే కీలక పాత్ర - రాత్రి పారిశుధ్యం, వీధి దీపాల నిర్వహణపై జీవీఎంసీ కమిషనర్ ఆకస్మిక తనిఖీ



విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :

విశాఖ నగర సుందరికరణకు రాత్రి పారిశుధ్యం,వీధి దీపాల నిర్వహణే కీలక పాత్ర అని, నగరంలోని రాత్రి వేళల్లో పారిశుధ్యం , వీధి దీపాల నిర్వహణపై జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. సోమవారం ఆయన తెలుగు తల్లి ఫ్లైఓవర్ పరిసరాలు, జగదాంబ జంక్షన్ నుండి పూర్ణ మార్కెట్ వరకు విస్తరించిన ప్రాంతం, బీచ్ రోడ్డు, ఎంవిపి కాలనీ,అప్పు ఘర్ సమీప ప్రాంతాలలో ఫీల్డ్ స్థాయిలో రాత్రిపూట జరుగుచున్న పనులను తనిఖీ చేస్తూ సమీక్షించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులతో కమిషనర్ ప్రత్యక్షంగా మాట్లాడుతూ, విశాఖ నగర సుందరీకరణకు ముఖ్యంగా నిత్యం రాత్రి పూట నిర్వహిస్తున్న రోడ్లు, ఫుట్ పాత్ లు, బహిరంగ ప్రదేశాలు లు,కాలువల పరిశుభ్రత,పారిశుధ్య పనులు, వీధి దీపాలు నిర్వహణ ఎంతో కీలకమన్నారు. పారిశుధ్య కార్మికులు విధులను నిబద్ధతతో , నిజాయితీతో నిర్వహించాలని ప్రోత్సహించారు. రాత్రి వేళల్లో నగర పరిశుభ్రతను కాపాడడంలో వారి పాత్రను ప్రశంసిస్తూ, రాత్రి పారిశుధ్య సిబ్బంది కృషిని అభినందించారు. పారిశుధ్య కార్మికులకు విధి నిర్వహణకు అవసరమగు పరికరాలు లోటు లేకుండా సమకూర్చాలని , వాణిజ్య సముదాయాల వ్యర్థాల సేకరణను మరింత బలోపేతం చేసి, వ్యాపారులు వ్యర్థాలను బయట పడవేయకుండా నిత్యం జేబీఎంసీ వాహనాలకు అందించేలా అవగాహన పరుస్తూ పర్యవేక్షించేయాలని ,వీధి దీపాల నిర్వహణ , సమర్ధవంతమైన పనితీరును పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు.విశాఖ నగరంలో పారిశుధ్యం , వీధి దీపాలు నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా నిరంతర పర్యవేక్షణ జరుపుతూ విశాఖ నగరాన్ని మరింత సుందరీకరణతో అభివృద్ధి పథంలో తీర్చిదిద్దేందుకు జివిఎంసీ అధికారులు ,ఉద్యోగులు, సిబ్బంది చిత్తశుద్ధితో విధి నిర్వహణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

## విశాఖ హోం గార్డుల 'బి' కేటగిరీ పోస్టులకు దరఖాస్తులు

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



విశాఖ నగరానికి చెందిన అభ్యర్థుల నుంచి హోం గార్డుల స్వచ్ఛంద సేవలో 'బి' కేటగిరీ (టెక్నికల్ ఇతర ట్రేడ్స్) కింద మొత్తం 32 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వాని స్తున్నట్లు విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు.. వీటిలో సాధారణ టెక్నికల్ ట్రేడ్స్‌కు 19 పోస్టులు, సైబర్ క్రైమ్ దర్యాప్తు సహాయానికి 12 పోస్టులు, కంప్యూటర్ హార్డ్‌వేర్ రిపేర్‌కు ఒక పోస్టు ఉన్నాయి. ఎంపికైన వారికి రోజుకు రూ.710 విధి భత్యం చెల్లించనున్నారు.

### అర్హతలు

విశాఖపట్నం నగర నివాసులే దరఖాస్తు చేయాలి. వయస్సు 21--50 సంవత్సరాల మధ్య ఉండాలి. మంచి ప్రవర్తన, సంతృప్తికరమైన పూర్వచరిత్ర, వైద్యపరమైన దృఢత్వం తప్పనిసరి. ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ ఉండదు. అయితే నిపుణుల కమిటీ నిర్వహించే 100 మార్కుల పరీక్షలో అర్హత సాధించాలి. పురుషులు, మహిళలు ఇద్దరూ దరఖాస్తు చేసుకోవచ్చు.

### విద్యార్హతలు

సాధారణ టెక్నికల్ ట్రేడ్స్ (19) పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిగ్రీ, హెవీ మోటార్ వాహన లైసెన్సుతో ఎస్ఎస్‌సీ (డ్రైవర్), ప్లంబర్/ఎలక్ట్రిషియన్/ఏసీ మెకానిక్ ట్రేడ్స్‌లో ఐటీఐ సర్టిఫికేట్ ఉండాలి..అలాగే సైబర్ క్రైమ్ సహాయం (12) పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారు బీటెక్/బీఈ (సీఎస్ఈ/ఐటీ/ఈసీఈ/ఈఈఈ), బీసీఏ/ఎంసీఏ/బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్/ఐటీ/ఎలక్ట్రానిక్స్) లేదా కంప్యూటర్/ఐటీ సంబంధిత డిప్లొమా. ఇంగ్లీష్‌లో మాట్లాడటం, వ్రాయడంలో ప్రావీణ్యం అవసరం అయి ఉండాలి..అలాగే కంప్యూటర్ హార్డ్‌వేర్ రిపేర్ (1) పోస్ట్ కు దరఖాస్తు చేసుకునేవారు గుర్తింపు పొందిన సంస్థ నుంచి కంప్యూటర్ హార్డ్‌వేర్ రిపేర్‌లో ఐటీఐ సర్టిఫికెట్ పొంది ఉండాలి.

### దరఖాస్తు విధానం

ఫిబ్రవరి 25 నుంచి మార్చి 4, 2026 వరకు సూర్యాబాగ్‌లోని పోలీస్ కమిషనర్ కార్యాలయం ఇన్‌వర్డ్ విభాగంలో బయోడేటాతో దరఖాస్తులు సమర్పించాలి.

### షెడ్యూల్

దరఖాస్తుల చివరి తేదీ 04-03-2026,సర్టిఫికెట్ల పరిశీలన 05-03-2026 న నిర్వహిస్తారు. తదుపరి పరీక్షల తేదీలు తరువాత తెలియజేస్తారు. పరిశీలన సమయంలో విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్, జిరాక్స్ ప్రతులను తీసుకురావాలని అధికారులు సూచించారు.

## హైకోర్టు నూతన న్యాయమూర్తి బాలాజీకి సత్కరించిన సీనియర్ న్యాయవాది డాక్టర్ మజ్జి



గరివిడి ఫిబ్రవరి,24 ప్రభాత వార్త

రాష్ట్ర హైకోర్టు నూతన న్యాయమూర్తి గా బాధ్యతలు చేపట్టిన మేడమిల్లి బాలాజీకి గరివిడికి చెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది డా.మజ్జి సూరిబాబు దుస్సాలువ తో ఘనంగా సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. నూతనంగా న్యాయమూర్తి పీఠాన్ని అధిష్టించిన బాలాజీ కి ఆయన సాదర స్వాగతం పలికారు. డాక్టర్ మజ్జి సూరిబాబు తో పాటు హైకోర్టు న్యాయవాదులు సువ్వాడ వెంకట దివ్య హరిత, మజ్జి వెంకట సూర్య రచన లు కూడా న్యాయమూర్తి కి సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## ప్రశాంతంగా ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక

### పారదర్శకంగా ఫీల్డ్ అసిస్టెంట్‌లు విధులు నిర్వహించాలి- డుమా పిడి శారదా దేవి

గరివిడి ఫిబ్రవరి,24 ప్రభాత వార్త



గరివిడిలో మంగళవారం నిర్వహించిన ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. 1.04 .2024 నుండి 31.03.2025 వరకు 1488 పనులకు గాను 27 కోట్ల 36 లక్షలు 48 వేల 796 రూపాయలు నిధులు ఖర్చు చేశారు.మండలంలో 30 గ్రామ పంచాయతీలు 17 హేబిటేషన్ లలో చేపట్టిన ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ పనులకు గాను 27 కోట్ల నిధులు వ్యయం చేశారు. ఈ నేపథ్యంలో నవంబర్ 1 2025 నుండి 2026 ఫిబ్రవరి,5 వరకు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి ఉపాధి పనులు నిర్వహణ, వేతన దారులకు అందిన పైకం, ఏ మేరకు పనులు జరిగాయో పరిశీలన,నిధులు ఖర్చు తదితర అనేక అంశాలపై నిర్వహించిన తుది పరిశీలన అనంతరం మంగళవారం జరిగిన ప్రజావేదిక కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో నిర్వహించారు. ప్రజా వేదిక సభ లో పాల్గొన్న జిల్లా జల యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్.శారదా దేవి మాట్లాడుతూ ఉపాధి క్షేత్ర సహాయకులు నిబద్ధతతో పారదర్శకంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎటువంటి అవినీతి కి తావివ్వకూడదని ఆమె స్పష్టం చేశారు. కాగా బొండ పల్లి ఫీల్డ్ ఆసిస్టెంట్ ఉపాధి వేతన దారులకు శత శాతం పనిదినాలు కల్పించడం పట్ల పిడి ఫీల్డ్ ఆసిస్టెంట్ ని అభినందించారు. ప్లాస్టిక్ బాటిల్ లను వినియోగించ వద్దని ఆమె పేర్కొన్నారు. ప్రజా వేదికలో ఎంపిపి మీసాల విజయ లక్ష్మి, ఎంపిడిఓ ఎం వి బి సుబ్రహ్మణ్యం, మాజీ ఏ ఎం సి చైర్మన్ మీసాల విశ్వేశ్వర రావు, వైస్ ఎంపీపీ గుడివాడ వెంకట శ్రీరాములు నాయుడు, అంబుడ్స్ మెన్ యాకూబ్ బాషా, విజిలెన్స్ అధికారి పి.వెంకట రమణ రావు,పి ఈ కె.బానోజీ, ఏ పి ఈ నారాయణ రావు, ఏపీవో కనక రాజు వివిధ పంచాయతీల సర్పంచ్‌లు, ఉపాధి క్షేత్ర సహాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ నిందితులపై చర్యలు చేపట్టాలి

### రజక సంఘం జిల్లా అధ్యక్షుడు భాస్కరరావు డిమాండ్



నెల్లిమర్ల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో చాకలి చంద్రకళను, ఆమె కుటుంబ సభ్యులను దారుణంగా కొట్టిన నిందితులను కఠినంగా శిక్షించాలని విజయనగరం ఉమ్మడి జిల్లా రజక కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు తంగేటి భాస్కరరావు డిమాండ్ చేశారు. నెల్లిమర్లలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ దాడిలో కాలితో తన్నినందుకు రెండు నెలల చిన్నారి మృతి చెందిందని అన్నారు. బాధితులు ఫిర్యాదు చేసినా కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రకుల నాయకులకు భయపడి పోలీసులు పట్టించుకోకపోవడం విచారకరమని భాస్కరరావు ఆవేదన చెందారు.దీని మూలంగా ఈ నెల 25న బుధవారం భారీ ఎత్తున ర్యాలీ తీసి రజకులకు తగు న్యాయం చేసేంతవరకు పోరాడుతామని భాస్కరరావు స్పష్టం చేశారు. కూటమి పార్టీల పెద్దలు గతంలో ఇచ్చిన హామీ మేరకు రజకులను ఎస్సీల జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## పెన్షనర్ల సంఘ అధ్యక్షుడుగా యజ్జిపురపు

గరివిడి ఫిబ్రవరి,24 ప్రభాత వార్త



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పెన్షనర్ల సంఘ గరివిడి శాఖ అధ్యక్షునిగా సీనియర్ ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర నాయకులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత యజ్జిపురపు సత్యం ఎన్నికయ్యారు. రాబోయే మూడు సంవత్సరాల కాలానికి ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో సత్యం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. అలాగే సంఘ కార్యదర్శిగా బి.మోహన రావు, కోశాధికారి గా కె. పైడినాయుడు, గౌరవాధ్యక్షులుగా జమ్ము మహాలక్ష్మి నాయుడు, సహ అధ్యక్షునిగా వి వి ఎస్ ఎస్ ఎన్ గుప్తా, కార్యనిర్వాహక కార్యదర్శి గా మీసాల వెంకట రమణ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా జిల్లా శాఖ అధ్యక్షుడు పెద్దింటి అప్పారావు, కార్యదర్శి నారాయణ ల సమక్షంలో ఎన్నికలు జరిగాయి.

## మట్టి దొంగలు గ్యాంగ్‌పై కలక్టర్ చర్యలు తీసుకోవాలి..!

### జనసేన నాయకులు అడ్వకేట్ రేగు మహేష్ -రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాష్



సాలూరు పిబ్రవరి 24 ప్రభాతవార్త

గత వైసీపీ సర్కార్‌లో మట్టి ఇంకా ఇసుక అక్రమంగా కొల్లగొట్టి ప్రభుత్వ ఖజానాకు చిల్లుపెట్టిన మాఫియా గ్యాంగ్ పై విరుచుకుపడ్డ టీడీపీ నాయకులు ఇప్పుడు వారి కూటమి ప్రభుత్వంలో అర్ధరాత్రి మట్టి అలాగే ఇసుకను తరలిస్తుండగా టీడీపీ నేతలు కళ్ళకు గంతలు కట్టుకుని కూర్చున్నారా అని జనసేన నాయకులు అడ్వకేట్ రేగు.మహేష్ అలాగే రాష్ట్ర రిపబ్లికన్ ఇన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాష్ విమర్శించారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతు ఈమధ్య మట్టి దోపిడీ ఇంకా ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని పలు పత్రికల్లో అలాగే సాలూరు చరవాణి గ్రూపులలో హల్చల్ చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే రెవెన్యూ అధికారులను దీనిపై ప్రశ్నిస్తే కల్లబొల్లి మాటలు చెబుతున్నారని ఆక్షేపించారు.అందువలన అన్ని ఆధారాలతో ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని అడ్వకేట్ రేగు మహేష్ ఇంకా రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ కార్యదర్శి గొంప ప్రకాష్ క్లారిటీ ఇచ్చారు.

## రామాలయ నిర్మాణానికి బంగార్రాజు రూ.50 వేల విరాళం

భోగాపురం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మండలం లోని గుడివాడ గ్రామంలో జరుగుతున్న నూతన రామాలయ నిర్మాణానికి ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు 50 వేల రూపాయల విరాళాన్ని అందజే శారు. పోలిపల్లిలోని తన స్వగృహం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం ఈ మొత్తాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ సర్పంచ్ చిల్ల సురేష్ రెడ్డి ,గ్రామ టీడీపీ అధ్యక్షులు పరశురామ్ ,టీడీపీ నాయకులు రాంపైడి తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి కోసం కృషి చేస్తా ఎంపీడీఓ అల్లు భాస్కరరావు



లక్క వరపు కోట ఫిబ్రవరి 24 ప్రభాత వార్త

లక్క వరపు కోట మండల అభివృద్ధి కి మండల నాయకులు అధికారుల ప్రజల సహకారం తో తన వంతు కృషి చేస్తాను అని నూతన ఎంపీడీఓ గా బాధ్యతలు స్వీకరించిన అల్లు భాస్కరరావు తెలిపారు తాను ఈ ఓ పి ఆర్ డి గా బొబ్బిలి మండలం లో అలాగే పలు మార్లు ఇంచార్జి ఎంపీడీఓ గా బాధ్యతలు నిర్వహించిన అనుభవం ఉందని ఎల్ కోట కి ఎంపీడీఓ ప్రమోషన్ రావడం ద్వారా వచ్చాను అని తాను పూర్తి గా క్షేత్ర స్థాయి లో గ్రామాలలో పర్యటన చేసి సమస్యలు తెలుసు కుని అందరి సహకారం తో వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తాను అన్నారు

## తమ తమ ప్రాంతాల్లో బాల్యవివాహాలు నిర్మూలనకై అవగాహన కల్పించాలి

### జిల్లా బాలల సంరక్షణ విభాగం లీగల్ అధికారి శ్రీధర్

పాచిపెంట ఫిబ్రవరి 24 ప్రభాత వార్త



బాల్యవివాహాలు నిర్మూలనకై విద్యార్థినీ విద్యార్థులు తమ తమ గ్రామాల్లో ఆడపిల్లల కన్న తల్లిదండ్రులకు అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా బాలల సంరక్షణ విభాగం లీగల్ కం ప్రొబిషన్ అధికారి శ్రీధర్ అన్నారు. బాల్య వివాహాలపై అవగాహన సదస్సులు జిల్లా కలెక్టర్ ఎన్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డిఆదేశాల మేరకు ఏర్పాటు చేశామన్నారు. మండలంలో మంగళవారం కర్రీవలస కొత్తవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. బాల్యవివాహాలపై అనర్థాలను వివరిస్తూ ప్రస్తుత రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు ఏ విధంగా పరిష్కరించుకోవాలని వారి హక్కులపై అవగాహన కల్పించారు. అదేవిధంగా ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు దృష్టి సారించి అనారోగ్యానికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పార్వతి సూచించారు . వివిధ చట్టాలపై మరియు అనర్థాలు గూర్చి, పోక్స్ చట్టం 2012 కింద మంచి స్పర్శ--చెడు స్పర్శ , టీనేజ్ గర్భధారణ వల్ల కలిగే నష్టాలు, మహిళలపై వేధింపులు, పోలీస్ సేవలు, వన్ స్టాప్ సెంటర్ సేవలు మరియు మిషన్ వాత్సల్య కార్యక్రమాలపై సమగ్ర , బాలబాలికలు లైఫ్ స్కిల్స్ పౌష్టికాహారం, ఆరోగ్యము మరియు విద్య,అవగాహన కల్పించారు. ముందుగా విద్యార్థినీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగ కౌన్సిలర్ నాయుడు, ఔట్‌రీచ్ వర్కర్ ఆర్. హరికృష్ణ, వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తారపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



రామభద్రపురం మండలం ప్రభాతవార్త

తారపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి అమర శివ మాట్లాడుతూ రైతులు భూమి ఆరోగ్యం కాపాడుకోవాల్సిన తీసుకొని జాగ్రత్తలు అదేవిధంగా పచ్చిరొట్ట ఎరువులు ఉపయోగాలు మరియు నానో యూరియా వాడే విధానం గురించి తెలిపారు అదే విధంగా పంట నమోదు వలన కలిగే ఉపయోగాలు,ఇ్రాఖీ= రైతు నమోదు అదేవిధంగా కేంద్ర రాష్ట్ర పథకాలు అయినటువంటి అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకాలపై అవగాహన కల్పించాము ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది బి మాధురి వ్యవసాయ విస్తరణ అధికారి జి శరత్ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లారమ్మ జాతర మహోత్సవం

### భక్తులతో కిక్కిరిసిన అమ్మవారి ఆలయం

శృంగవరపుకోట,ఫిబ్రవరి24,ప్రభాతవార్త..



ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి చెందిన ఎస్.కోట నియోజకవర్గంలోని జామి మండల కేంద్రలో ఉన్న ఎల్లారమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమం మంగళవారం అత్యంత ఘనంగా జరిగింది.ముందురోజు సోమవారం తొలేళ్ళ ఉత్సవంతో ప్రారంభమైన జాతర మహోత్సవం మంగళవారంతో ఘనంగా ముగిసింది.ఈనెల 25 బుధవారం చిన్న తీర్థంతో అమ్మవారి జాతర మహోత్సవం పూర్తిగా ముగియనుంది.ఇక మంగళవారం జరిగిన జాతర మహోత్సవంలో అమ్మవారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, పంచాయతీ సిబ్బంది ఘనంగా ఏర్పాట్లు చేశారు.అలాగే ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ ఆర్.గోవిందరావు ఆధ్వర్యంలో 200మందితో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.అదేవిధంగా సీసీ కెమెరాల అమర్చి గట్టి నిఘా ఏర్పాటు చేశారు.అలాగే జాతరలో జామి పీహెచ్ సీ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.జాతర సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.అమ్మవారి జాతరకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చినట్లు తెలుస్తోంది.మొత్తం మీద సంభందిత శాఖల అధికారులు అందరూ సమన్వాయంతో పనిచేసి జాతర మహోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.

## ఘనంగా చిన్నమ్మ తల్లి అమ్మవారి పండగ



రామభద్రపురం, ఫిబ్రవరి24,ప్రభాతవార్త..

రామభద్రపురం గ్రామంలో చిన్నమ్మ తల్లి అమ్మవారి పండగ మంగళవారం ఘనంగా జరిగింది. ఉదయం నుండే చుట్టూ ప్రక్కల గ్రామాల భక్తులు క్యూ లైన్ లో నిలబడి అమ్మవారికి ప్రత్యేక పూజ లునిర్వహించి దర్శించుకున్నారు. అలాగే అమ్మవారి ఘటాలను పలు వీధుల్లో ఊరేగింపు జరిపి డీజే, చిరతలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు, ఉప సర్పంచ్ చింతల రామకృష్ణ లు భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై వెలమల ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు పలు వీధులకు చెందిన యువకులు పులిహోరం, మజ్జిగ వంటివి ఏర్పాటు చేశారు.కూరగాయల మార్కెట్లో లైటింగ్ సెట్టింగులు తో డాన్స్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. బుధవారం అంజలి రథం కార్యక్రమం అయినఅమ్మవారి ఘటాలను డొమ్మిరి మేళంతో అనుపో ఉత్సవంవంటి కార్యక్రమం చేస్తారు.



## జాతరలో జోరుగా పేకాటలు...

చీపురుపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

చీపురుపల్లిలో వెలసిన శ్రీ శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి 28వ జాతర మహోత్సవంలో అధికారుల ఆదేశాలను ఉల్లంఘిస్తూ విచ్చల విడిగా కొంతమంది పట్టి ఆటతో పాటు యదేచ్ఛగా పేకాట కూడా నిర్వహించడం పట్ల స్థానికులు పోలీసులు, నిర్వాహకుల పనితీరుని దుయ్య పడుతున్నారు. పోలీస్ ఉన్నత అధికారులు సైతం జాతరలో పేకాటకు అనుమతి లేదని ప్రకటన చేసినప్పటికీ ఎలా కొనసాగుతున్నాయని ప్రశ్నిస్తు న్నారు. అమాయక భక్తులను టార్గెట్ చేసుకొని నిర్వాహకులు అడ్డగోలుగా వారి దగ్గర నుంచి డబ్బులను దోచుకుంటున్నారంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిర్వాహకుల సదరు పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు..

చీపురుపల్లి ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణంలో వెలసిన శ్రీ శ్రీ కనకమాలక్ష్మి 28వ జాతర మహోత్సవాలు భాగంగా మంగళవారం పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. విజయనగరం జిల్లా డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున, శాసనమండలి విపక్ష నేత మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుమార్తె బొత్స అనూష, స్థానిక జడ్పిటిసి వల్లి రెడ్డి శిరీష దంపతులు, మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి దంపతులు, తదితరులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

మెరకముడిదాం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మండలంలో గరుగుబిల్లి పంచాయతీ సర్పంచ్ ఆవాల అప్పలనాయుడు ఆధ్వర్యం లో రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి ఎద్దడి లేకుండా గ్రామంలో ఇంటింటి కొళాయి మరమ్మతులు చేయడం కాకుండా, వాటర్ ట్యాంకులకు పెయింటింగ్ వేశారు. వేసవిలో ప్రజలు ఇబ్బంది పడకుండా ముందు చూపు గా చర్యలు చేపడుతున్న సర్పంచ్ ఆవాల అప్పలనాయుడుని గ్రామస్తులు కొనియాడుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గౌర్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా రామలింగేశ్వర ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి ప్రజా ప్రతినిధులు హాజరు

దత్తిరాజేరు, ఫిబ్రవరి24.ప్రభాతవార్త



మండలంలోని టీ బూర్జవలస గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి మరకత శివలింగ ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి సాలూరు నియోజకవర్గం వైయస్సార్ పార్టీ మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర మాజీ ఎంపీ బెల్లాన్ని చంద్రశేఖర్ గజపతినగరం మాజీ శాసనసభ్యులు బొత్స అప్పల నరసయ్య టిడిపి మాజీ శాసనసభ్యులు కొండపల్లి అప్పలనాయుడు ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి హాజరయ్యారు వీరికి గ్రామం పెద్దలు ప్రజలు స్వాగతం పలికి పురోహితులు మంత్రోచ్ఛారణతో సన్నయ్య మేళంతో ఆలయంలోకి తీసుకువెళ్లారు ఆలయంలోని శివలింగాల మరియు చండీశ్వర విగ్రహాల వద్ద వేద పండితులు వీరికి గోత్రనామాలు చదివి ప్రత్యేక పూజలు జరిపి శివలింగాలకు పాలాభిషేక చేశారు అనంతరం వినాయకుడు పార్వతి దేవి కళ్యాణ వెంకటేశ్వర స్వామి సుబ్రహ్మణ్యస్వామి ఐదు గోపురాల వద్ద పూజలు చేసి శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి కరుణ కటాక్షం గ్రామ ప్రజలు పైన మనందరిపై ఉండాలని ప్రార్థించామన్నారుఈ సందర్భంగా రాజన్నదొర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద శివాలయాలు నిర్మించడం చాలా సంతోషంగా ఉందన్నారు ప్రజలకు దేవుని పూజిస్తే మనకి మేలు జరుగుతుందని ఆలోచన భావన ప్రతి భక్తుడు మనసులో కలిగిందని శివాలయానికి భక్తులువెళ్లి పూజలు చేస్తే సర్వ దోషాలు తొలుగుతాయనీ ప్రజల నమ్మకం.పురోహితులు వేద పండితులు శివాలయంలో గ్రామంలో ఉన్న దంపతులకు వారి యొక్క గోత్రనామాలు చదివి హోమాలు రుద్రాభిషేకం కలశం పూజలు చేశారు అంగరంగ వైభవంగా ప్రతిష్ట కార్యక్రమం జరుపబడుతుందని గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు తెలిపారు మూడో రోజు విగ్రహాల ప్రతిష్ట పూజలు నిర్వహిస్తామని అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసామని భక్తులందరూ పాల్గొని దేవుని ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు సేకరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మెంటాడ జడ్పిటిసి ప్రతినిధి లెశీక.రత్నాకర్ గ్రామ పెద్దలు ప్రజలు వివిధ హోదాల్లో ఉన్నప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## వీఆర్వో సంఘ అధ్యక్షులుగా తిరుపతిరావు

మెరకముడిదాం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మండలంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షునిగా ఆర్.తిరుపతిరావుని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా జి ఆదినారాయణ, కార్యదర్శిగా బి శ్రీనివాసరావు, కోశాధికారిగా టి శ్రీలత, సంయుక్త కార్యదర్శి గా ఎస్ సావిత్రి ఎన్నిక కాబడ్డారు. నూతనంగా ఎన్నికైన సంఘ సభ్యులను మండల రెవెన్యూ తాహసిల్దార్ ఆకుల సులోచన రాణి అభినందించారు.

## మంత్రి జనార్ధన్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కోళ్ల..



### రోడ్లు అభివృద్ధికి సహకరించాలి.

శృంగవరపుకోట,ఫిబ్రవరి24,ప్రభాతవార్త..

రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా ఎస్.కోట నియోజకవర్గ పరిధిలోని పలు ప్రధాన రహదారుల అభివృద్ధి,విస్తరణ, మరమ్మతులు అలాగే రవాణా సౌకర్యాలు మెరుగు పరచాలని కోరుతూ మంత్రికి కోళ్ల వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా మంత్రి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.

## సంపద సృష్టితోనే గ్రామాల అభివృద్ధి

దత్తిరాజేరు ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

పంచాయతీలో సంపదను సృష్టించి గ్రామాలను అభివృద్ధి పరచాలని అడ్మినిస్ట్రేషన్ అధికారి శివాజీ అన్నారు మంగళవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు సాంకేతి సహాయకులకు ఓన్ స్టోర్స్ రెవెన్యూ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఈ శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ స్వర్ణ పంచాయతీ లక్ష్యాలు డిజిటలైజేషన్ ప్రక్రియ ఇంటి పన్ను వసూలు వేలంపాట డిజిటలైజేషన్ ప్రక్రియ విధానాలపై సమగ్ర అవగాహన కల్పించారు ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రతి ఇంటికి పరిశుభ్రమైన తాగునీరు అందించే చర్యలు గ్రామాల సమగ్ర అభివృద్ధికి రూపొందించాల్సిన ప్రణాళికలపై ఆయన వివరించారు.


ఇండియన్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్ | బొబ్బిలి బ్రాంచ్, కేరాఫ్ : వెంకట రమణ ఏజెన్సీస్, చర్చ్ సెంటర్, బలిజిపేట రోడ్డు, బొబ్బిలి, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 535558.

### స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, బొబ్బిలి బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి తేది.04-03-2025న భౌతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.11-03-2026న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, బొబ్బిలి బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం ది.23-02-2026 నాటికి రూ.16,03,739/- (అక్షరాల పదహారు లక్షల మూడు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది రూపాయలు మాత్రము)+ తేది.24.02.2026 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత : మెస్సర్స్ రిషిక ఫాల్ జి బ్రిక్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్ : అడబాల శ్రీనివాసరావు, ప్లాట్ నెం.48, ఎపిఐఐసి గ్రోత్ సెంటర్, బొబ్బిలి - 535558. శ్రీ అడబాల శ్రీనివాసరావు, తండ్రి : ఎ. సత్యనారాయణ (లేటు), నెం.25-1-20/20, ఫ్లాట్ నెం.201, సాయి భాస్కర్ హోమ్స్, వుడా కాలనీ, ఫేజ్-2, పెదగంట్యాడ, విశాఖపట్నం - 530044.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| తనఖా ఆస్తులు: విజయనగరం జిల్లా - 535558, బొబ్బిలి సబ్ రిజిస్ట్రార్, బొబ్బిలి మండలం, గొల్లపల్లి గ్రామం, ఎపిఐఐసి గ్రోత్ సెంటర్, సర్వే నెం.22, ప్లాట్ నెం.48తో గల యావత్తు ఆస్తి. వ్యవసాయేతర భూమి విస్తీర్ణం 1500 చ॥గ॥లు., ప్లాట్‌కు హద్దులు: తూర్పు : 24 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.32, దక్షిణం : ప్లాట్ నెం.47, ఉత్తరం : ప్లాట్ నెం.49. | రూ. 43,58,000/- (అక్షరాల నలభై మూడు లక్షల యాభై ఎనిమిది వేల రూపాయలు మాత్రమే) | రూ. 4,35,800/- (అక్షరాల నాలుగు లక్షల ముప్పై ఐదు వేల ఎనిమిది వందల రూపాయలు మాత్రమే) | 11-03-2026 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.: IDIB6810947059 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.10.03.2026 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ (www.baanknet.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్‌డెస్క్ నెం. 08291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి support.baanknet@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి support.baanknet@psballiance.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.comను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 08291220220 నందు సంప్రదించండి. https://baanknet.com లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

గమనిక : ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీ, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చట్టపరమైన/నాన్ స్టాట్యువరి బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలు దారే భరించవలెను.

ప్రదేశం : బొబ్బిలి
తేది : 24-02-2026

సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

ఇండియన్ బ్యాంక్ ఇండియన్ బ్యాంక్ | బొబ్బిలి బ్రాంచ్, కేరాఫ్ : వెంకట రమణ ఏజెన్సీస్, చర్చ్ సెంటర్, బలిజిపేట రోడ్డు, బొబ్బిలి, విజయనగరం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 535558.

### స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన

"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, బొబ్బిలి బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి తేది.28-05-2024న భౌతికంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై ది.11-03-2026న అమ్మబడుతుంది. ఇండియన్ బ్యాంక్, బొబ్బిలి బ్రాంచ్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం ది.23-02-2026 నాటికి రూ.24,86,602/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఎనభై ఆరు వేల ఆరు వందల రెండు రూపాయలు మాత్రము) + తేది.24.02.2026 నుండి తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. ఋణగ్రహీత : మెస్సర్స్ సిరి చరణ్ ఫాల్ జి బ్రిక్ ఇండస్ట్రీ, ప్రొప్రయిటర్ : అడబాల పార్వతీ దేవి, ప్లాట్ నెం.89, ఎపిఐఐసి గ్రోత్ సెంటర్, బొబ్బిలి - 535558. ప్రొప్రయిటర్: అడబాల పార్వతీ దేవి, భర్త : అడబాల శ్రీనివాసరావు, నెం. 25-1-20/20, ఫ్లాట్ నెం.201, సాయి భాస్కర్ హోమ్స్, వుడా కాలనీ, ఫేజ్-2, పెద గంట్యాడ, విశాఖపట్నం - 530044. హామీదారు: అడబాల శ్రీనివాసరావు, తండ్రి : ఎ. సత్యనారాయణ (లేటు), నెం. 25-1-20/20, ఫ్లాట్ నెం.201, సాయి భాస్కర్ హోమ్స్, వుడా కాలనీ, ఫేజ్-2, పెద గంట్యాడ, విశాఖపట్నం - 530044.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| విజయనగరం జిల్లా, బొబ్బిలి సబ్ రిజిస్ట్రార్, బొబ్బిలి మండలం, గొల్లపల్లి గ్రామం, ఎపిఐఐసి గ్రోత్ సెంటర్, ప్లాట్ నెం.89, సర్వే నెం.23 లోని 1794 చ॥గ॥ల విస్తీర్ణం గల యావత్తు ఆస్తి. స్థలమునకు హద్దులు : తూర్పు : 24 మీ॥ల వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నెం.88, దక్షిణం: ప్లాట్ నెం.111, ఉత్తరం : 24 మీ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 44,16,120/- (అక్షరాల నలభై నాలుగు లక్షల పదహారు వేల నూట ఇరవై రూపాయలు మాత్రమే) | రూ. 4,41,612/- (అక్షరాల నాలుగు లక్షల నలభై ఒక్క వేల ఆరు వందల పన్నెండు రూపాయలు మాత్రమే) | 11-03-2026 సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |
| ఆస్తి ఐడి నెం.:IDIB6951532565 | | | | |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.10.03.2026 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ (www.baanknet.com) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్‌డెస్క్ నెం. 08291220220 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. M/s PSB Alliance. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి support.baanknet@psballiance.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి support.baanknet@psballiance.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.comను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ 08291220220 నందు సంప్రదించండి. https://baanknet.com లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

గమనిక : ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీ, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చట్టపరమైన/నాన్ స్టాట్యువరి బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు కొనుగోలు దారే భరించవలెను.

ప్రదేశం : బొబ్బిలి
తేది : 24-02-2026

సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

25-2 pg 9.qxd:25-2 pg 9.qxd 1/1/02 6:15 AM Page 1





# మహిళా రైతుల క్రికెట్ టోర్నీ!

**నిన్నటి వంటగది వరకూ, పొలం పనులే ప్రపంచంగా బతికిన మహిళలు... ఇప్పుడు మైదానంలో బ్యాట్ బాల్ పట్టుకుని కనిపిస్తున్నారు. ఎంతో అనుభవం ఉన్నవాళ్లలా క్రికెట్ ఆడుతున్నారు. వీళ్ల ఆట చూసి అక్కడి ప్రజలంతా ప్రోత్సహిస్తున్నారు. అంతేనా, వికెట్ పడితే ఈలలు వేస్తున్నారు. క్యాచ్ పట్టుకుంటే... కేరింతలు కొడుతున్నారు. 'సైబేజ్ ఆశా ప్యాడీ కప్' పేరుతో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ విశేషాలివి.**

ఆడవాళ్లకు అవకాశం ఇవ్వలే కానీ, అద్భుతాలు చేస్తారనడానికి ఈ మహిళల ఉదాహరణ. పుణె ఏర్పాటుభోర్, రాజ్ గఢ్ తాలూకాలో నిర్వహించిన సైబేజ్ ఆశా ప్యాడీ కప్ క్రికెట్ టోర్నీలో జరిగింది అద్భుతం. ఏటా వ్యవసాయ సీజన్ ముగింపు సందర్భంగా సైబేజ్ ఫౌండేషన్ దీన్ని ఏర్పాటు చేస్తుంది. ఈ చిన్న క్రికెట్ టోర్నమెంట్... ఇప్పుడు మహిళా రైతులకు పెద్ద వేదికగా మారింది. ఇందులో 35 మంది మహిళా జట్లు పాల్గొంటే.. 40 మంది జట్లు బరిలోకి దిగాయి. వీరంతా నిన్న మొన్నటి వరకూ ఇంటి బాధ్యతలు, పొలం కాలం గడిపిన సాధారణ మహిళలు, ఆటలు ఆడటం, పోటీల్లో పాల్గొనడం వంటివన్నీ కొత్తే



పక్కకి పెట్టే సింది. మహిళలు నాయకత్వం తీసుకోవడం, నిర్ణయాల్లో పాల్గొనడం చర్చలు మొదలయ్యాయి

అయినా సరే... ధైర్యంగా ముందుడుగు వేశారు. ఆసక్తిగా ఆడే ఆడవాళ్లందరూ ఏకమై సాధన చేశారు. మైదానంలో సమస్యలను పరిష్కరించుకున్నారు. తమ గ్రామాలకు ప్రముఖులు. ఇదేమీ చిన్న విషయం కాదు... సాధికారత దిశగా పడిన కీలక అడుగు. నిజానికి ఇలాంటివన్నీ మగవాళ్లే చేస్తారని అనుకోవచ్చు... ఈ అనుభవం మాకు కేవలం మైదానంలోనే కాదు, జీవితంలోనూ ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. మా జట్టు మొదటి బహుమతి గెలిచినా, దీనికంటే ఆడిన ఆనందమే పెద్దది. తొలిరోజుల్లో కొందరు పెద్దలు, కుటుంబ సభ్యులు మా ఆటపై అభ్యంతరం చెప్పారు. కానీ క్రమంగా వాళ్లే అభిమానులుగా మారారు. మైదానంలో ఉత్సాహంగా అరుస్తూ మమ్మల్ని ప్రోత్స హిస్తున్నారు. ఈ టోర్నమెంట్ గ్రామాల్లో పాత నియమాల కోసం

అని గెలిచిన మహిళల జట్టు కెప్టెన్ స్వాతి జెండే. 'సుస్థిర వ్యవసాయ పద్ధతులు, గ్రామీణ ఐక్యత, సహకారం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి... మా సైబేజ్ ఫౌండేషన్ పనిచేస్తుంది. మేం నిర్వహించే క్రికెట్ టోర్నీలో ఏటా పురుషుల జట్లే పోటీపడతాయి. ఈసారి ఆడవాళ్లూ ముందుకొచ్చారు. ఇది వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది' అంటారు సంస్థ నిర్వాహకురాలు రీతూ నధానీ. ◻

# పోషకాహారం అందటం లేదా?

మనలో చాలామంది వేళకు ఆహారం తీసుకుంటాం కానీ అందులో శరీరానికి అవసరమైన పోషకాలు ఉంటున్నాయా లేదా అని పెద్దగా పట్టించుకోం. బికాంప్లెక్స్ లాంటివి తక్కువైనప్పుడు విటమిన్ టాబ్లెట్లు లేదా న్యూట్రిషన్ సప్లిమెంట్లు తీసుకుంటాం. మనం విటమిన్ లోపంతో బాధపడకూడదంటే మంచి ప్రోటీన్ ఫుడ్ తీసుకోవాలి. అలాంటి హెల్త్ మిక్స్ పౌడర్ ఇంట్లోనే చేసుకోవచ్చు. అందుకోసం.. పెసలు, మినప్పప్పు, శనగపప్పు, రాగులు, జొన్నలు, కొర్రలు, ఉలవలు, గోధుమపిండి అర కప్పు చొప్పున, ఎర్రబియ్యం, పల్లీలు, బాదం, జీడిపప్పు పావు కప్పు చొప్పున, డ్రై జింజర్ పౌడర్ 2 చెంచాలు, యాలకుల పొడి చెంచా తీసుకోవాలి. మొదట అన్నీ నాణ్యమైనవాటిని ఎంచుకోవాలి. పెసలు మొదలైనవాటిని విడివిడిగా వేయించాలి. చల్లారాక మెత్తగా గ్రైండ్



చేసి.. డ్రై జింజర్ పౌడర్, యాలకుల పొడి జోడించాలి. ఈ పొడిని తడి లేని, గాలి చొరబడని సీసాలో భద్రం చేసుకోవాలి. తాగదలచుకున్న ప్పుడు.. గ్లాసు నీళ్లలో 2 చెంచాల పొడి, చెంచా బెల్లం పొడి కలిపితే సరిపోతుంది.

# సనాతన ధర్మ సంరక్షకుడై..

దేవుడిపై విశ్వాసం లోపించి, సనాతన ధర్మానికి హాని కలుగుతున్న సమయంలో ఆది శంకరులు అవతరించి వైదిక సంప్రదాయాన్ని పునరుజ్జీవింపజేశారు. ఆయన అద్వైత సిద్ధాంతాన్ని బోధించారు. జీవుడికి, దేవుడికి భేదం లేదని ప్రతిపాదించారు. ఏకసంథాగ్రాహి అయిన శంకరులు బాల్యంలోనే సమస్త విద్యలూ అభ్యసించారు. తండ్రి చిన్ననాడే దూరమైనా తనను కంటికి రెప్పలా కాపాడుకున్న తల్లిని ప్రాణప్రదంగా చూసుకున్నారు. సన్యాసి అయినా మాతృమూర్తి కడపటి క్షణాల్లో చెంతనే ఉన్నారు. అంతిమసంస్కారాలు చేసి ఆమె రుణం తీర్చుకున్నారు. శంకరాచార్యులు గోవింద భగవత్పాదులకు శిష్యరికం చేశారు. వారి ఆదేశం మేరకు బ్రహ్మసూత్రాలకు వ్యాఖ్యానం రాసేందుకు కాశీకి వెళ్లారు. తర్వాత బదరీనాథ్ కి ప్రయాణమయ్యారు. అక్కడ పన్నెండు సంవత్సరాలు ఉండి ఉపనిషత్తులు, భగవద్గీతకు వ్యాఖ్యానం రచించారు. శాఖోపశాఖలుగా చీలిపోయిన భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలను క్రోడీకరించి, ఆదిశంకరులు ఆరుగురు ఆరాధన మార్గాలను ఏర్పరిచారు. షణ్మత స్థాపనాచార్యుడిగా జగత్ ప్రసిద్ధులయ్యారు. ప్రస్తుతం ఉన్న షోడశోపచార పూజావిధానం, క్షుద్ర తాంత్రిక విధానాల్లో ఉపయోగించే శ్రీచక్రాన్ని ప్రసాదించినవారు ఆదిశంకరులే! అలాగే సకల దేవతామూర్తులకు సంబంధించిన స్తోత్రాలను మానవాళికి అందించిన ఘనత కూడా ఆ జగద్గురువుదే! ఆసేతు హిమాచలం పాదచారులై ఉండి వైదికమత ప్రాశస్త్యాన్ని చాటారు. దేశం నలుదిక్కులా నాలుగు మఠాలను స్థాపించారు. అందుకే శ్రీశంకరాచార్యుల రచనలు అధునాతన ప్రపంచంలో అద్భుతసృష్టికి నిదర్శనాలు. మనదేశ పవిత్రతను, పూర్వవైభవాన్ని పునరుద్ధరించిన మహానుభావుడు ఆదిశంకరులు అని కొనియాడారు. స్వామి వివేకానంద. ◻



# ఆదివాసీ మహిళల పొదుపు మంత్రం



ఆదివాసీ మహిళల పొదుపు మంత్రం పొదుపు, అప్పులు సకాలంలో తీర్చడంలో బాగా చదువుకున్నవాళ్లూ ఇబ్బంది పడుతుంటారు. అలాంటివాళ్లకి ఈ మహిళల్ని చూపించాలి. పొదుపుతో కుటుంబ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడమే కాదు... ఎంతోమందికి ఆదర్శంగానూ వివరిస్తున్నారు. డెమిక్స్ ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం తుమ్మగూడ... మారుమూల ప్రాంతంలో ఉండే ఓ గూడెం. అక్కడివాళ్లంతా గోండు తెగకు చెందిన ఆదివాసీలే. అందరిదీ ఒకేమాట. ఒకే బాటగా సాగుతారు. 2024లో ఊళ్లో వినాయక లడ్డూ వేలం వేయగా రూ.20వేలు వచ్చాయి. ఆ మొత్తాన్నీ ఊరి పెద్దలు మహిళా సంఘాలకి ఇచ్చారు. 110 కుటుంబాలు ఆ ప్రాంతం లో 14 మహిళా సంఘాలు న్నాయి. నాగోబా మహిళా సంఘం ఆ డబ్బుల నిర్వహణ బాధ్యత తీసుకుంది. ప్రతి నెల 24న సమావేశం నిర్వహి చారు. అవసరమైన మహిళలకు రూ.50 నెలవారీ వడ్డీ చొప్పున రూ. వెయ్యి అప్పుగా ఇస్తారు. మరుసటి నెల సమావేశం నాటికి వడ్డీతో సహా తీర్చాలనేది నియమం. ఇప్పటివరకూ దీన్ని ఎవరూ మీరలేదు. అంతే కాదు, పాత బకాయి ఉండగా కొత్త అప్పు ఇవ్వరు. అలా రూ.20వేలతో మొదలైన వాళ్ల పొదుపు ప్రయాణం రూ.1.2 లక్షలకి చేరింది. ఇలా పోగేసుకుంటూ ఆర్థిక అవసరాలు తీర్చుకోవటమే కాదు, ఉపాధిగానూ మలుచుకుంటున్నారు. అక్రమాలకు తావులేకుండా బ్యాంకు తరహా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. లెక్కలన్నీ రాసి పెట్టుకుంటున్నారు. ఒకప్పుడు అవసరానికి అప్పు లభిస్తుందో లేదో అని భయముండేది. ఈ విధానంతో ఆ బెంగ తీరింది. అలాగని ఆడంబరాలకు తీసుకోము. తీసుకున్నవాళ్లం పక్కాగా తీర్చేస్తాం కూడా. మహిళలందరి సమ్మతితోనే ప్రతినెల బట్వాడా జరుగుతుంది. మా నిర్ణయాల్లో మగవాళ్ల జోక్యమూ ఉండదు. .



మెరిసే, ఆరోగ్యకరమైన చర్మం... ఏ అమ్మాయి కోరుకునేదైనా ఇదే! కాకపోతే సమస్యల్లా ఒకటే.. అం దుకు ఏం వాడాలి అంటే. ఫలానా క్రీమ్ లేదా సీరం బాగుంది అని ఎవరైనా అన్నారంటే అది మన చర్మానికి పడుతుందా అన్న సందే హం. పోనీ సహజ పదార్థాలు వాడితే అన్న ఆలోచన వెళ్తి వచ్చిందా? అయితే బియ్యప్పిండి ఎంచుకోండి. ఇది ఏ చర్మం వాళ్లకైనా సరిపోతుంది... ఆధునిక అధ్యయనాలు చెబుతున్న మాట ఇది.

# బియ్యప్పిండి సహజ ఎక్స్‌ఫోలియేట్‌గా..

బియ్యప్పిండి సహజ ఎక్స్ ఫోలియేట్‌గా పనిచేస్తుంది. చర్మంలోని తేమను తొలగించకుండానే మృతకణాలనూ, జిడ్డునీ తొలగిస్తుంది. నిగారింపుని ఇవ్వడంతోపాటు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది అడ్వాన్సెస్ ఇన్ సోషల్ సైన్స్, ఎడ్యుకేషన్ అండ్ హ్యుమానిటీస్ రీసర్చ్ అధ్యయనం. ఇది జిడ్డుని తొలగించి, యాక్నేని దూరం చేస్తుంది. చర్మాన్నీ బిగుతుగా మారుస్తుంది. బియ్యప్పిండిలో సహజ ఆంటి ఇన్ఫ్లమేటరీ గుణాలుం టాయి. ఇది ఎరుపుదనం, దురద, దద్దుర్లను దూరం చేస్తుంది. శరీరంలోని యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ ఫ్రీరాడికల్స్ తో పోరాడతాయి. తద్వారా వృద్ధాప్యఛాయల్నీ దరికి చేరనీయదు. స్పూను చొప్పున బియ్యప్పిండి, తేనె తీసుకుని బాగా కలపాలి. నీటితో కడిగిన ముఖానికి పట్టించి, మృదువుగా రుద్దండి. ఆపై పావుగంట వదిలేసి, చల్లని నీటితో కడిగితే సరి, మంచి స్క్రాబ్ల పనిచేస్తుంది. సెన్సిటివ్ స్కిన్ ఉన్నవాళ్ళు బియ్యప్పిండికి తగినంత పెరుగు కలిపి ముఖానికి పట్టించండి. పదినిమిషాలయ్యాక కడిగేస్తే చాలు. బియ్య ప్పిండి, ముల్తానీ మట్టి సమపాళ్లలో తీసుకుని ఆపై రోజ్ వాటర్ కలపాలి. ఈ ప్యాక్ జిడ్డుచర్మం వాళ్లకి బాగా పనిచేస్తుంది

# తువ్వాలా? హెయిర్ డ్రయ్యరా?



తలను సహజంగానే ఆరబెట్టుకోవాలి లేదంటే కురులు రాలిపోతా యంటారు కొందరు. లేదు లేదు తువ్వాలుతో తుడిస్తే జుట్టు గడ్డిలా కనిపిస్తుంది. పైగా ఆరడానికి చాలా సమయం తీసుకుం టుంది కాబట్ట డ్రయ్యరే మేలంటారు మరికొందరు. ఇంతకీ రెండట్లో ఏది ఎంచుకవోడం మేలు? ఈ వాదన నాణేనికి మరోవైపు లాంటిదే. సరిగా వాడటం తెలియకపోతే రెండింటితోనూ సమస్యలొస్తాయి. కాబట్టి.. ఒక్కదానిపైనే ఆధారపడొద్దు. రెండింటి ప్రయోజనాలు అందుకోవడం మేలంటారు నిపుణులు. తువ్వాలుతో తుడుచుకోవడం మంచిదే! అయితే అది గరుకుగా ఉండేదైతే మాడుతోపాటు కురుల కుదుళ్లపైనా చెడు ప్రభావం చూపుతుంది. కాబట్టి, ఉపయోగించేది మెత్తని కాటన్ టవలేనా అన్నది చూసుకోవాలి. ఇదైతే త్వరగా నీటిని పీల్చుకుంటుంది. అయితే దీంతోనైనా గట్టిగా రుద్దడం, దులుపుతున్నట్లుగా చేయడం లాంటివి వద్దు.

. నీరు కారడం పూర్తిగా ఆగిపోయాక డ్రయ్యర్‌తో ఆరబెడితే సరి. జుట్టు కుచ్చులుగా కనిపిస్తుంది. అయితే డ్రయ్యర్‌ని మాడుకి మరీ దగ్గరగా ఉంచొద్దు. హీట్ కాకుండా కూల్ మోడ్‌లో పెట్టి వాడితే ఇంకా మంచిది.

బఆరబెట్టడం సులువు అవుతుందనో, అలల్లా కనిపిస్తుందనో కొందరు దువ్వెనతో దువ్వుతూ డ్రయ్యర్‌తో అరబెడు తుంటారు. ఇదీ ప్రమాదమే. చాలావరకూ ఆరాక మాత్రమే దువ్వెన తలలో పెట్టాలి. ల జలుబు వస్తుందనీ కొందరు డ్రయ్యర్లవైపు మొగ్గ చూపుతారు. ఇప్పుడెలాగూ వేసవే! వేగంగానే ఆరుతుంది కాబట్టి, సహజ పద్ధతికే ఓటేయడం మేలు. ◻

# అబ్బాయిలకు చిరాకు తెప్పిస్తా



విష్ణు విన్యాసం కథానాయిక నయన్ సారిక

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు హిలేరియస్ జాయ్‌రైడ్ విష్ణు విన్యాసంతో అలరించబోతున్నారు. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ చిత్రంలో శ్రీ విష్ణు సరసన నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తోంది. ఇపటికే ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. ఫిబ్రవరి 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ నయన్ సారిక విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. ఇందులో మనీషా అనే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. జీవితంలో చాలా బాధలు ఎదుర్కొన్న అమ్మాయి. ఒక పాయింట్ వచ్చిన తర్వాత జీవితాన్ని హాయిగా బ్రతకాలనుకునే అమ్మాయి. కాలేజీలో ఫ్యాకల్టీగా కనిపిస్తా. నా క్యారెక్టర్‌కి చాలా షేడ్స్ వుంటాయి. కొంచెం ఫీమేల్ డామినేటింగ్‌గా ఉంటుంది. ఫస్ట్ ఆఫ్‌లో అబ్బాయిలకి కాస్త చిరాకు కలిగిస్తుంది. కానీ దానికి కారణం ఏమిటో సెకండ్ హాఫ్‌లో రివీల్ అయిన తర్వాత ఆ క్యారెక్టర్‌ని అందరూ అర్థం చేసుకొని, ఇష్టపడతారు. టీజర్‌లో కాస్త బోల్డ్‌గా కనిపించా. ఆ సీన్లు క్యారెక్టర్‌కు కథ కు చాలా ఇంపార్టెంట్. విష్ణు క్యారెక్టర్ కూడా ఫ్యాకల్టీనే. ఇద్దరు లెక్చరర్ల మధ్య జరిగే ప్రేమ కథ. స్టూడెంట్స్, యూత్ చాలా బాగా కనెక్ట్ అవుతారు.

మాది మహారాష్ట్ర. నేను గ్రాడ్యుయేషన్ పూర్తి చేశా. తెలుగులోనే ఫస్ట్ సినిమా చేశా. నాటి నుంచి ఇక్కడే కొనసాగుతున్నాను. భవిష్యత్తులో కూడా తెలుగు సినిమాలకే మొదటి ప్రాధాన్యత ఇస్తా. గంగం గణేశా, ఆయ్, క లాంటి వరుస విజయాలు రావడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. విష్ణు విన్యాసం కూడా నాకు మరింత మంచి పేరు తీసుకొస్తుందని భావిస్తున్నా. మంచి కథా బలం, పాత్ర బలం ఉన్న సినిమాలు చేయడానికి ప్రయత్నిస్తున్నాను. డిఫరెంట్ క్యారెక్టర్స్ చేయాలనుంది. అలాగే మంచి పెర్ఫార్మన్స్, కొత్తదనం వున్న సినిమాలు చేయాలని ఉంది. విష్ణుతో పనిచేయడం వెరీ ఫన్ జర్నీ. ఆయన చాలా జోవియల్ పర్సన్. సరదాగా మాట్లాడుతుంటే వినడానికి చాలా హాయిగా ఉంటుంది. చాలా మాటలు గుర్తుండిపోతాయి. ఆయనతో కలిసి పనిచేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్.

డైరెక్టర్ మారుతి చాలా టాలెంటెడ్. ఆయన కథ చెప్పినప్పుడే చాలా ఎంజాయ్ చేశాను. తను చాలా క్లారిటీ ఉన్న ఫిలిం మేకర్. నా క్యారెక్టర్ కోసం చాలా గైడ్ చేశారు. నిర్మాతలు చాలా ప్యాషన్‌తో ఈ సినిమా చేశారు. ప్రతి విషయంలో సపోర్ట్ చేశారు. సుమంత్ సినిమాకు కావలసిన ప్రతిదీ సమకూర్చారు. ఈ సినిమాలో రధన్ అద్భుతమైన పాటలు ఇచ్చారు. అలాగే బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా చాలా బాగుంటుంది. ఇందులో బ్రేకప్ సాంగ్ నాకు చాలా ఇష్టం. అలాగే మొదలే మొదలే పాట నా ఫేవరెట్. నిజానికి నేను లాయర్ అవుదామనుకున్నా. సినిమాలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం ఉండేది. ఆ ఇష్టమే కెరియర్‌గా మారింది.

ప్రేక్షకులను నవ్వించడం నిజంగా కష్టం. విష్ణుకి ఆ కామెడీ టైమింగ్ చాలా నేచురల్‌గా వచ్చేస్తుంది.

ఆ విషయంలో ఆయన వెరీ టాలెంటెడ్. అలాగే ఆయన స్పాట్లో ఇంప్రవైజ్ చేసే విధానం కూడా చాలా బాగుంటుంది. ఆయన నేచురల్ పర్ఫార్మర్ కావడంతో మా పెర్ఫార్మన్స్ కూడా బెటర్ అయ్యింది. చిన్నప్పటి నుంచి టీవీలో ఫిలింఫేర్ అవార్డులు చూసే దాన్ని. అదే వేదిక మీద నేను అవార్డు అందుకోవడమనేది చాలా సంతోషాన్ని ఇచ్చింది.

## క్రిష్ దర్శకత్వంలో బాలయ్య వారసుడి ఎంట్రీ?



టాలీవుడ్‌లో గత దశాబ్ద కాలంగా వినిపిస్తున్న అతిపెద్ద ప్రశ్న.. నందమూరి మోక్షజ్ఞ ఎంట్రీ ఎప్పుడు?. ఆ నిరీక్షణకు తెరదించుతూ, నందమూరి బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ తేజ తన సినీ ప్రస్థానాన్ని ఒక సంచలన ప్రాజెక్టుతో ప్రారంభించబోతున్నాడనే వార్త ఫిల్మ్ నగర్ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. కేవలం ఒక మామూలు కమర్షియల్ సినిమాతో కాకుండా... లెజెండరీ డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు సృష్టించిన ఆదిత్య 369 మ్యాజిక్‌ను మళ్ళీ వెండితెరపై ఆవిష్కరిస్తూ, ఆదిత్య 999 మ్యాక్స్ అనే భారీ ఫ్రాంచైజీలోకి మోక్షజ్ఞ అడుగుపెడుతున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి దర్శకత్వ బాధ్యతలను క్రియేటివ్ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి చేపట్టబోతున్నట్లు సమాచారం. గతంలో గౌతమీపుత్ర శాతకర్ణి వంటి చారిత్రాత్మక చిత్రంతో బాలయ్యకు మైలురాయి లాంటి విజయాన్ని అందించిన క్రిష్, ఇప్పుడు మోక్షజ్ఞను ఎలా ప్రెజెంట్ చేస్తాడన్నది ఆసక్తికరంగా మారింది. సైన్స్ ఫిక్షన్ కథాంశానికి మాస్ ఎలిమెంట్స్‌ను జోడించి, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమాను రూపొందించేందుకు పక్కా ప్లాన్ సిద్ధమైనట్లు టాక్. టైమ్ ట్రావెల్ నేపథ్యంలో సాగే ఈ కథలో విజువల్ ఎఫెక్ట్స్ హాలీవుడ్ స్థాయిలో ఉండబోతున్నాయని సమాచారం. భారీ బడ్జెట్‌తో, ఎక్కడా రాజీ పడకుండా హై టెక్నికల్ వాల్యూస్‌తో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.





# ప్రకృతి నాకేదో సిగ్నల్స్ ఇస్తోంది

కోర్టు సినిమా ఫేమ్ హర్ష్ రోషన్, శ్రీదేవి అపల్లా జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ బ్యాండ్ మేళం టీజర్ విడుదలైంది. తెలంగాణ నేపథ్యంలో సాగే ఈ టీజర్, చిన్నప్పటి నుండి ప్రేమించుకునే జంట, పెళ్లి కోసం పడే ఆరాటం, ఫన్నీ సంఘటనలతో ఆకట్టుకుంటోంది. కోన వెంకట్ సమర్పిస్తున్న ఈ చిత్రానికి సతీష్ జవ్వాజి దర్శకత్వం వహిస్తున్నారు. టీజర్ చూస్తుంటే, చిన్నప్పటి నుంచే ఒకరికొకరు పెళ్లి చేసుకోవాలనుకునే టీనేజ్ జంట కథగా తెలుస్తోంది. ప్రకృతి నాకేదో సిగ్నల్స్ ఇస్తోంది వంటి డైలాగ్స్‌తో టీజర్ చాలా ఫన్నీగా సాగింది. టీజర్‌లో పరిచయం చేసిన రాజమ్మ పాత్ర కూడా ఆసక్తికరంగా ఉంది. ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు. కోన వెంకట్ సమర్పణలో కావ్య, శ్రావ్య నిర్మిస్తున్న ఈ సినిమాకు, సతీష్ జవ్వాజి దర్శకత్వం వహిస్తున్నారు.

తెలంగాణ నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని టీజర్ ద్వారా స్పష్టమవుతోంది. 'నాకు పెళ్లి చేసేయండి నాన్న అనే డైలాగ్ మరియు ఫన్నీ సన్నివేశాలు యూత్‌ను ఆకట్టుకునేలా ఉన్నాయి.

# దేనికి లెక్క చేయని పవర్



నేచురల్ స్టార్ నాని, తన తదుపరి ప్రతిష్టాత్మక వెంచర్ నాని34 టైటిల్‌ని అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రానికి బ్లడీ రోమియో అనే టైటిల్ పెట్టారు. యూనానిమస్ ప్రొడక్షన్స్, నిహారిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్స్‌పై వెంకట్ బోయనపల్లి నిర్మిస్తున్నారు. నాని పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అద్భుతమైన కామిక్‌నోయిర్ టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. డీప్ పర్పుల్స్, బ్లడ్ రెడ్స్‌తో నిండిన ఈ విజువల్ లాంగ్వేజ్, ఈ సినిమా యాక్షన్‌తో పాటు స్టైలిష్ ఎస్తెటిక్ ఫ్లేర్‌కి ప్రాధాన్యం ఇస్తుందని ప్రజెంట్ చేస్తోంది. ప్రోమోలో హీరోను కిచెన్‌లో పరిచయం చేస్తారు. వెన్నెల కిషోర్ వాయిస్ ఓవర్ కొనసాగుతున్న కొద్దీ, అతని రెసిపీలు నిజానికి అతని హింసాత్మక స్వభావానికి ప్రతీకలని రివీల్ అవుతుంది. చిటికెడు కరుణ..పిడికెడు కోపం లాంటి పదార్థాలను వంటకంగా చూపిస్తూ, తన జీవితాన్ని ఓ మాస్టర్ చెఫ్‌లా ప్రజెంట్ చేశారు. సాధారణంగా కనిపించే ప్రెషర్ కుక్కర్ ఒక్కసారిగా టైమ్ బాంబ్‌లా పేలిపోవడం ద్వారా గ్యాంగ్‌స్టర్స్ డెన్‌ను ధ్వంసం చేయడం ఈ కాన్సెప్ట్‌కి క్లైమాక్స్‌గా నిలిచింది. నాని పాత్ర ఒక ఫైటర్‌గా కాకుండా, దేనికి లెక్క చేయని పవర్ లా బయటి రావడం అదిరిపోయింది. చివర్లో లండన్ నేపథ్యంతో వాష్‌రూమ్ నుంచి బయటకు వస్తూ, మండుతున్న కార్డ్‌తో సిగార్ వెలిగించే నాని షాట్ అతని రోమియో, డేంజర్ పర్సోనా ప్రజెంట్ చేసింది.

## అతిథులకు జపనీస్ డిన్నర్



టాలీవుడ్‌లో ఇప్పుడు మోస్ట్ హాట్ టాపిక్ ఏమిటంటే.. విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న వివాహం. విరోష్ పేరుతో ఫిబ్రవరి 26న ఉదయపూర్‌లోని ఐటీసీ మెమెంటోస్ ప్యాలెస్‌లో సన్నిహితుల మధ్య వీరిద్దరి మ్యారేజ్ జరగబోతుంది. మార్చి 4న హైదరాబాద్‌లోని తాజ్ హోటల్‌లో రిసెప్షన్ జరగనుంది. అయితే ఏం చేసినా తమకంటూ ప్రత్యేకత ఉండాలని కోరుకునే ఈ జంట.. పెళ్లికి వచ్చిన అతిథులకు పసందైన విందును ఎప్పటికీ గుర్తుండిపోయేలా ఏర్పాటు చేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన జపనీస్ డెలికసీస్‌ను అందించాలనుకోవడం వారి ప్రత్యేకతను తెలియజేస్తోందని భావిస్తున్నారు. ప్రీవెడ్డింగ్ ఈవెంట్‌లో కూడా జపనీస్ డిన్నర్‌తో పాటు పూల్ పార్టీ, వాలీబాల్ వంటి ఫన్ యాక్టివిటీస్ ఉండబోతున్నాయట.

శ్రీకాకుళం వార్త

## వేతనాలు పెంచాలి.. సమస్యలు తీర్చాలి

### మార్చి 5న ఛలో విజయవాడకు ఆశా వర్కర్ల పిలుపు



**కొత్తూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం మార్చి 5వ తేదీన నిర్వహించనున్న ఛలో విజయవాడకి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) పిలుపునిచ్చింది. కొత్తూరు మండలంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన యూనియన్ కమిటీ సమావేశంలో నాయకులు కె.జ్యోత్స్న, ఎస్.గౌరమ్మ, పి.జయలక్ష్మి, పూర్ణిమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏడు సంవత్సరాలు గడుస్తున్నా ఆశా వర్కర్లకు వేతనాలు పెంచకపోవడంపై వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు పెరుగుతున్నా ప్రభుత్వం వేతనాల పెంపును విస్మరించడం అన్యాయమని, కనీసం డీఏ కూడా అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. ప్రభుత్వం చెల్లిస్తున్న రూ.10,000 గౌరవ వేతనంలో ఆసుపత్రుల చుట్టూ తిరగడానికే రూ.3 నుండి 4 వేలు ఖర్చవుతున్నాయని వారు వివరించారు. గత 20 ఏళ్లుగా ఆరోగ్య శాఖలో సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు కనీస సెలవులు లేకపోవడం వల్ల వారు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా ఆశాల సంఖ్యను పెంచాలని, పని ఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు. అలాగే శిక్షణ పొందిన ఏఎన్ఎం, జీఎన్ఎం ఆశా వర్కర్లకు పర్మినెంట్ పోస్టుల భర్తీలో ప్రాధాన్యత కల్పించాలని కోరారు. సమాన పనికి సమాన వేతనం కల్పించడంతో పాటు కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశాలుగా గుర్తించాలని, ప్రతి పీహెచ్‌సీ పర్యటనకు టీఏ, డీఏలు చెల్లించాలని ప్రభుత్వానికి విన్నవించారు. డిమాండ్ల సాధనలో భాగంగా మార్చి 5న విజయవాడలోని అలంకార్ సెంటర్ వద్ద జరిగే మహా ధర్నాలో ఆశా వర్కర్లందరూ పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలపాలని నాయకులు కోరారు. రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం, నాణ్యమైన మొబైల్ ఫోన్లు, యూనిఫామ్ పంపిణీ వంటి అంశాలపై ప్రభుత్వం స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుశీల, కళావతి, అప్పలమ్మ, క్రాంతికుమారి, భాగ్యం, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ నిజాయితీ



**కంచిలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

ఆటో డ్రైవర్ నిజాయితీని చాటుకొని శభాష్ అనిపించుకున్నాడు. కంచిలి గ్రామం బల్యాపుట్టుగ కాలనీలో నివసిస్తున్న ఆటో డ్రైవర్ కంచమ్మ తల్లి ఆటో యూనియన్ సభ్యుడు దుదిష్టి సాహు మంగళవారం ఉదయం సోంపేట రైల్వే స్టేషన్ నుండి ప్రయాణికులను తన ఆటోలో తలతంపర పంచాయితీ సూదిపుట్టుగ గ్రామానికి తీసుకువెళ్లాడు. వారిని దింపి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో చూసేసరికి ప్రయాణికుల పర్సు ఆటోలో పడి ఉండడం గమనించాడు. వెంటనే మనీ పర్స్ తెరిచి దానిలో 5000 రూపాయిలు నగదుతో పాటు రెండు తులాల బంగారం ఉండడంతో వెంటనే ఆటోను తిప్పి సూది పుట్టుగ గ్రామానికి వెళ్లి ఆటోలో ప్రయాణించిన వ్యక్తులకు అందించడంతో అందరూ ఆటో డ్రైవర్‌ను అభినందించారు. ఈ కాలంలో కూడా ఇటువంటి నిజాయితీపరులు, విలువలు కలిగిన వ్యక్తులు ఉండడం ఎంతో గొప్ప విషయమని పలువురు పేర్కొన్నారు. జరిగిన సంఘటనను ఆటో యూనియన్ సభ్యులు తెలుసుకొని ఆయనను అభినందించారు.

## గురుకులంలో ప్రవేశ పరీక్షలు

**కంచిలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

కంచిలి గొల్ల కంచిలి గ్రామం వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 6 నుండి 9వ తరగతులు ఖాళీల కొరకు ప్రవేశ పరీక్షలు మార్చి 2న రద్దుపరిచి మార్చి 8వ తేదీన ఆదివారం నిర్వహిస్తున్నట్లు గురుకుల సిబ్బంది పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## గ్రూప్-ఎ అధికారిగా గెద్దవూరు వాసి



**మందస, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

భారత రాష్ట్రపతి ఆమోదంతో విడుదలైన అధికారిక ఉత్తర్వుల మేరకు గెద్దవూరు గ్రామానికి చెందిన వంక సురేష్ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) కార్యాలయంలో ఉన్నత గణకాధికారి (గ్రూప్-ఎ)గా పదోన్నతి పొందినట్లు కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ చదువు ప్రతి ఒక్కరి జీవితంలో మార్పును తీసుకొస్తుందని మన తలరాతను మార్చేది చదివేనని తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ మందస మండలం దున్నవూరు పంచాయతీ గెద్దవూరు గ్రామంలో జన్మించి ఇంతటి ఉత్తమ స్థాయిలోకి రావడం గ్రామానికి గర్వకారణమని, ఈ సందర్భంగా వాల్తేరు డివిజన్ ఏడిఆర్ఎం కుందు రామారావు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సురేష్ మాట్లాడుతూ రామారావు నాకు మంచి మార్గదర్శి అని తెలిపారు. నిరంతరం ఆయన సలహాలు సూచనలు పాటిస్తుంటానని తెలిపారు. సురేష్‌కి కొమర గోపాలరావు, భాస్కరరావు, జోగారావు కిరణ్ పాపారావు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ ప్రజలతో పాటు పలువురు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.

## కేజీబీవీ ఉద్యోగుల సమస్యలు అసెంబ్లీలో ఎమ్మెల్యే కూన ప్రస్తావన



**ఆమదాలవలస, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**

రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో అసెంబ్లీ వేదికగా ప్రశ్నోత్తరాల సమయంలో స్థానిక ఎమ్మెల్యే శాసనసభ పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ కేజీబీవీ ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించారు. కేజీబీవీ పాఠశాలలో పని చేస్తున్న ప్రిన్సిపల్స్ అతి తక్కువ వేతనం 30 వేల రూపాయలు, సి ఆర్ టి లకు 28 వేలు, సిబ్బందికి 14 వేలు తక్కువ వేతనం అందిస్తున్నారని సమాన పనికి సమాన వేతనం అందించి, ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాలు నిర్వహిస్తున్న వారికి రెగ్యులర్ చేయాలని, రెగ్యులర్ ప్రిన్సిపల్ నియమించాలని సభలో ప్రస్తావించారు. అలాగే హోం శాఖ సంబంధించి చేపట్టిన చట్ట సవరణలపై అసెంబ్లీలో రవికుమార్ ప్రస్తావించారు. చట్ట సవరణలను అందరికీ అనుకూలంగా టెక్నాలజీ జోడిస్తూ కొత్త చట్టాన్ని తీసుకురావడంపై అభినందించారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను సవరించడం అభినందనీయం అంటూనే చట్ట సవరణపై అనేక సూచనలు తెలియజేశారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి



**సీతంపేట, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) :**

అంగన్వాడీ కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి ఎం.కాంతారావు. ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారంకోసం అంగన్వాడీ కార్యకర్తలు సిడిపిఓ కార్యాలయం ఆవరణలో రిలే నిరాహార దీక్ష మంగళవారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మిగిలిన మినీ వర్కర్స్‌ను మెయిన్ వర్కర్స్‌గా మార్చాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని. కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పార్వతి, దర్శమ్మ, కోశాధికారి అంజలి, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.లక్ష్మణరావు పాల్గొన్నారు.

## చింతాడ ఆశీలు పాట తిరిగి నిర్వహించాలి

### డి పట్టా ఇంటికి సాల్వెన్సీ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చిన చింతాడ యువత



**ఆమదాలవలస, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**

శనివారం చింతాడ వారపు సంత ఆశీలు వసూళ్ల పాట పారదర్శకంగా నిర్వహించలేదని మునుపెన్నడు లేని విధంగా కేవలం ఇద్దరు వ్యక్తులతో గోప్యంగా వేలంపాట నిర్వహించటంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ చింతాడ గ్రామస్తులు బోర అభిషేక్ ఆధ్వర్యంలో గ్రామ యువత సుమారు 40 మంది మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందించారు. డి పట్టా ఇంటికి సాల్వెన్సీ ఎలా అనుమతించారని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో వేలంపాట నిర్వహించే ముందు గ్రామంలో దండోరా నిర్వహించే వారని, అలాగే పట్టణంలో మైక్ ద్వారా అనౌన్స్ చేసే వారని ఇవేవీ లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిబంధనలను అనుసరించి మున్సిపల్ ఆదాయం పెరిగే విధంగా చింతాడ సంత పాట తిరిగి నిర్వహించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందించారు.

## జనవాణి-జనసేన భరోసాలో నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రం



**కొత్తూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయం వేదికగా జరుగుతున్న 'జనవాణి జనసేన భరోసా' కార్యక్రమం రాష్ట్ర నలుమూలల నుండి బాధితులు, నేతలు తరలివస్తున్న ఈ క్రమంలో, పాతపట్నం నియోజకవర్గం, కొత్తూరు మండల సమస్యలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చెంతకు చేరాయి. సుడా చైర్మన్ కోరికాన రవి కుమార్ పర్యవేక్షణలో, కొత్తూరు మండల ఉపాధ్యక్షులు మరియు ఏఎంసీ డైరెక్టర్ అదపాక అశోక్ కుమార్ నియోజకవర్గ పరిస్థితులను,నియోజకవర్గంలో పేరుకుపోయిన కీలక సమస్యలపై డిప్యూటీ సీఎం కు కళ్ళకు కట్టినట్లు అశోక్ కుమార్ వివరించారు. నియోజకవర్గం లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, మౌలిక సదుపాయాల లేమిని వివరిస్తూ సిద్ధం చేసిన వినతిపత్రాలను నేరుగా డిప్యూటీ సీఎంకు అందజేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల బాధలను విన్న పవన్ కళ్యాణ్, అశోక్ కుమార్ చొరవను అభినందించడమే కాకుండా, ఈ సమస్యలపై తక్షణమే సమీక్ష జరిపి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలకు కట్టుబడి, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం 'ప్రజల పక్షాన నిలబడటమే మా లక్ష్యం' అని పేర్కొన్నారు. సుడా చైర్మన్ కోరికాన రవి కుమార్ సమక్షంలో జరిగిన ఈ భేటీ, నియోజకవర్గ రాజకీయాల్లో ఒక కొత్త ఆశను రేకెత్తించింది. తమ సమస్యలు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లడంతో కొత్తూరు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీశ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శ్రమదానం



**మెళియాపుట్టి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

మెళియాపుట్టి మండల కేంద్రంలో గల ప్రసిద్ధి గాంచిన శ్రీశ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో మరికొద్ది రోజులలో డోలో ఉత్సవాలు ప్రారంభం కానున్న సందర్భంగా మంగళవారం శ్రీ శ్రీ వేణు గోపాలస్వామి ఆలయం ఆవరణలో మెళియాపుట్టి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీరామ్ చాణుక్య, ఉపాధి వేతనదారులతో కలిసి శ్రమదానం కార్యక్రమం నిర్వహించి ఆలయ ఆవరణను దేవుడును భక్తులు దర్శనం చేసుకునేందుకు గాను వీలుగా శుభ్రం చేయడం జరిగినది. ఈ శ్రమదానం చేసిన ఉపాధి వేతనదారులకు శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశానుసారం టిఫిన్స్, టీ, వాటర్ ప్యాకెట్లను శ్రీకాకుళం టిడిపి పార్లమెంటరీ నియోజకవర్గ కార్యనిర్వాహణ కార్యదర్శి అనపాన రాజశేఖర్ రెడ్డి ఉచితంగా అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి రేఖాన వాసు, జిల్లా బిజెపి నాయకులు తాడేలా భూపతిరావు, యూనిట్ కో కన్వీనర్ దుక్క శంకర్ రెడ్డి, కాళ్ళ లచ్చుము, గాలి రామకృష్ణ, మనీ, మురళి, ఉపాధి మెట్లు దల్లి సుమా రెడ్డి, బి.సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో హిందువుల మనోభావాలు దెబ్బ తీశాయి

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) :**



వైసీపీ పాలనలో హిందువుల మనోభావాలు దెబ్బతీశాయని రాష్ట్ర కళింగవైశ్య కార్పోరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు అన్నారు. ఆయన మంగళవారం స్థానిక ఎన్టీఆర్ భవనంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ఆరచకాలు, దోపిడీలు హిందువుల మనోబావాలు దెబ్బతీశాయని ఆయన ఖండించారు. అక్కడ తయారీ అయిన లడ్డులో నాశిరకం నెయ్యి కలిపి చెడ్డ పేరు తెచ్చేవిధంగా వ్యవహరించారు. కోర్టులు, కమిటీలు తీర్పులను కూడా అంగీకరించకుండా అసత్యాలు పలకడం వారికే చెల్లిందన్నారు. అక్కడ హుండీలో ఒక ఉద్యోగి విదేశి కరెన్సీ దొంగలించి సీసీ కెమెరా ద్వారా దొరికిపోయినప్పటికి ఆ కేసు రద్దు చేయటం బాధాకరమన్నారు. సుమారు రెండు కోట్లు విలువ చేసే తల నీలాలు ఎగుమతి చేస్తు పట్టుబడినా ఎలాంటి చర్యలు లేవన్నారు. సాక్షాత్తు శాసన సభలో వెంకటేశ్వర స్వామి చిత్రపటాలను చేతులతో పట్టుకొని కాళ్లకు పాదరక్షలు వేసుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. అప్పటి పాలనలో సుమారు 300 ఆలయాల్లో విగ్రహాలను కొట్టివేయటం హిందువులు బాదపడే విధంగా చేశారన్నారు. మాజీ ముఖ్యమంత్రి హిందువు కాదు కాబట్టే ఇలాంటివి పట్టించుకోకపోవడం దీనికి నిదర్శనమన్నారు. స్వామి వారి మాడ వీధుల్లో జరిగే ఆద్యాత్మిక కార్యక్రమంలో వీధుల్లో చెప్పులు వేసుకొని తిరగడం ఏవత్తు హిందువులకు బాదను కలిగిందన్నారు. ఇలాంటి వన్ని హిందువులు గమనించినప్పటికీ ఆ వెంకటేశ్వరస్వామిని దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ఆరోపణలు చేయలేదన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పాగోటి ముత్తురాజు, మంగి రమణ, పీఏసీఎస్ డైరెక్టర్ ఎస్. రాంకుమార్ పాల్గొన్నారు.

## బూరగాంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**పాతపట్నం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

మండలంలోని బూరగాం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి కే.సింహాచలం మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తప్పనిసరిగా క్షేత్ర పరిశీలన జరిపి పరిస్థితులను బట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉన్నందున కాండం తొలుచు పురుగు (తెల్ల కంకి) మరియు పొట్టకుళ్ళు వచ్చే అవకాశం ఉన్నందున క్షేత్ర పరిశీలన జరిపి, ఒకవేళ ఆశించినట్లయితే లీటర్ నీటికి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ రెండు గ్రాములు మరియు ప్రోపి కొనజోల్ ఒక ఎంఎల్ లీటరు నీటికి కలిపి ఒక ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణం పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు వనజ, నరుసు నాయుడు రాధాకృష్ణ పొళ్ళాయి, రవి, ఉపేంద్ర, బరోడా, రాంబాబు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించాలి

**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త) :**



తమకు న్యాయబద్ధమైన ప్రభుత్వం నుంచి అందాల్సినవి అందించాలని మంగళవారం స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఆంగన్వాడీ ఆయాలు రిలే నిరహారదీక్షలు చేపట్టారు. తమ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కనీస వేతనాలు, పెండింగ్‌లో ఉన్న సూపర్వైజర్ పోస్టులు, వేసవి సెలవులు, తదితర అన్ని పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ కార్యాలయంలో పరిధిలోని అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.

## పరామర్శ



**కంచిలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**

కంచిలి మండలం, చిన్నకొజ్జిరియా పంచాయతీ, చంద్రుపుట్టుగ గ్రామానికి చెందిన చెత్తా మురళి (90) ఇటీవల అనారోగ్యంతో స్వర్గప్రాప్తి పొందారు. వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబీకులను పరామర్శించిన వారిలో కంచిలి మండల ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వజ్జ మృత్యుంజయరావు, మండల జేసీఎస్ కన్వీనర్ కొనపల సురేష్, స్థానిక సర్పంచ్ గొనప సీతారాం, వైస్ సర్పంచ్ చెత్తా మదన్, చెత్తా భీమారావు, చెత్తా భారత్ తదితర పెద్దలు, యువకులు ఉన్నారు.

## సబ్ జైలును సందర్శించిన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ

**పాతపట్నం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



పాతపట్నం సబ్ జైలును మంగళవారం శ్రీకాకుళం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ కె.హరిబాబు సందర్శించారు. జైల్లో ఉన్న ఖైదీలతో మాట్లాడి వారిలో ఎవరికైనా అడ్వకేట్ లేకపోతే గవర్నమెంట్ అడ్వకేట్‌ను నియమిస్తామని తెలియజేశారు. వారి బేరక్ గదులను పరిశీలించారు. అలాగే రికార్డులను, వాష్ రూమ్, స్టోర్ రూంని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వీరితో పాటు జైలు సూపరింటెండెంట్ సన్యాసిరావు, సిబ్బంది ఉన్నారు.

## జింకులోపంపై ప్రత్యేక చర్యలు : ఏవో శ్రీదేవి



**కవిటి, ఫిబ్రవరి 24 (ప్రభాతవార్త)**

పంట పొలాల్లో వరి పైరుకు జింక్ లోపం ఏర్పడితే తీసుకోవలసిన చర్యలపై శ్రీదేవి రైతులతో బొరివంక సమీపంలో గల పంట పొలాల్లో అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. జింకులోప నివారణకు 12 శాతం చినుకు పొడిని ఎకరాకు 400 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. అలానే కాండము తొలుచు పురుగు తల్లి పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నందువలన లింగాకర్షణ బుట్టలను రాయితీపై సరఫరా చేస్తున్నామని రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు వీటి నివారణకు కార్బెండిజం ఒక గ్రామం లీటర్ నీటికి కలిపి పిసికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ శంకర్ ఏఈఓ కళ్యాణ్ బొరివంక గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి : యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి డిమాండ్

**కొత్తూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**



అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి దండు ప్రకాశరావు డిమాండ్ చేశారు. కొత్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద రెండో రోజు కొనసాగుతున్న అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలకు ఆయన సంఘీభావం ప్రకటించి ప్రసంగించారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల ఇబ్బందులను పట్టించుకోవాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో వాటికి అనుగుణంగా అంగన్వాడీల వేతనాలను పెంచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీ వేదికగా స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. కార్మికులు మరియు ఉద్యోగులు చేసే ప్రతి పోరాటంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వెన్నంటి ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు కె.లక్ష్మి మాట్లాడుతూ గతంలో 42 రోజుల పాటు సాగిన సమ్మె సందర్భంగా వేతనాలు పెంచుతామని పాలకులు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయితే ఆ హామీ ఇచ్చి చాలా కాలం గడిచినా నేటికీ వేతనాల పెంపు అమలుకు నోచుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి వెంటనే వేతనాలు పెంచాలని లేని పక్షంలో మార్చి 5వ తేదీన విజయవాడలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ దీక్షా కార్యక్రమంలో యూనియన్ నాయకులతో పాటు ప్రజా సంఘాల ప్రతినిధులు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

## పెద్ద చెరువు ఆక్రమణలు తొలగించండి..తహశీల్దార్‌కు వినతి



**వీరఘట్టం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త**

మండలంలోని నడిమికెల్ల రెవెన్యూలో పరిధిలోని సర్వేనెంబర్ 28లో సుమారు 40 ఎకరాల విస్తీర్ణంగల పెద్ద చెరువు ఆక్రమణలకు గురైందని తక్షణమే తొలగించాలని కోరుతూ మంగళవారం కడకెల్ల గ్రామానికి చెందిన ఇటుక చిట్టిబాబు తహశీల్దారు ఎ.సాయి కామేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఆక్రమణదారులు చెరువు గట్టును కూడా ఆనవాళ్లు లేకుండా చేశారని ఈ చెరువు ఆయకట్టు సుమారు 400 నుండి 500 ఎకరాల వరకు పంట సాగు అయ్యేదని, చెరువును పూర్తిగా ఆక్రమణ చేయడంతో పంట పొలాలకు సాగునీరు కరువైందని వినతిలో పేర్కొన్నారు. చెరువు ఆక్రమణలు తొలగిస్తే ఉపాధి కూడా దొరుకుతుందని చెరువు కబ్జా గురి కావడంతో ఉపాధి కూలీలు వలసబాట పడుతున్నట్లు ఆయన తహశీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. పూర్తిస్థాయిలో ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు తీసుకొని ప్రభుత్వాస్తులు కాపాడి రైతులకు సహకరించాలని ఆయన కోరారు.

## అదుపులోనే అతిసారం

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్..ఇంటింటి సర్వేతో బాధితుల గుర్తింపు ..24 గంటలూ వైద్య సేవలు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని దమ్మలవీధి, గుడివీధి, మంగువారి తోట, కాకివీధి ప్రాంతాల్లో ప్రబలిన అతిసారం ప్రస్తుతం అదుపులోనే ఉందని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 23న కేసులు వెలుగుచూసిన వెంటనే అధికార యంత్రాం గం అప్రమత్తమైందని, వైద్య ఆరోగ్య శాఖతో పాటు మున్సిపల్, రెవెన్యూ శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో ముమ్మర చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. ఇప్పటివరకు మొత్తం 52 కేసులు నమోదు కాగా, బాధితులను రిమ్స్, కిమ్స్, జెమ్స్ వంటి ఆస్పత్రులకు తరలించి మెరుగైన చికిత్స అందిస్తున్నామని వివరించారు. దురదృష్టవశాత్తు ఒకరు మృతి చెందారని, ఐదుగురు ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని అన్నారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల పరిహారాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ బాధితులకు అండగా ఉంటున్నామని కలెక్టర్ వివరించారు. అతిసార ప్రభావిత ప్రాంతాల్లో 24 గంటల పాటు వైద్య శిబిరాలు, యూపీహెచ్‌సీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు. ప్రతి వీధికి ఒక వైద్య బృందం, శానిటేషన్, ఇంజినీరింగ్, ప్లానింగ్ బృందాలను కేటాయించి పారిశుధ్య పనులు, పైపులైన్ల లీకేజీల తనిఖీలను వేగవంతం చేశామన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, తొమ్మిది మంది కీలక అధికారుల పర్యవేక్షణలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. అత్యవసర పరిస్థితుల కోసం దమ్మల వీధిలో నాలుగు అంబులెన్స్‌లను నిరంతరం అందుబాటులో ఉంచామని, పరిస్థితి చక్కబడే వరకు వైద్య బృందాలు అక్కడే ఉండి సేవలు అందిస్తాయని స్పష్టం చేశారు. వ్యాధి నివారణకు ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తప్పనిసరిగా నీటిని కాచి చల్లార్చి తాగాలని కలెక్టర్ సూచించారు. సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీతో పాటు ఆరోగ్య విద్యపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. తాజా ఆహార పదార్థాలనే తీసుకోవాలని, ఈగలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిలో ఇప్పటికే కొందరు కోలుకుని డిశ్చార్జ్ అయ్యారని, మిగిలిన వారికి కూడా నిపుణులైన వైద్యులతో చికిత్స అందిస్తున్నామని, ఎటువంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

## సమగ్ర సర్వే.. నివేదికలపై నిశిత దృష్టి

అతిసారం ప్రబలిన ప్రాంతాల్లో పరిస్థితిని చక్కదిద్దేందుకు జిల్లా యంత్రాంగం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టిందని వివరించిన కలెక్టర్ ఇంకా ఏమన్నారంటే 'ప్రతి సచివాలయం పరిధిలో 10 ప్రత్యేక బృందాలతో ఇంటింటి సర్వే నిర్వహిస్తూ, స్వల్ప లక్షణాలు ఉన్న వారిని సైతం గుర్తించి తక్షణ చికిత్స అందిస్తున్నాము. ముఖ్యంగా మంగువారితోట, దమ్మలవీధి, గుడివీధి, కాకివీధి ప్రాంతాల్లో వైద్య, శానిటేషన్, ఇంజినీరింగ్, ప్లానింగ్ విభాగాలతో కూడిన సమన్వయ బృందాలు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయి. అటు మున్సిపల్ నీటి సరఫరాను తాత్కాలికంగా నిలిపివేసి, ట్యాంకర్ల ద్వారా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. సేకరించిన నీటి నమూనాలను ఇప్పటికే ల్యాబ్‌కు పంపగా, ఆ నివేదికలు అందిన తర్వాత అతిసారానికి ప్రధాన కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించనున్నాము. అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ కలిగిన అంబులెన్స్‌లను క్షేత్రస్థాయిలో సిద్ధంగా ఉంచడంతో పాటు, కంట్రోల్ రూమ్ ద్వారా తొమ్మిది మంది కీలక అధికారులు పరిస్థితిని 24 గంటలూ సమీక్షిస్తున్నారని కలెక్టర్ వివరించారు.

## అమరజ్యోతి పాఠశాలలో వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు



**పాతపట్నం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :**

స్థానిక అమరజ్యోతి పాఠశాలలో శ్రీ సత్య సాయి సేవాసంస్థ వారు 7,8,9 తరగతులు చదువుతున్న సుమారు 300 విద్యార్థులకు మానవత్వ విలువలు మరియు వ్యక్తిత్వవికాస శిక్షణా తరగతులు మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు ముఖ్యంగా ఉండవలసిన లక్షణాలు అయినటువంటి ధృతి, దృష్టి, మతి, దాక్ష్యం అంశాలను సోదోహరణంగా వివరించారు. వీటితోపాటు ద్యేయమాత, దేశమాత, గోమాత,భూమాత మరియు వేదమాత ఇలా పంచమాతలను గౌరవించాలి అలాగే భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి బోధనలో ప్రధానమైనది దకార పంచకం అని శ్రీ సత్యసాయి సేవాసంస్థ జిల్లా విద్యాజ్యోతి ఇంచార్జ్ ఎం.జనార్ధనరావు, మండల కన్వీనర్ అన్నంనాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సోమేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఇప్పిలి మురళీకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## పునర్విక కోసం జోలి పట్టిన సోంపేట యువత

**సోంపేట (ప్రభాతవార్త**




నెల్లూరు జిల్లాకు చెందిన పునర్విక అనే ఆరు నెలల పాప అరుదైన శ్వాసకోసవ్యాధితో తీవ్ర ఇబ్బంది పడుతోంది. వైద్యులు పరీక్షించిన అనం తరం ఎస్ఎంఎ 1 అనే వ్యాధిగా నిర్ధారించారు. ప్రతి లక్ష మంది జనాభాలో పుట్టిన వెంటనే ఒకరికి అరుదుగా ఈ వ్యాధి సోకుతుందని వైద్యులు చెబుతున్నారు. పేద కుటుంబానికి చెందిన ఈ పసిపాప ప్రాణాలు కాపాడాలంటే 16 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని వైద్యులు పేర్కొనడంతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ పునర్విక కోసం జోలి పట్టి చందాలు వసూలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే సోంపేటకు చెందిన పలువురు యువకులు కలిసి ఇదే కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. మనసున్న ప్రతి ఒక్కరూ తోచిన సహాయం చేయాలని అభ్యర్థిస్తున్నారు. 16 కోట్ల రూపాయలతో విదేశాల నుంచి ఈ వ్యాధి నివారించేందుకు అవసరమైన ఒక ఇంజక్షన్ కొనుగోలు చేస్తారని స్థానిక యువకులు పేర్కొంటున్నారు.

## పశువైద్యుడిగా తన 34 సంవత్సరాల విజయవంతమైన సేవలకు గుర్తింపు



**సోంపేట (ప్రభాతవార్త**

డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆత్మకు పదోన్నతి పొందిన డాక్టర్ మట్ట రవికృష్ణ గారిని పలాస సబ్ డివిజనల్ మరియు నందిగాం సబ్ డివిజనల్ సిబ్బంది ఘనంగా సత్కరించడం జరిగినది.పశువైద్య అధికారులు, సిబ్బంది మరియు మొబైల్ సిబ్బంది క్షేత్ర పశు వైద్యుడిగా తన 34 సంవత్సరాల విజయవంతమైన సేవలను అందిచారని తెలియజసారు .ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టెక్కలి డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నరసింహులు గారు పాల్గొనడం జరిగినది. అలాగే ఇన్‌ఛార్జ్ పలాస సహాయ సంచాలకులు డాక్టర్ పోతనపల్లి చంద్రశేఖర్ గారు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు మరియు డాక్టర్ పాపారావు, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ ఉమా భారతి, డాక్టర్ పాపారావు, డాక్టర్ మధుబాబు,డాక్టర్ చైతన్య, డాక్టర్ శిరీష, డాక్టర్ ఊహ మరియు పలాస సబ్ డివిజనల్ స్టాఫ్ మరియు నందిగామ సబ్ డివిజనల్ స్టాప్ పాల్గొనడం జరిగినది.

25-02pg10.qxdo/p:25-02pg10.qxd 1/1/02 8:30 AM Page 1



ఆట



# తిలక్! తొందరపడకు

## ఛేజ్ మాస్టర్ కావాలంటే కోహ్లీలా ఆడు: కైఫ్

*వెస్టిండీస్ చేతిలో జింబాబ్వే చిత్తుగా ఓడింది. కరేబియన్ల నెట్ రన్‌రేట్ 5కు పైగా ఉంది. మరోవైపు టీమిండియాపై నెగ్గిన సౌతాఫ్రికా 3.8 నెట్ రన్‌రేట్ కలిగివుంది. ఈ పరిస్థితుల్లో సూర్యసేన సెమీస్ అవకాశాలు మిణుకుమిణుకు మంటున్నాయి. వెస్టిండీస్, జింబాబ్వేలపై విజయాలు సాధిస్తేనే సెమీస్ ఛాన్స్. ఫస్ట్ డౌన్‌లో వచ్చే తిలక్ వర్మ బాధ్యతగా 20 ఓవర్ల వరకూ ఆడాలని మాజీలు సూచిస్తున్నారు.*

**చెన్నై:** హైదరాబాదీ స్టయిలీష్ బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ పొట్టి క్రికెట్‌లో టీమిండియా నమ్మకమైన బ్యాట్స్‌మెన్‌గా ఎదిగాడు. దుబాయ్‌లో జరిగిన ఫైనల్లో పాకిస్థాన్‌ను ఉతికిఆరేసి ఒంటిచేత్తో ఆసియాకప్‌ను అందించాడు. టీ20 ప్రపంచకప్‌లోనూ తిలక్ మార్కు ఇన్నింగ్స్‌లను ఫ్యాన్స్ ఆశించారు. దాన్ని నిలబెట్టుకునేలాగా మొదటి నాలుగు మ్యాచ్‌లు ఆడాడు. అమెరికాపై 25 రన్స్, నమీబియాపై 25 రన్స్, పాకిస్థాన్‌పై 25 రన్స్, నెదర్లాండ్స్‌పై 31రన్స్.. ఇలా నాలుగు మ్యాచ్‌ల్లో 106 రన్స్ సాధించాడు. ఇవన్నీ కూడా తొలి వికెట్ తొందరగా పడినపుడు టీమిండియా ఇన్నింగ్స్‌ను నిలబెట్టినవే. కాకపోతే వాటిని బిగ్‌స్కోర్లుగా మలచలేకపోయాడు. సౌతాఫ్రికాపై సూపర్8 మ్యాచ్‌లో ఓపెనర్ ఇషాన్ కిషన్ డకౌట్ అయిన పరిస్థితుల్లో తిలక్ ఆడిన షాట్ విమర్శలపాలవుతోంది. ఇదే ఓటమికి నాంది పలికిందన్నది సునీల్ గవాస్కర్‌తో గొంతుకలిపే వారి వాదన.

నిజానికి ఫస్ట్ డౌన్ లో బ్యాటింగ్‌కు వచ్చే తిలక్ వర్మకు సొంత స్టయిల్ ఉంది. కోహ్లీలా ఫైటింగ్ స్పిరిట్ కనబరుస్తుంటాడు. అటాకింగ్ ప్లేతో పలు విజయాలు అందించాడు. సౌతాఫ్రికాపై చక్కని రికార్డు ఉంది. ఏడాదిన్నర కిందట సఫారీ బౌలర్లను వారి సొంతగడ్డపై ఉతికి ఆరేశాడు. సెంచూరియన్, జోహాన్నెస్ బర్గ్ టీ20ల్లో శతకాల మోత మోగించాడు. వరుస ఇన్నింగ్స్‌లో రెండు సెంచరీలు చేసిన ఏకైక ఇండియన్‌గా నిలిచాడు. అందుకేనేమో సౌతాఫ్రికాపై ఆడడాన్ని తిలక్ ఎంజాయ్ చేస్తుంటాడు. సౌతాఫ్రికాతో మ్యాచ్ అంటే ఓ కాన్ఫిడెన్స్. ఆ కాన్ఫిడెన్స్‌తోనే కాబోలు తొలి ఓవర్లో ఇషాన్ కిషన్ ఔట్ అయినా ముందుకు వచ్చి భారీ షాట్ ఆయే ప్రయత్నం చేశాడు. పొడగరి పేసర్ యాన్సెన్‌ను టార్గెట్ చేయబోయి వికెట్ కీపర్ చేతికి దొరికాడు. వరుసగా విఫలమవుతున్న ఓపెనర్ అభిషేక్ శర్మతో జత కడుతూ తిలక్ వర్మపై వేటు వేసి.. రిజర్వ్ బెంచ్‌లో ఉన్న సంజూ శాంసన్‌కు అవకాశం ఇవ్వాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

బాధ్యతగా ఆడాల్సిన తిలక్ వర్మ..ఇలా ఆడడంపై ఒకవైపు విమర్శలు వస్తున్నా..అతని సపోర్ట్ చేసేవారూ లేకపోలేదు. మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. తిలక్‌ను ఆటతీరును సమర్థిస్తూనే ఆలా ఆడాల్సింది కాదన్నాడు. తిలక్ తొందరపడకు.. ఛేజ్ మాస్టర్ కావాలంటే కోహ్లీలా ఆడు అంటూ విలువైన సలహా ఇచ్చాడు. ఛేజ్ మాస్టర్ అవ్వాలంటే.. 20 ఓవర్ల వరకూ ఆడాలన్నాడు. జట్టులో అభిషేక్, ఇషాన్, సూర్యకుమార్, హార్దిక్ పాండ్య, రింకూ సింగ్ రూపంలో అటాకింగ్ గేమ్ ఆడేవాళ్లు ఉన్నప్పుడు.. చివరివరకూ నిలబడేది ఎవరు? ఈ బాధ్యతను తిలక్ తీసుకోవాలని కైఫ్ వెల్లడించాడు. కైఫ్ సూచనను మిగతా మ్యాచ్‌ల్లో అమల్లోకి తెచ్చి తిలక్ భారీ స్కోర్లు సాధించాలని అతని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

## తొలి వన్డేలో భారత్ విమెన్స్‌కు షాక్



**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ను భారత అమ్మాయిలు ఓటమితో ఆరంభించారు. టీ20 సిరీస్ నెగ్గిన జోష్‌ను తొలి వన్డేలో కొనసాగించలేకపోయారు. బ్రిస్బేన్ వేదికగా జరిగిన తొలి వన్డేలో 6 వికెట్లతో ఆస్ట్రేలియా నెగ్గింది. 3 వన్డేల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.

టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ విమెన్స్ టీమ్ ఆరంభంలో తడబడింది. ప్రతిక రావల్ (0), షెఫాలీ వర్మ(4) వరుస బంతుల్లో పెవిలియన్‌కు చేరారు. జేమీ రోడ్రిగ్(9) కూడా తొందరగానే అవుట్ కావడంతో భారత్ 52 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో స్మృతి మంధాన (58), కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (53) బాధ్యతాయుతమైన హాఫ్ సెంచరీలతో జట్టును ఆదుకున్నారు. వీరిద్దరి అవుట్ తర్వాత మరోసారి భారత్ వేగంగా వికెట్లు కోల్పయింది. లోయర్ ఆర్డర్‌లో కాశ్వీ గౌతమ్(43) 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో మెరుపు ఇన్నింగ్స్ ఆడడంతో 200 మార్కు దాటింది. 48.3 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌటైంది. ఆ తర్వాత భారత్ మళ్లీ వరుస క్రమంలో వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆఖర్లో కశ్వీ గౌతమ్ (43) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో భారత్ 200 పరుగుల మార్కును దాటగలిగింది. ఆస్ట్రేలియా బౌలర్లలో యాష్ గార్డనర్ 3 వికెట్లతో రాణించింది.

215 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 38.2 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి అందుకుంది. ఓపెనర్లు అలిస్సా హీలీ (50), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (32) అద్భుత ఆరంభాన్నిచ్చారు. అనంతరం బెత్ మూనీ (76 నాటౌట్) అద్భుతమైన బ్యాటింగ్‌తో జట్టును గెలుపు తీరాలకు చేర్చింది. భారత బౌలర్లలో శ్రీ చరణి రెండు వికెట్లు, దీప్తీ శర్మ, క్రాంతి తలా వికెట్ సాధించారు.

### రంజీట్రోఫీ ఫైనల్ : పటిష్ట స్థితిలో జమ్ము కశ్మీర్

## శుభమ్ అజేయ సెంచరీ



**హుబ్లీ:** తొలిసారి రంజీ ఫైనల్ చేరి చరిత్ర సృష్టించిన జమ్ముకశ్మీర్ అదే జోరు కనసాగిస్తోంది. హుబ్లీలో ఆరంభమైన రంజీ ట్రోఫీ ఫైనల్లో 8సార్లు ఛాపియన్‌ను సమర్థంగా ఎదుర్కొంది. శుభమ్ పండిర్ అజేయ శతకంతో తొలి రోజు ఆటముగిసేసరికి జమ్ము కశ్మీర్ 2 వికెట్లు కోల్పోయి 284 పరుగులు చేసింది.

టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్‌కు దిగిన జమ్ము కశ్మీర్ ఆరంభంలోనే కమ్రాన్ ఇక్బాల్ వికెట్ కోల్పోయింది. ఈ వికెట్ ప్రసిధ్ కృష్ణ పడగొట్టాడు. మరో ఓపెనర్ యావర్ హసన్, శుభమ్ పండిర్ సమర్థంగా కర్ణాటక బౌలర్లను ఎదుర్కొన్నారు. ఇద్దరూ చెరో అర్ధసెంచరీతో జమ్ము కశ్మీర్ స్కోరును 150 మార్కు దాటించారు. అయితే 139 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి మరోసారి ప్రసిధ్ కృష్ణ తెరదించాడు. యావర్‌హసన్ 150బంతుల్లో 88రన్స్ చేశాడు. అతని స్థానంలో క్రీజ్‌లోకి వచ్చిన కెప్టెన్ పరాస్ డోగ్రా(9) కొద్దిసేపటికే గాయంతో రిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరిగాడు. అబ్దుల్ సమద్ అండగా మరో వికెట్ పడకుండా శుభమ్ పండిర్ స్కోరును ముందుకు నడిపాడు. ఈ క్రమంలో శుభమ్(221 బంతుల్లో 117) సూపర్ శతకంతో ఆకట్టుకోగా, సమద్(67 బంతుల్లో 52) అర్ధశతకంతో క్రీజ్‌లో కొనసాగుతున్నాడు. జమ్ము కశ్మీర్ కోల్పోయిన రెండు వికెట్లు కూడా ప్రసిధ్ కృష్ణ పడగొట్టాడు.



# పాక్ ధమాల్

## హ్యారీ బ్రూక్ సూపర్ సెంచరీ - సెమీస్‌లో ఇంగ్లాండ్



**కొలంబో:** టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌ను మరో ఓటమి వెక్కిరించింది. గెలిస్తేనే నిలిచే మ్యాచ్‌లో ధమాల్‌మంది. ఫర్హాన్ తప్పిస్తే బ్యాటింగ్ దంతా వైఫల్యమే. మరోవైపు హ్యారీ బ్రూక్ సూపర్ సెంచరీతో ఇంగ్లాండ్ రెండు వికెట్లతో నెగ్గింది. వరుస రెండు విజయాలతో సూపర్8 గ్రూప్-2 నుంచి సెమీస్ బెర్త్ ఖాయం చేసుకుంది.

పాకిస్థాన్ నిర్దేశించిన 165 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్‌ను ఆరంభంలో షహీన్ అఫ్రిది బెంబేలెత్తించాడు. ఓపెనర్లు ఫిల్ సాల్ట్(0), జాస్ బట్లర్(2), జాకబ్ బెతెల్(8) లను పదునైన బంతులతో అవుట్ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ 35 రన్స్‌కే 3 వికెట్లు కోల్పోయింది. మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారీక్ కూడా వస్తూనే టామ్ బాంటన్(2)ను అవుట్ చేశాడు.

### బ్రూక్స్ కెప్టెన్ ఇన్నింగ్స్

ఒకవైపు వికెట్లు పడుతున్నా మరో ఎండ్‌లో హారీ బ్రూక్స్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. ధాటిగా ఆడుతూ సామ్ కుర్రాన్ అండగా స్కోరును వంద పరుగులు దాటించాడు. కుర్రాన్(16) కూడా తారీక్ చేతికి చిక్కాడు. మరోవైపు బ్రూక్స్ పాక్ బౌలర్లపై సిక్స్‌లు, ఫోర్లతో చెలరేగుతూ 28 బంతుల్లో హాఫ్‌సెంచరీ, 50 బంతుల్లో సెంచరీ సాధించాడు. టీ20ల్లో బ్రూక్స్ మొదటి శతకం అందుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, నాలుగు సిక్స్‌లు ఉన్నాయి. క్రీజ్‌లోకి వచ్చిన విల్ జాక్స్ కూడా బ్యాట్ ఝుళిపించాడు. బ్రూక్స్‌ను షహీన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. మరో ఎండ్‌లో 28 రన్స్ చేసిన జాక్స్‌ను, ఓవర్టన్‌ను నవాజ్ అవుట్ చేయడంతో మ్యాచ్ ఉత్కంఠ రేపింది. జోఫ్రా అర్చర్ బౌండరీతో ఇంగ్లాండ్ మరో 5 బంతులుండగానే గెలుపొందింది.

అంతకుముందు టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ ఆరంభంలో తడబడింది. సయీమ్ అయూబ్(7)ను మూడో ఓవర్లో అర్చర్, తరువాతి ఓవర్లో కెప్టెన్ సల్మాన్ ఆఘా(5)ను డాసన్ అవుట్ చేశారు. 27 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ పాక్‌ను ఓపెనర్ షాహిబ్‌జాదా ఫర్హాన్ ఆదుకున్నాడు. బాబర్ ఆజమ్‌తో కలిసి మరో వికెట్ కోల్పోకుండా 50 మార్కు దాటించాడు. పవర్ ప్లేలో కేవలం 46 పరుగులు మాత్రమే వచ్చాయి. క్రీజ్‌లో కుదురుకున్నాక ఇద్దరూ బ్యాట్ ఝుళిపించారు. పది ఓవర్లకు పాక్ స్కోరు 70కు చేరుకుంది. ఆఖరుకు 46పరుగుల మూడో వికెట్ జోడీని ఓవర్టన్ విడదీశాడు. చక్కని బంతితో బాబర్ ఆజమ్(24 బంతుల్లో 25రన్స్)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. మరోవైపు ఫర్హాన్ దాటిగా ఆడుతూ విల్ జాక్స్ బౌలింగ్‌లో ఓ సిక్స్, ఓ సింగిల్‌తో అర్ధసెంచరీ పూర్తి చేశాడు. జోరు మీదున్న ఫర్హాన్‌ను 16వ ఓవర్లో ఓవర్టన్ యార్కర్ బంతితో బోల్తా కొట్టించాడు. అతను చేసిన 63 పరుగుల్లో రెండు సిక్స్‌లు, 7 బౌండరీలు ఉన్నాయి. ఫకర్ జమాన్ 16 బంతుల్లో 25 రన్స్, షాదబ్ ఖాన్ 11 బంతుల్లో 23 రన్స్ ధాటిగా ఆడే ప్రయత్నంలో అవుటయ్యారు. స్లాగ్ ఓవర్లలో పాక్ మరిన్ని వికెట్లు కోల్పోవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 164 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ బౌలర్లలో డాసన్ మూడు వికెట్లు.. జోఫ్రా అర్చర్, ఓవర్టన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఈ ఓటమితో పాక్ సెమీస్ ఆశలు దాదాపు గల్లంతయ్యాయి. చివరి మ్యాచ్ శ్రీలంకతో ఆడనుంది.



# పసిడి తాకట్టురుణాలు రూ.162.7 లక్షలకోట్లు!

**ముంబయి, ఫిబ్రవరి 24:** భారతీయుల్లో బంగారం తాకట్టురుణాలవైపు ఎక్కువ మొగ్గుచూపిస్తున్నారు. సాంప్రదాయంగా లాకర్లలో నిక్షిప్తంచేసుకోవడం మానివేసారు. ఇపుడు బంగారం ధరలు శరవేగంగాపెరగడంతో తాకట్టుపై రుణాలు తీసుకోడానికే ఆసక్తిచూపుతున్నారు. తక్షణమే రుణసదుపాయం చేతిలోకి నగదు వచ్చిపడుతుండటం నెలవారీ వాయిదాల్లోకూడా చెల్లించుకుంటుండటంతో బంగారంరుణాల మార్కెట్ భారీగా పెరిగింది. మూడోత్రైమాసికంలో బంగారం తాకట్టురుణాలు రివ్వున పైకి ఎగిసాయి. వార్షిక పద్ధతిలోచూస్తే 90.3శాతం పెరిగినట్లు క్రిఫ్ హైమార్క్ సర్వేలో తేలింది. గోల్డ్‌రష్‌గా మారుతున్న ఈరుణాలు మరింతగా పెరుగుతున్నాయి. ఈ రుణ పోర్టుఫోలియో ఈ ఏడాది 162.7 లక్షలకోట్లుగా ఉంది. కుటుంబీకులవద్ద ఉన్న ఆభరణాలనుంచి కొత్త ఆన్వేషణలకు కూడా తాకట్టురుణాలే తీసుకుంటున్నారు. దీనికితోడు బ్యాంకులు కూడా రక్షిత భద్రత ఉన్న రుణాలకే ప్రాధాన్యం ఇస్తుండటంతో ఇవి భారీగాపెరిగాయి. జీఎస్టీ హేతుబద్దీకరణతోపాటు పండగలసీజన్ కూడా ఇందుకు తోడయింది. అలాగే వాహనఫైనాన్సింగ్‌కూడా భారీగా పెరుగుతోంది. టూవీలర్ ఫైనాన్సింగ్ 46.7శాతంపెరిగినట్లు తెలుస్తోంది. ఆటోరుణాలు త్రైమాసికం వారీగాచూస్తే 22.1శాతంపెరిగాయి. పండగలసీజన్‌లోనే 14.7శాతంపెరిగింది. ఐదులక్షలకుపైబడిన రుణాలు మొత్తం బంగారంతాకట్టురుణాల్లో 36.5శాతంగా ఉనానయి. గత ఏడాదికంటే 24శాతంపెరిగాయి. ఇకగృహరుణాలపరంగాచూస్తే సగటు రుణం 33 లక్షలుగా ఉంది. హైఎండ్ ఆస్తులకోసం అయితే రూ.75 లక్షలవరకూ ఉన్నాయి. హోమ్‌లోన్‌పరంగా అయితే ప్రైవేటు బ్యాంకులే ఎక్కువ వాటా ఉన్నాయి. బిగ్‌హౌస్ లోన్ కేటగిరీలో ప్రైవేటు బ్యాంకులు 50.3శాతం గా ఉన్నాయి. గోల్డ్ రుణాల్లోకూడా 45.8శాతం వాటాతో ఉన్నట్లు తేలింది.

# వాణిజ్యం

## బోర్డు ఛైర్మన్ ఎంపికపై నోయెల్‌టాటా అభ్యంతరం!



**ముంబయి, ఫిబ్రవరి 24:** టాటాసన్స్ బోర్డు మంగళవారం నాటి కీలక సమావేశంలో ప్రస్తుత ఛైర్మన్‌న టరాజన్ చంద్రశేఖరన్‌కు మూడోసారి పగ్గాలు అప్పగించడంపై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. టాటాసన్స్ వైస్‌ఛైర్మన్, టాటా ట్రస్టుల ఛైర్మన్ నోయిల్ టాటాస వ్యయంగా అభ్యంతరం వ్యక్తంచేసినట్లు తేలింది. 120 బిలియన్ డాలర్ల గ్రూపులో టాటాట్రస్టులే 66.4శాతం వాటాలతో ఉన్న సంగతి తెలిసిందే. లవణం నుంచి సాఫ్ట్‌వేర్, సెమికండక్టర్స్, ఎయిర్‌లైన్స్ ఆటోమొబైల్స్ సర్వస్వం విస్తరించిన ఈగ్రూపులో ఇపుడు అత్యున్నత పదవిపై అంతర్గత పోరాటం పెరిగింది. సహజసాంప్రదాయం ప్రకారం టాటాసన్స్ వాటాదారులు, బోర్డు ఉన్నతస్థాయిలో ఉన్న ఛైర్మన్ వంటి వారికి పునర్నియామకం, లేదా పదవీకాలం పొడిగింపు వంటివి ఏడాదికి ముందే ప్రకటిస్తాయి. ఎందుకంటే గ్రూపు సుస్థిరత నిరంతరాకంగా కొనసాగేందుకు వీలుగా ముందుగానే ప్రకటిస్తారు. అంతేకాకుండా వచ్చే కొత్తవారికి స్థిరపడేందుకు ఆయన వ్యూహాలు అమలుచేసేందుకు వీలుగా తగినంత వ్యవధి ఉంటుంది. ఇపుడు తాజాగా నోయల్ టాటా అభ్యంతరం అనూహ్యమలును తిప్పింది. బోర్డు ఇందుక సంబంధించి సవరణ క్లాజ్‌లను ఉపయోగిస్తోంది. టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు 65 కే రిటైర్‌మెంట్ వయసు అని చెపుతోంది. చంద్రశేఖరన్‌కు ఒకవేళ మూడోసారి వస్తే 2032వరకూ కొనసాగుతారు. అప్పటికి ఆయన వయసు 70 ఏళ్లు పూర్తవుతాయి.

ఇపుడు గతంలో రతన్ టాటాకు ఎదురయిన సవాళ్లే ఇపుడు ఎదురవుతున్నాయి. సైరస్‌మిస్త్రీని తొలగించిన తర్వాత రతన్‌టాటా తప్పనిసరిగా బోర్డులోకి వచ్చారు. ఇపుడు తాజాగా మళ్లీ అదేపరిస్థితి వచ్చింది. కీలకం నిర్ణయం తీసుకునేందుకు మరికొంత వ్యవది పట్టే అవకాశం ఉందని బోర్డు సభ్యుల అంచనా. టాటాసన్స్ నికర ఆదాయం కూడా క్షీణించింది. రూ.43,893 కోట్లనుంచి 2025లో రూ.26,231.74 కోట్లకు తగ్గింది. డివిడెండ్ ఆదాయం ఎక్కువగా టిసిఎస్‌నుంచే వస్తోంది. 36,149.05 కోట్లకు పెరిగింది.

బోర్డు ఈసారి ఎక్కువ డివిడెండ్‌ను కూడాప్రకటించింది. ప్రతి వాటాకు రూ.64,900 ప్రకటించింది. అంతకుముందు ఏడాది రూ.35 వేలుగా మాత్రమే ఉంది. ఈనిర్ణయాలు కూడా ఇపుడు బోర్డు ఛైర్మన్ పదవి ఎంపికలో కీలకం అవుతున్నట్లు అంచనా.

## ప్రభుత్వరంగ సంస్థల ఐపిఒలద్వారా రూ.1.79 లక్షలకోట్లు టార్గెట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాలను ఐపిఒ ద్వారా విక్రయించి 2030 నాటికి మొత్తం రూ.1.79 లక్షలకోట్లు సమీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రైవైటీకరణ వ్యవస్థనుంచి పక్కకు తొలగి ఇపుడు తాజాగా ఐపిఒలు జారీచేయాలనినిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వసంస్థల్లోని ఆస్తులను మానిటైజ్‌చేయడంద్వారా వచ్చే నాలుగేళ్లలో 183.7 బిలియన్ డాలర్లు సమీకరించేందుకు నీతి ఆయోగ్ ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం కొన్ని ప్రభుత్వశాఖలను కూడా ఎంపికచేసింది. రైల్వేలు, విద్యుత్, పెట్రోలియం, సహజవాయువు, ఏవియేషన్, బొగ్గురంగాల్లో ముందు ఐపిఒలు తీసుకువచ్చేందుకు నీతి ఆయోగ్ నిర్ణయించింది. ప్రధాని నరేంద్రమోడీ రెండో విడతగా ప్రతిపాదించినన ఆలుగేళ్లప్రణాళికలో భాగమే ఈ ఐపిఒలని చెపుతోంది. తొలివిడతగా 2024-25లో 5.3 లక్షలకోట్లు సమీకరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఆరులక్షలకోట్ల లక్ష్యంలో 90శాతం సాధించింది. అతకుముందు ప్రైవేటీకరణద్వారా నిధుల సమీకరణలో ప్రభుత్వం సవాళ్లు, సమస్యలు ఎదుర్కొంది. అందుకోసం ఇటీవలే నగదీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినా అనుబంధసంస్థల్లో మాత్రమే చేయగలిగింది. ఇపుడు ఐపిఒ రూటులో అయితే నిధుల సమీకరణ లక్ష్యం నెరవేరుతుందన్న భావనతో ఐపిఒమార్గాన్ని అనుసరిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ప్రభుత్వం వాయిదా వేసింది. కొత్తప్లాన్‌ప్రకారం ఏడు రైల్వే కంపెనీల్లో ఐపిఒలద్వారా 2030 నాటికి రూ.83,700 నిధులు సమీకరించుకోగలుగుతామని ధీమాగా ఉంది స్టాక్ మార్కెట్ లిస్టింగ్స్‌ద్వారా కూడా ఈ ఆర్థికసంవత్సరంలో రూ.17 వేలకోట్లు సమీకరించే లక్ష్యంతో ఉంది. విద్యుత్‌సంస్థల అనుబంధ సంస్థలు కూడా రూ.31 వేల కోట్లు వచ్చేనాలుగేళ్లలో సమీకరించాలి.





## అసలు, వడ్డీ సహా కుంభకోణం మొత్తం చెల్లించిన ఐడిఎఫ్‌సి బ్యాంకు

### రూ.583 కోట్లు జమచేసామని బ్యాంకు ప్రకటన

**ముంబయి,ఫిబ్రవరి 24:** ఐడిఎఫ్‌సిలోని ఛండీగర్ శాఖల్లో ప్రభుత్వ విభాగాలఖాతాల్లో జరిగిన రూ.590 కోట్ల మోసానికి సంబంధించి బ్యాంకు ముందు ప్రిన్సిపల్ మొత్తం, వడ్డీతో సహా రూ.583 కోట్లు చెల్లించినట్లుప్రకటించింది. హర్యానా ప్రభుత్వశాఖల ఖాతాలన్నింటినీ ఉపసంహారించుకునేందుకు నిర్ణయించడంతో బ్యాంకు ముందు తనవంతు బాధ్యతగా తమ వద్ద జరిగిన మోసానికి సంబంధించిన మొత్తంతోపాటు వడ్డీనికూడా ఆయా ఖాతాలకు జమచేసింది. బ్యాంకు షేర్లు ఈ రీఫండ్‌తో కొంతమే రికవరీ అయ్యాయి. ముందురోజు 16శాతం క్షీణించిన షేర్లు రికవరీ వార్త వెలువడటంతో వెంటనే రికవరీ అయ్యాయి. బ్యాంకు పరంగా మొత్తం 100శాతం ప్రిన్సిపల్, వడ్డీ మొత్తాలను చెల్లించామని తెలిపారు. హర్యానా ప్రభుత్వం అంచనావేసిన 583 కోట్లు వెంటనే చెల్లించినట్లు స్టాక్ ఎక్స్ఛేంజికి ఇచ్చిన ఫైలింగ్‌తో తెలిపింది. ఈ వారాంతంలోనే రూ.590 కోట్లు ఛండీఘర్‌బ్రాంచ్‌లోజరిగిందని గుర్తించింది. హర్యానా ప్రభుత్వ ఖాతాల్లోనే ఈమోసం జరిగింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నివేదికలు, బ్యాంకు ఖాతాల్లో మొత్తాలు పొంతన లేకపోవడంతో వెంటనే సంబంధిత నలుగురు సిబ్బందిని సస్పెండ్‌చేసింది.

## దేశంలో నాలుగు దశాబ్దాల్లో పదిరెట్లు పెరిగిన తలసరి ఆదాయం

**ముంబయి, ఫిబ్రవరి 24:** దేశంలోప్రజల తలసరి ఆదాయం గడచిన నాలుగు దశాబ్దాల్లో పదిరెట్లుపెరిగింది. 1981లో 274 డాలర్లు మాత్రమే ఉన్న తలసరి ఆదాయం 2024 నాటికి 2700 డాలర్లకు పెరిగిందని ఆర్‌బిఐ డిప్యూటి గవర్నర్ పూనమ్ గుప్తా తెలిపారు. జిడిపికంటే వేగంగా తలసరి ఆదాయం పెరుగుతోంది. స్వల్పస్థాయినుంచి 1991నాటికి 306 డాలర్లుగాచేరిందని, ఆ తర్వాత 2024 నాటికి ఒక్కసారిగా పదిరెట్లుపెరిగి 2700 డాలర్లుగా నమోదయిందని గుప్తా వెల్లడించారు. అభివృద్ధి అధ్యయనకేంద్రం (సిడిఎస్)లో జరిగిన 14వ వ్యవస్థాపక దినోత్సవం ప్రసంగంలో పూనమ్ గుప్తా పాల్గొని ప్రసంగించారు. సంస్థ సిడిఎస్‌ను 1970లో కెఎన్‌రాజ్ అనే ప్రొఫెసర్ ఏర్పాటుచేసారు. 1981నుంచి చూస్తే తలసరి ఆదాయం వృద్ధికి 23 ఏళ్లుపట్టిందని, 22 ఏళ్లకాలంలోచూస్తే ఐదురెట్లుపెరిగిందని, చివరకు ఒక్కసారిగా 2700 డాలర్లకు చేరుకుని పదిరెట్లకుపెరిగిందని గుప్తా వెల్లడించారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ప్రకటించిన ఆర్థిక నివేదికలో తలసరి ఆదాయం 2025 నాటికి 2818డాలర్లు.

## రూ.4 లక్షలకోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి భారీ నష్టాల్లోముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి, ఫిబ్రవరి 24:** అమెరికా వాణిజ్య విధానాలపై తాజాగా తలెత్తిన ఆందోళనలతో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలను చవిచూశాయి. గత నాలుగు రోజుల్లో ఎన్నడూ లేనంతగా అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు కుప్పకూలాయి. బ్యాంకింగ్, ఇన్‌ఫ్రా, ఐటీ రంగ షేర్లలో భారీ అమ్మకాలు జరగడంతో సెన్సెక్స్ 1,068.74 పాయింట్లు నష్టపోయి 82,225.92 వద్ద ముగిసింది. మార్కెట్లలో ఇన్వెస్టర్ల సంపద రూ.4 లక్షలకోట్లకు క్షీణించింది. మెటల్స్, ఎఫ్‌ఎంసిజి రంగాలు మాత్రమే సానుకూలంగాముగిసాయి. నిఫ్టీ 288.35 పాయింట్లు తగ్గి 25,424.65 వద్ద స్థిరపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్తగా 15 శాతం తాత్కాలిక టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించడంతో ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య ఉద్రిక్తతలు మళ్లీ రాజుకునే ప్రమాదం ఉందని ఇన్వెస్టర్లు గమనించారు. గతంలో ఆయన విధించిన టారిఫ్‌లు చట్టవిరుద్ధమని అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ, ట్రంప్ తాజా హెచ్చరికలు చేయడంతో అంతర్జాతీయ మార్కెట్ల సెంటిమెంట్ దెబ్బతింది. దీని ప్రభావం భారత మార్కెట్లపై కూడా ప్రతికూలంగా పడింది. ఈ అమ్మకాల ఒత్తిడిలో ఐటీ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. అమెరికా టెక్నాలజీ వ్యయంపై ఆందోళనలు, బలహీనమైన గ్లోబల్ సంకేతాలతో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 4.74 శాతం పతనమై 30,053.50 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సమయంలో ఈ సూచీ రెండేళ్ల కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. ఐటీ తర్వాత రియాల్టీ రంగం 2.54 శాతం నష్టపోయింది.



అయితే, మెటల్ ఇండెక్స్ మాత్రం మార్కెట్ పతనంలోనూ కాస్త మెరుగ్గా నిలిచింది. విశ్లేషకుల ప్రకారం, నిఫ్టీకి 25,500-25,600 స్థాయి కీలక నిరోధకంగా ఉంది. దీనిపైన నిలదొక్కుకుంటేనే మార్కెట్ పుంజుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ 25,300 స్థాయికి దిగువకు పడిపోతే, అమ్మకాల ఒత్తిడి మరింత పెరగవచ్చని భావిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి, ఏఐ టెక్నాలజీపై ఆందోళనల కారణంగా మార్కెట్లు సమీప భవిష్యత్తులో అస్థిరంగానే కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేసారు. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.21శాతం క్షీణిస్తే

స్మాల్‌క్యాప్ సూచీ 0.51శాతం పెరిగింది. డాలరుతో రూపాయి మారకం విలువలు కూడా 90.95 రూపాయలుగా కొనసాగింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ ఏప్రిల్ సెటిల్‌మెంట్‌వి 0.48శాతం దిగజారి రూ.160,810గా కొనసాగింది. కమోడిటీ మారెనకట్లలో బ్రెంట్ ముడిచమురు 16 సెంట్లు క్షీణించి బ్యారెల్‌కు 71.65 డాలర్లుగా కొనసాగింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.